జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | v | సంపుటి: 18 | సంచిక: 287 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షిణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:32 AM , సూర్యాస్తమయం : 05:56 PM. దిన ఆనందాది యోగము : ముద్గర యోగము , ఫలితము: కలహములు , దుష్ట శకునములు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL  http://www.prajajyothinews.com  Mail: prajajyothidaily@gmail.com


## వీబీ జీ రామ్ జీ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

**రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారిన బిల్లు**

వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్- గ్రామీణ్' (వీబీ-జీ రామ్ జీ) బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారింది. ఈ విషయాన్ని ఈ విషయాన్ని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

మిగతా1 2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో అందర్నీ ప్రశ్నించండి

**హైదరాబాద్ సిట్‌కు వీసీ సజ్జనార్ డైరెక్షన్స్**

తెలంగాణలో రాజకీయ ప్రకంపనలు రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ స్పీడందుకుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో పూర్తి ఛార్జ్‌షీట్‌కు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఆదేశించారు. ఈ కేసుతో సంబంధం ఉన్న అందర్నీ ప్రశ్నించాలని సిట్‌కు

మిగతా 2లో..

'తెలంగాణ కోసం ఎవరితోనైనా కొట్లాడుతాం. ప్రజల ప్రయోజనాల కోసం కొట్లాడుతాం. ఒకవైపు గోదావరి మీదనేమో ఏపీ ప్రభుత్వం నల్లమల సాగర్ ద్వారా దోపిడీ చేస్తుంది.. దానిమీద సప్పుడు లేదు. కృష్ణా మీదనేమో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఆపేస్తున్నారు. ఇంత జరుగుతుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎవరి ప్రయోజనాల కోసం పని చేస్తుంది? ఇక నేనే బరిలోకి దిగుతా.. తెలంగాణ కోసం ఎవరికీ భయపడం'

- తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

# తెలంగాణ కోసం ఎవరితోనైనా కొట్లాడుతాం

## ప్రజల ప్రయోజనాల కోసం కొట్లాడుతాం

- కాంగ్రెస్ ప్రభుత్వం తోలు తోలు తీస్తాం
- ఇవాళ్టి వరకూ ఒక కథ రేపటి నుంచి మరో కథ
- పాలమూరుపై కేంద్రాన్ని ఎండగట్టుతాం
- పాలమూరుకోసం పెద్దఎత్తున ఉద్యమిస్తాం
- భారీ బహిరంగ సభలు పెట్టబోతున్నాం
- గ్రామగ్రామనా డప్పుకొట్టి ఉద్యమిస్తాం
- పాలమూరుకు 90.81 టీఎంసీలు ఇచ్చాం
- ఆరున్నర లక్షల ఎకరాలకు ఆయకట్టు ఇచ్చాం
- తుమ్మిళ్ల లిఫ్ట్ పూర్తి చేసి నష్టం భర్తీ చేశాం
- తట్టెడు మట్టి తీయని దద్దమ్మ ప్రభుత్వం
- ప్రజలను టెంప్ట్ చేసి మోసంతో ఓట్లు సాధించారు
- హిల్ట్ భూములు అమ్ముకోవడమే మీ పనా?
- ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ దందా
- కాంగ్రెస్, టీడీపీలతోనే పాలమూరుకు తీవ్ర ద్రోహం
- నీళ్లను కూడా కాపాడలేని దద్దమ్మ ప్రభుత్వం
- రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా నిద్రపోతోందా?
- భూములు అమ్ముకుందామనే యావలో సర్కార్
- తెలంగాణ వెనుకబడ్డ ప్రాంతం కాదు
- వెనుకకు నెట్టివేయబడ్డ తెలంగాణ రాష్ట్రం
- ఆనాడు గంజి కేంద్రాలు పెట్టాల్సిన దుస్థితి
- ఎరువుల బస్తాకు ఎవడన్నా యాప్ పెడతడా!
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర విమర్శలు
- కాంగ్రెస్ సర్వభ్రష్ట ప్రభుత్వమని మండిపాటు
- బీఆర్ఎస్ కార్యవర్గ సమావేశం నిర్వహణ





50 ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్, 20 ఏళ్లు పాలించిన టీడీపీ ప్రభుత్వాలు పాలమూరు జిల్లాకు తీరని ద్రోహం చేశాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ కార్యవర్గ సమావేశంలో ప్రధాన ఎజెండా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు అంశంపైనే జరిగిందని తెలిపారు. కేంద్రం, రాష్ట్రం పాలమూరు ప్రాజెక్టుకు చేసిన ద్రోహంపైనే ఈరోజు సమావేశంలో చర్చించామని వెల్లడించారు. సమైక్య రాష్ట్రంలో ఎక్కువ అన్యాయానికి గురైన జిల్లా పాలమూరేనని, 174 టీఎంసీల నీరు పాలమూరు జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టులకు రావాల్సి ఉందని కేసీఆర్ అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సర్వభ్రష్ట ప్రభుత్వమని కేసీఆర్ మండిపడ్డారు. జంటనగరాల్లో పట్టపగలే హత్యలు జరుగుతున్నా అడిగే దిక్కులేదన్నారు. ఎన్‌సీఆర్‌బీ నివేదిక ప్రకారమే తెలంగాణలో 20శాతం క్రైమ్‌రేట్ పెరిగిందన్నారు. పచ్చి అబద్ధాల వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటే తెలంగాణ, ప్రత్యేకించి పాలమూరు పాలిట పెనుశాపంగా మారిందని కేసీఆర్ అన్నారు.పాలమూరు జిల్లాలో కృష్ణానది 300 కిలో మీటర్లు ప్రవహించినా అప్పట్లో 30 వేల ఎకరాలకు సాగునీరు అందలేదని కేసీఆర్ వివరించారు. బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ ముందు తాము చాలా వాదించి, ఉద్యమ సమయంలో పాలమూరుకు జరిగిన అన్యాయం వివరించినట్లు తెలిపారు. రాష్ట్రాల మధ్య వివాదాలే పరిష్కరిస్తామని ట్రైబ్యునల్ చెప్పిందన్న కేసీఆర్ బచావత్ ట్రైబ్యునల్ పంపకాల్లో పాలమూరు గురించి స్పష్టంగా చెప్పారని పేర్కొన్నారు. పాలమూరు కోసం గంటెడు నీళ్లు అడిగిన వాళ్లే అప్పుడు లేరని కేసీఆర్ చెప్పారు. 1974లో బచావత్ ట్రైబ్యునల్ 17 టీఎంసీలు జూరాలకు సుమోటోగా కేటాయించినా దాన్ని పట్టించుకున్నవారే లేరని ధ్వజమెత్తారు.కేంద్రం డీపీఆర్‌ను వెనక్కిపంపినా ఈ ప్రభుత్వం కిమ్మనలేదు.రాష్ట్రానికి వచ్చే

మిగతా 2లో.. మిగతా 12లో..

811 టీఎంసీలు నికర జలాలలో 299 టీఎంసీలే తెలంగాణకు చాలని సంతకం చేసింది కేసీఆరేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నీటి వాటాలపై సంతకం చేసి 3 జిల్లాలకు మరణశాసనం రాశారని దుయ్యబట్టారు.కృష్ణా జలాల్లో 71 శాతం వాటా కావాలని కొట్లాడుతున్న సీఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జలదోపిడీకి దోహదం చేసింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదని చెప్పారు. కృష్ణా జలాల్లో సగం వాటా కావాలని కేసీఆర్ అడగలేదని మండిపడ్డారు. కృష్ణా, గోదావరి జలాల వాటాపై జనవరి 2 నుంచి అసెంబ్లీలో చర్చిద్దామన్నారు. కేసీఆర్, కేటీఆర్ ఆర్థిక ఉగ్రవాదులని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# ఎనిమిది లక్షల కోట్లు అప్పు చేశాడు

- దమ్ముంటే కేసీఆర్ అసెంబ్లీకి రావాలి
- జలాల అంశంపై చర్చించేందుకు సిద్ధం
- కేసీఆర్ ప్రాథమికంగా బాబు శిష్యుడే
- తమలపాకుతో కొడితే తలుపు కర్రతో కొడతా
- రాష్ట్రానికి కేసీఆర్ మరణశాసనం రాశారు
- 299 టీఎంసీలు చాలని సంతకం చేశారు
- ఏపీ కేసీఆర్ జలదోపిడీకి సహకరించారు
- 'చిట్ చాట్'లో సిఎం రేవంత్ రెడ్డి విమర్శ



తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. తెలంగాణ ప్రభుత్వాన్ని దద్దమ్మ ప్రభుత్వం అని, రెండేళ్లు గడువు ఇచ్చినా, ఏ అభివృద్ధి చేయలేదని, హామీలు నెరవేర్చలేదని కేసీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దెబ్బతీశారని, ఆయన చేసిన ద్రోహం ఏ ఇతర నాయకుడు చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. రేవంత్ రెడ్డి 'చిట్ చాట్'లో మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ నాయకత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రాథమికంగా చంద్రబాబు శిష్యుడేనని, గతంలో పట్టిసీమ ప్రాజెక్టును అభినందించిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఇప్పుడు ఆయన చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. "ఆయన తమలపాకుతో కొడితే నేను తలుపు కర్రతో కొడతాను.. ఆయన విసనకర్రతో

మిగతా 12లో..

## చేసిన తప్పులకు ప్రజలకు క్షమాపణ చెప్పండి

- నీటిపారుదల ప్రాజెక్టులపై ఉద్యమాలు చేయడం కాదు
- కేసీఆర్ అవినీతితో నీటిపారుదల శాఖ సర్వనాశనం
- నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శలు

చేసిన తప్పులకు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని నీటిపారుదల ప్రాజెక్టులపై ఉద్యమాలు చేయడం కాదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. కేసీఆర్ అవినీతి, కక్కుర్తికి నీటిపారుదల శాఖ సర్వనాశనం అయ్యిందని ఆరోపించారు. బచావత్ ట్రైబ్యునల్ ఉమ్మడి ఏపీకి కేటాయించిన
811 టీఎంసీల కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని, ఏపీకి 512 టీఎంసీలు ఇవ్వాలని అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఒప్పుకున్నారా లేదా? చెప్పాలని కేసీఆర్‌ను ప్రశ్నించారు.



# రాష్ట్రపతి నిలయంలో గ్రాండ్‌గా 'ఎట్ హోమ్'..

### గవర్నర్, సీఎం సహా మంత్రుల హాజరు

హైదరాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోం కార్యక్రమం సందడిగా సాగుతోంది. ఎట్ హోమ్ కార్యక్రమం గ్రాండ్‌గా జరిగింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు. తేనీటి విందుతో పాటు పసందైన తెలంగాణ వంటకాలకు అతిథులు ఫిదా అయ్యారు. చక్కని ఆతిథ్యం ఇచ్చారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందించారు. సికింద్రాబాద్ పరిధి బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోం కార్యక్రమం ఘనంగా సాగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏర్పాటు చేసిన తేనీటి విందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, స్పీకర్ ప్రసాద్ రావు, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్ , కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయతో పాటు బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాల్గొన్నారు. ఆనవాయితీ ప్రకారం రాష్ట్రపతి వేసవిలో సిమ్లాలో విడిది చేస్తారు. అలాగే శీతాకాల విడిది కోసం హైదరాబాద్‌లో పర్యటిస్తారు.

## జనవరి 2 నుంచి అసెంబ్లీ సమావేశాలు

**వాడీ వేడిగా కొనసాగే అవకాశం**

తెలంగాణ సహా మన దేశంలో అన్ని అసెంబ్లీ సమావేశాలు ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహించాలని ఉంది. ఈ నేపథ్యంలో వర్షా కాల సమావేశాలను తూతూ మంత్రంగా నిర్వహించిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం శీతాకాల సమావేశాలు నిర్వహించ డానికి రెడీ అవుతోంది ఈ నేపథ్యంలో సచివాలయంలో సమావేశంలో అసెంబ్లీ సమావేశాల తేదీలను ప్రకటించడంతోపాటు ఎన్ని రోజులు నిర్వహించాలన్న అంశంపై కూడా స్పష్టత రానుంది.

మిగతా 12లో..

## ఆరు గ్యారంటీలను గాలికొదిలేశారా?

- విజన్ డాక్యుమెంట్ పేరిట కొత్త హామీలా?
- 420 హామీలను మూసీ నదిలో కలిపేశారా?
- లేక హామీలను గాంధీభవన్‌లో పాతరేశారా?
- తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం తెలియజేయాలి
- సోనియాగాంధీకి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ

ఆరు గ్యారంటీలను గాలికొదిలేశారా? అంటూ కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, గ్యారంటీలను పక్కనబెట్టి, విజన్ డాక్యుమెంట్ పేరిట కొత్త హామీలు ఇవ్వడం దేనికి సంకేతమని నిలదీశారు. ఈ మేరకు ఆదివారం సోనియాకు ఆయన బహిరంగ లేఖ రాశారు. 'తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ డాక్యుమెంట్ పేరిట రూపొందించిన పుస్తకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వచ్చి స్వయంగా మీకు అందజేశారు. రెండేళ్ల పాలనలో ప్రభుత్వ పనితీరు, రాష్ట్ర అభివృద్ధి విషయంలో ఆయన దూరదృష్టిని మీరు అభినందించారు. కానీ, గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర పర్యటనకు వచ్చిన మీరు.. అభయహస్తం పేరిట కాంగ్రెస్ పార్టీ రూపొందించిన మేనిఫెస్టోను ఆవిష్కరించారు.

మిగతా 2లో..



# గాదె ఇన్నయ్య అరెస్టు

**మావోయిస్టులకు అనుకూలంగా వ్యాఖ్యలు**

**14 రోజులు రిమాండ్ విధించిన ఎన్ఐఏ**



సామాజిక ఉద్యమకారుడు గాదె ఇన్నయ్యను ఎన్ఐఏ (జాతీయ దర్యాప్తు సంస్థ) అధికారులు అరెస్టు చేశారు. అనంతరం నాంపల్లి ఎన్ఐఏ న్యాయస్థానంలో హాజరు పరిచారు. కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. జనగామ జిల్లాలోని జాఫర్‌గఢ్ మండల కేంద్రంలో ఆయన నిర్వహిస్తున్న అనాథాశ్రమానికి 4 వాహనాల్లో వచ్చిన ఎన్ఐఏ అధికారులు, ఇన్నయ్యను అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల మృతి చెందిన మావోయిస్టు నేత కాతా రామచంద్రారెడ్డి అలియాస్ వికల్ప్ అంత్యక్రియలకు ఇన్నయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మావోయిస్టులకు అనుకూల వ్యాఖ్యలు చేసి ప్రజలను ప్రేరేపించారనే ఆరోపణలపై అరెస్ట్ చేసినట్లుగా తెలిసింది. నాంపల్లిలోని ఎన్ఐఏ న్యాయస్థానం గాదె ఇన్నయ్యకు 14 రోజుల రిమాండ్ విధించింది. మాజీ మావోయిస్టు నేత గాదె ఇన్నయ్యను అరెస్టు చేయడం కోసం పోలీసులు ఆయన నివాసాన్ని చుట్టుముట్టారు

మిగతా 12లో..

## ఈనెల 26నుండి పెరగనున్న రైల్వే ఛార్జీలు

భారతీయ రైల్వే టికెట్ ఛార్జీలు ఈ నెల 26 నుండి పెరగనున్నాయి. రైల్వే శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం, ఈ పెంపు ఆర్డినరీ, నాన్-ఏసీ, ఏసీ క్లాసుల ప్రయాణికులపై భారం మోపనుంది. ఆర్డినరీ క్లాస్‌లో 215 కిలోమీటర్లు దాటి ప్రయాణించే వారికి కిలోమీటర్‌కు ఒక పైసా చొప్పున అదనపు ఛార్జీ వసూలు

మిగతా 12లో..

# సంపాదకీయం

## అనర్హత వేటు వేయాలి!

ప్రజాప్రతినిధులు పార్టీలు మారడం అన్నది అనైతికమని అందరూ అనుకుంటున్నా..కాదని తేలిపోయింది. ఎవరు ఎటుపోయినా కిమ్మనకుండా ఉంటే మంచిది. దీనికోసం కోర్టులు, విచారణలు అవసరం లేదని తెలంగాణ ఎమ్మెల్యేల ఫిరాయింపులు స్పష్టం చేశాయి. నిజానికి ఫిరాయింపులకు ఏ పార్టీ కూడా మినహాయింపు కాదు. కాకపోతే దానికి రకరకాల పేర్లు పెట్టి పిలిచారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత టిఆర్ఎస్ అధినేతగా ఉన్న కెసిఆర్ ఆనాడు నిర్లజ్జగా ఇతర పార్టీల ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకున్నారు. అలాగే ఇద్దరు ఎమ్మెల్యేలను అకారణంగా అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయించారు. జర్మనీ పౌరసత్వం ఉన్న చెన్నమనేని రమేశ్‌ను రెండు పర్యాయాలు ఎమ్మెల్యేను చేసి కథ నడిపించారు. ఇవన్నీ అనైతికమైతే... పదిమంది పార్టీ మారడం కూడా అనైతికం అవుతుంది. లేదంటే చెల్లుకు చెల్లు అని సరిపెట్టుకోవాల్సిందే. ఇక ఎలాటూ ఆ పదిమంది తాము బిఆర్ఎస్‌లోనే ఉంటున్నామని చెప్పడం ద్వారా వారికి తిరిగి గులాబీ కండువా కప్పి తెలంగాణ భవన్‌లో సన్మానించాలి. ఇవన్నీ మరచి ఇప్పుడు తమ పార్టీకి చెందిన వారు కాంగ్రెస్‌లో చేరితే గగ్గోలు పెట్టారు. సుప్రీం తీర్పు, తరవాత స్పీకర్ తీర్పు దరిమిలా సమాజంలో పెద్దగా మార్పు కనిపించదు. ఎందుకంటే నైతికతకు తావులేని చోట తీర్పులు ఇలాగే ఉంటాయి. కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఇప్పుడు ఫిరాయింపులపై తేలిందంతే. ఎమ్మెల్యేలంతా తాము బిఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారు. స్పీకర్ కూడా అదే చెప్పారు. కనుక ఈ పదిమంది ఎమ్మెల్యేలను స్వాగతించి, ప్రచారం చేసుకోవడం ద్వారా బిఆర్ఎస్ చతురత ప్రదర్శించాలి. ఆ పదిమందిని పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించాలి. అప్పుడు వారి రంగు తెలుస్తుంది. ఇకపోతే రాజ్యాంగానికి అన్యాయం జరిగిందంటూ. ఓట్ చోరీ అంటూ గగ్గోలు పెడుతున్న కాంగ్రెస్ నేతలు ఇకనుంచి ఈ రకమైన అరుపులు మానేయాలి. రాజ్యాంగం ప్రకారం ముందు వారు నడవడం నేర్చుకోవాలి. రాహుల్ పార్లమెంట్‌లో ఒకమాట బయట మరోమాట మాట్లాడడం మానాలి. నీతిమాలిన రాజకీయాలను పక్కన పెట్టాలి . హర్యానాలో కాంగ్రెస్ నుంచి గెలిచి బీజేపీలో చేరిన ఎమ్మెల్యేలపై ఫిరాయింపు నిరోధక చట్టాన్ని ప్రయోగించి వెంటనే వారిపై అనర్హత వేటు వేయాలని ఆనాడు కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఫిరాయింపు చట్ట ప్రయోగానికి సాంకేతికత కంటే నైతికతే ప్రామాణికమని ఆ రాష్ట్ర శాసనసభ స్పీకర్‌కు సూచించింది. మరోవైపు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ భారత రాజ్యాంగ రక్షకుడిని తానే అన్నంతగా రాజ్యాంగ ప్రతిని చేతిలో పట్టుకొని రాష్ట్రాలు తిరుగుతూ ఫొటోలకు పోజులిస్తుంటారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాలరాస్తోందని అంటున్నారు. ఒక్క మోడీయే కాదు..దేశమంతా ఇలాగే తగులబడింది. అధికారానికి అలవాటు పడ్డ పార్టీలు ఇంతకన్నా భిన్నంగా చేయలేవు. రాజ్యాంగ రక్షణ విషయంలో దేశమంతా ఒకే విధానం ఉండాలి. రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ సాంకేతిక కారణాలను చూపుతూ ఫిరాయింపు ఎమ్మెల్యేలు బిఆర్ఎస్‌లోనే ఉన్నారని తేల్చారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్లను కొట్టివేశారు. కారు గుర్తు మీద గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేల్లో ఐదుగురు గోడ దూకినట్లు నిర్ధారించేందుకు తగినన్ని భౌతిక ఆధారాలు లేవని, సాంకేతికంగా వారు బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారని స్పీకర్ పేర్కొన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు (భద్రాచలం), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల), గూడెం మహిపాల్ రెడ్డి (పటాన్ చెరు), ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్), అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి)పై దాఖలైన పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. ఎమ్మెల్యేలు పార్టీ మారారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలను నిరూపించడానికి అవసరమైన ఆధారాలను సమర్పించలేదని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇప్పుడు బిఆర్ఎస్ కూడా నైతికత ప్రదర్శించాలి. ఈ ఎమ్మెల్యేలను తిరిగి పార్టీలోకి ఆహ్వానించి గులాబీ కండువా కప్పాలి. అప్పుడు వారు వస్తారా లేదా అన్నది వారి ఇష్టం లేదంటే బిఆర్ఎస్‌లోనే మరో గ్రూపుగా అయినా ఉండిపోతారు. నిజానికి గతంలో వేములవాడ ఎమ్మెల్యే విషయంలో బిఆర్ఎస్ కూడా అనైతికతకు పాల్పడింది. ఆయనకు జర్మనీ పౌరసత్వం ఉందని తెలిసినా కులగజ్జితో ఎమ్మెల్యేను చేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా సకల సౌఖ్యాలు అనుభవించారు. దీనిపై ఆనాడు ఫిర్యాదు వచ్చిన వెంటనే కెసిఆర్ స్పందించలేదు. ఈ వ్యవహారం కోర్టుల్లో తేలడానికి పదేళ్లు పట్టింది. అందుకే పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారంటూ బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదులపై వాదించే అధికారం బిఆర్ఎస్ నైతికంగా కోల్పోయింది. రాజకీయాల్లో కఠిన చట్టాలను తుంగలో తొక్కుతున్నదే ప్రజాప్రతినిధులు అన్నది మరచిపోరాదు. ఫిరాయింపులపై బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు మరి కొందరు ఎమ్మెల్యేలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఫిరాయింపుదారులను విచారించి వారిపై చర్యలు తీసుకోవడంలో జాప్యాన్ని ఆక్షేపించారు. స్పీకర్ సాగదీత ధోరణిపై సుప్రీంకోర్టు ధర్మాసనం పలుమార్లు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఫిరాయింపుపై మూడు నెలల్లో తేల్చాలని తొలుత జూలై 31న ఆదేశించింది. అక్టోబర్ 21తో గడువు ముగిసినా తేల్చక పోవడంపై కోర్టు సీరియస్ అయ్యింది. నవంబర్ 17న మరోసారి సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణ శాసనసభ స్పీకర్ కోర్టు ధికరణకు పాల్పడ్డారని సీరియస్ అయ్యింది. నాలుగు వారాల్లోగా విచారణ పూర్తిచేయాలని, లేదా నూతన సంవత్సర వేడుకలు ఎక్కడ జరుపుకోవాలను కుంటున్నారో నిర్ణయించుకోండి' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. నిజానికి సుప్రీం కనుక తన తీర్పును స్పీకర్ కోర్టులోకి నెట్టకుండా నేరుగా నిర్ణయం తీసుకుని తీర్పు ఇచ్చివుంటే పరిస్థితి మరోలా ఉండేది. పక్కా అఫిడవిట్లు, ఫొటోలు, బహిరంగ ప్రకటనలు, సోషల్ మీడియా పోస్టులు, అనేక నెలలుగా కాంగ్రెస్ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేల భాగస్వామ్యాన్ని స్పష్టంగా నివేదించినా అవేవీ పరిగణనలోకి తీసుకోకుండా స్పీకర్ సాంకేతికంగా ఇప్పటికీ బీఆర్ఎస్‌తోనే ఉన్నారని పేర్కొనడంపై పెద్దగా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. పార్టీ ఫిరాయింపుల విషయంలో వెలువడిన నిర్ణయం రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి. తమకు మాత్రం వ్యతిరేకమైన సందర్భాల్లో మాత్రమే స్పందించడం కాదు...ఎప్పుడూ ఒకేలా ఉండాలి. దీనికి భిన్నంగా ఏదో జరుగుతుందని కూడా ఎవరూ అనుకోవద్దు. ప్రజాజీవితంలో నైతిక విలువలు పూర్తిగా లుప్తమైన స్థితిలో ఇలాంటి అనైతికత ఓడుతుందని నైతికత గెలుస్తుందనీ ఎదురుచూడటం అత్యాశే అవుతుంది.

## ఆరు గ్యారంటీలను గాలికొదిలేశారా?

మొదటిపేజీ తరువాయి..

అంతే కాకుండా స్వయంగా 6 గ్యారంటీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటుతోంది. మరి మేనిఫెస్టో అమలు గురించి కానీ, మీరు స్వయంగా ప్రకటించిన 6 గ్యారంటీల అమలు గురించి కానీ ఏనాడైనా తెలుసుకోవడానికి ప్రయత్నించారా? కనీసం సీఎం రేవంత్‌రెడ్డి మిమ్మల్ని కలిసినప్పుడైనా వాటి గురించి అడిగారా? రెండేళ్ల పాలన పట్ల సీఎం రేవంత్‌ను మీరు అభినందించారు. అంటే, తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేశారా? లేదా? అనేది మీకు తెలిసినట్లు లేదు. కనీసం తెలుసు కోవడానికి కూడా మీరు ప్రయత్నించినట్లు లేదు. హామీలను గాలికొదిలేసి తెలంగాణ ప్రజలను వంచిస్తూ కొత్త హామీలు ఇస్తూ మీకు మీరే ఒకరినొకరు అభినందనలు తెలుపుకుంటున్నారు' అని కిషన్‌రెడ్డి లేఖలో పేర్కొన్నారు. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన 420 హామీలను మూసీ నదిలో కలిపేలేశారా? లేక గాంధీభవన్‌లో పాతరేశారా? తెలంగాణ ప్రజలకు తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు.






# తెలంగాణ కోసం ఎవరితోనైనా కొట్లాడుతాం

మొదటిపేజీ తరువాయి..

నీళ్లను కూడా కాపాడలేని ప్రభుత్వం ఇదేమి దద్దమ్మ ప్రభుత్వం. బచావత్ ట్రైబ్యునల్ 45 టీఎంసీలు ఇచ్చింది దాన్ని ఎందుకు ఆపుతున్నారు? అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా నిద్రపోతోందా? ఎంతసేపూ భూములు అమ్ముకుందామనే యావలోనే ఉంటే ఎలా? కేవలం 45 టీఎంసీలు చాలని కేంద్రానికి ఎలా లేఖ రాస్తారని విమర్శించారు. పాలమూరు నుంచి ముంబయికి విస్తృతంగా వలసలు ఉండేవని, గోరటి వెంకన్న కూడా పాలమూరు వలసలపై పాట రాశారని కేసీఆర్ అన్నారు. సమైక్య రాష్ట్రంలోనే సమగ్రాభివృద్ధి పేరిట చంద్రబాబు సభలు పెట్టారన్నారు. జూరాల ప్రాజెక్టు కోసం పరిహారం డబ్బు చంద్రబాబు కట్టడం లేదని తన విమర్శలకు తట్టుకోలేక కర్ణాటకకు డబ్బు చెల్లించారన్నారు. 'పెండింగ్ ప్రాజెక్టుల జాబితాలోకి జిల్లా ప్రాజెక్టులను చేర్చి పాలమూరును వెనక్కి నెట్టేశారు. అసలేం జరిగిందని గోదావరి, కృష్ణా ప్రాజెక్టులు ఏంటి. మనకు జరిగిన అన్యాయం ఏంటని గుర్తించాం. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎక్కువ అన్యాయం జరిగిందని పోరాటం మొదలుపెట్టాం. బీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాలను తీసుకొచ్చి 6 లక్షల ఎకరాలకు నీళ్లు అందించాం. నెట్టెంపాడులో భాగంగా చిన్న ప్రాజెక్టు మీద రివ్యూ చేసి 4 టీఎంసీలకు పెంచాం. కల్వకుర్తి, బీమా ఫేజ్ 1, 2, నెట్టెంపాడుల ద్వారా రైతుల పొలాలకు నీళ్లు అందించాం. 300 కిలోమీటర్లకు పైగా కృష్ణా నది పారుతున్నా 30 వేల ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదు. మిషన్ కాకతీయ ద్వారా అధిక ప్రాధాన్యం ఇచ్చి మిగతా జలాశయాలకు నీళ్లు ఉండేలా చేసి మరో లక్ష ఎకరాలకు నీళ్లు అందించాం. ఆర్డీఎస్ ద్వారాకోల్పో యిన ఆయకట్టును భర్తీ చేయడానికి తుమ్మిళ్ల లిఫ్ట్ మొదలుపెట్టి మరికొన్ని ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. తాను ఉద్యమం మొదలుపెట్టాక తొలిసారి జోగులాంబ గద్వాల పాదయాత్ర చేశినట్లు కేసీఆర్ తెలిపారు. ఎంతో అధ్యయనం చేశాకే జోగులాంబ– గద్వాల పాదయాత్ర చేశామన్నారు. ఉద్యమం తర్వాత తెలంగాణ ఏర్పాటైందని, తెలంగాణ వెనుకబడ్డ ప్రాంతం కాదు వెనుకకు నెట్టివేయ బడ్డ రాష్ట్రమని పదే పదే చెప్పినట్లు గుర్తుచేశారు. ఆనాడు పాలమూరులో గంజి కేంద్రాలు పెట్టాల్సిన దుస్థితి వచ్చిందన్న కేసీఆర్ రాష్ట్రం వచ్చాక ప్రాజెక్టుల పరిస్థితిపై పూర్తి అధ్యయనం చేశామన్నారు. తుమ్మిళ్ల లిఫ్ట్ పూర్తి చేసి ఆర్డీఎస్ ద్వారా జరిగిన నష్టం భర్తీ చేశామన్న కేసీఆర్ భూగర్భజ లాల ద్వారా మరో లక్షన్నర ఎకరాల ఆయకట్టు వచ్చిందని పేర్కొన్నారు. పాలమూరు జిల్లాకు 170 టీఎంసీలు తీసుకెళ్లాలన్నది బీఆర్ఎస్ సర్కారు వ్యూహమని, దానిలో భాగంగా చెరువుల లెక్కలు తీసి కేంద్రానికి సమర్పించామ న్నారు. తాము పాలమూరు జిల్లాకు 90.81 టీఎంసీలు కేటాయించామ న్నారు. పట్టిసీమ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 80 టీఎంసీల గోదావరి నీరు వాడుకుం టోందని చెప్పారు. ఆ 80 టీఎంసీలు బచావత్ ట్రైబ్యునల్ ద్వారా ఎగువ రాష్ట్రాలకు ఇస్తామని ఏపీ చెప్పిందని గుర్తుచేశారు. కర్ణాటక, మహారాష్ట్ర చెరో 20 టీఎంసీలు వాడుకుంటుండగా తెలంగాణకు రావాల్సిన 45 టీఎంసీలు పాలమూరుకు వాడుకో వాలని నిర్ణయించినట్లు తెలిపారు.పాలమూరుపై కేంద్రాన్ని ఎండగట్టి పెద్దఎత్తున ఉద్యమిస్తా మని కేసీఆర్ తెలిపారు. భారీ బహిరంగ సభలు పెడుతున్నామని తాను సభలకు రానున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం నోరుమూ సుకుని ఉంటే తామైనా పూనుకోవాలి కదా అని అన్నారు ఇవాల్టి వరకూ ఒక కథ రేపటి నుంచి మరో కథ ఉంటుందన్నారు. ఈ ప్రభుత్వానికి కావాల్సినంత సమయం ఇచ్చామన్న ఆయన మొదటికే ముప్పు వచ్చే పరిస్థితి ఉందని ఇక ఉద్యమించక తప్పదని హెచ్చరించారు. ఈ ప్రభుత్వం ఎవరి ప్రయోజనాల కోసం ఉంది? అని ప్రశ్నించారు. తానే స్వయంగా రంగంలోకి దిగాలని నిర్ణయం తీసుకున్నట్లు కేసీఆర్ తెలిపారు. పాలమూరులో గ్రామగ్రామన డప్పుకొట్టి ఉద్యమించనున్నట్లు కేసీఆర్ చెప్పారు. తెలంగాణ కోసం ఎందాకైనా పోరాడతామని ఎలాంటి మొహమాటాలు ఉండవని స్పష్టం చేశారు. కళ్ల ముందే మోసం జరుగుతుంటే కేసీఆర్ ఎలా ఊరుకుంటాడు? అని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సర్వభ్రష్ట ప్రభుత్వమని, జంటనగరాల్లో పట్టపగలే హత్యలు జరుగుతు న్నాయి అడిగే నాధుడేలేడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై జనం రోజురోజుకూ విశ్వాసం కోల్పోతున్నారని చెప్పారు. చైనా తరహాలో ఫార్మా సిటీ కట్టాలని తాము భూమి సేకరించామని, 400 ఏళ్ల చరిత్రతో హైదరాబాద్ వైబ్రాంట్ సిటీ అయ్యిందన్నారు. హైదరాబాద్ నగరాన్ని దృష్టిలో పెట్టుకుని ఫార్మా సిటీ ప్లాన్ చేశామన్నారు ఫ్యూచర్ సిటీ పేరుతో జరిగేదంతా రియల్‌ఎస్టేట్ దందానే అని విమర్శలు గుప్పించారు. ఫార్మా సిటీ కోసమే వాడతామన్న నిబంధనతో భూసేకరణ చేశామన్నారు. ఈ రాష్ట్రంలో ఏం జరుగుతోంది? మేం ఇలాంటి చిల్లర పనులు చేయలేదని కేసీఆర్ తెలిపారు. బిజినెస్ మీటింగ్‌లకు ఆద్యుడు చంద్రబాబని, ఆయన మొదటిసారి సీఎం అయినప్పుడు విశాఖలో బిజినెస్ మీటింగ్ పెట్టారన్నారు. అప్పట్లో విశాఖ ఎంవోయూల్లో వంట మనుషులు సంతకాలు పెట్టారు, అవన్నీ నిజమైతే లక్షల కోట్ల పెట్టుబడులు రావాలి కదా ప్రశ్నించారు.తాము బిజినెస్ మీటింగ్‌లు పెట్టలేదన్న కేసీఆర్ మంచి పాలసీలతోనే పెట్టుబడుదారుల్నీ ఆకర్షించినట్లు తెలిపారు. గతంలో ఫాక్స్‌కాన్ కంపెనీ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తే రూ.3,000 కోట్లు ఎదురు ఇస్తామని మహారాష్ట్ర తీసుకుపో యిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇస్తామన్న రూ.2500 ఇవ్వలేదని ఇక కోటీశ్వరులను ఎలా చేస్తారు? అని ప్రశ్నించారు. తాము భూముల ధరలు పెంచగలిగామని నాలుగు ఎకరాలు ఉన్నవాడు ధీమాగా ఉండేవాడని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో భూముల ధరలు కుప్పకూలాయన్న కేసీఆర్ రైతులను, ఉద్యోగులను అందరినీ ఏడిపిస్తున్నారని ధ్వజమెత్తారు. అప్పులు కట్టలేకపోతున్నామని అంటే కాగ్ చెంపలు వాయించిందని గుర్తుచేశారు. ఎక్కడ మాట్లాడినా కేసీఆర్ చచ్చిపో వాలనే మాట్లాడతారా? అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడో కోపం వస్తే ఒక మాట అనొచ్చు కానీ ప్రతిసారీ నాపైనే శాపనార్థాలు పెడతారా? అని ఆక్షేపించారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తెలిపారు. కానీ ఎంత తెలివి తక్కువ దద్దమ్మ ప్రభుత్వం వచ్చినా రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రయత్ని స్తారని చెప్పారు. కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చాక పాలమూరు ఎత్తిపోతల పథకంలో ఒక్క తట్టెడు మట్టి కూడా ఎత్తిపోయలేదని మండిపడ్డారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు మొదటి నుంచి శని అని ప్రకటించారు. తెలంగాణలో ఏ అభివృద్ధి కార్యక్రమం జరిగినా వ్యతిరేకిస్తోం దని అసహనం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమిలో చేరడం.. ఆయన మాటలు పట్టుకొని తెలంగాణలో అభివృద్ధి పథకాలను బీజేపీ వ్యతిరే కించడమే పని అయ్యింది గులాబీ బాస్ కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో గత రెండేళ్లుగా రియల్ ఎస్టేట్ బ్రోకర్ దందా తప్పా ఏమీ లేదని మాజీ సీఎం కేసీఆర్ విమర్శించారు. హైప్ ఆద్యుడు ఏపీ సీఎం చంద్రబాబు అని, విశాఖలో జరిగిన సదస్సులో వంటవాళ్లతో ఎంఓయూలపై సంతకాలు చేయించారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన చెప్పే లెక్కలు నిజమైతే ఇప్పటికే ఏపీలో 20 లక్షలకు పైగా కోట్లు పెట్టుబడులు ఉండేవన్నారు. కేసీఆర్ తెలంగాణ భవన్‌లో మాట్లాడుతూ.. 'గతంలో తొలి ప్రధాని నెహ్రూ హయాంలో కొన్ని రాష్ట్రాల్లో ఐడీపీఎల్ పెట్టారు. మనకు హైదరాబాద్‌లో ఐడీపీఎల్ వచ్చింది. డాక్టర్ అంజిరెడ్డి కూడా అక్కడి ఉద్యోగే. తరువాత కాలంలో హైదరాబాద్ ఫార్మా హబ్ అయింది. ప్రపంచంలో మూడింటి ఒకటో వంతు హైదరాబాద్ జినోమ్ వ్యాలీ నుంచి వ్యాక్సిన్ సరఫరా అవుతుంది. 400 ఏళ్ల చరిత్ర ఉన్న నగరం ఇది. కాలక్రమేణా పలు రంగాల్లో అభివృద్ధి చెందింది. సీఎస్ శాంతికుమారి నేతృత్వంలో ఐఏఎస్ అధికారులను ప్రపంచ వ్యాప్తంగా పంపించి మందుల వేస్టేజ్ ను డిస్పోజ్ చేయడంపై అధ్యయనం చేశాం. మన దేశంలో పొగ, దుమ్ము, వ్యర్థాలు వస్తాయి. హైదరాబాద్ ను ఫార్మా లేకుండా చూడలేం. ఆ ఎకో సిస్టమ్ కాపాడాలి. జీరో లిక్విడ్ అయ్యేలా చర్యలు చేపట్టాం. అమెరికా, యూరప్ దేశాల్లో ఇదే చేస్తున్నారు. దాంతో ముచ్చర్ల వద్ద ఉన్న ఫార్మా సిటీ కోసం హెలికాప్టర్లో తీసుకుని వెళ్లి చూపించి ఫిక్స్ చేశాం. 14 వేల ఎకరాలను ఫార్మా సిటీ కోసం సిద్ధం చేశాం. జీడిమెట్ల, ఐడీపీఎల్ ప్రాంతాల్లోని కంపెనీలు సైతం ఫార్మా సిటీకి వస్తామని అంగీకరించాయి. అన్ని మౌలిక వసతులు కల్పించేలా తీర్చిదిద్దే ప్రయత్నం చేసి, వాటి పక్కనే మెడికల్ కాలేజీ కూడా పర్మిషన్ ఇచ్చాం. బిజినెస్ మీట్ ఏ ప్రభుత్వమైనా పెట్టాలి. కానీ లెక్కపత్రం లేని అడ్డగోలు ఒప్పందాలతో నాటకాలు చేస్తారు. లేనిపోని హైప్ తీసుకొస్తారా. దీనికి ఆద్యుడు ఆయన గురువు చంద్రబాబు. ఏపీ సీఎం చెప్పే ఎంఓయూల లెక్కలు నిజమైతే ఆ రాష్ట్రానికి ఇప్పటికే వచ్చిన పెట్టుబడుల విలువ రూ.20 లక్షల కోట్లు దాటిపోతాయి. ఫస్ట్ టైం నవ్యాంధ్ర సీఎంగా చంద్రబాబు విశాఖలో సీఐఐ సమ్మిట్ నిర్వహిస్తే ఎంఓయూలు చేసుకున్నది స్టార్ హోటల్స్ లో పనిచేసే వంటవాళ్లు. హోటల్ సప్లయర్లు వచ్చి సంతకాలు పెట్టారు. ఆ పెట్టుబడులు ఎక్కడికి పోయాయి. పది లక్షల కోట్లు అని ప్రచారం చేసుకుంటాడు. మధ్యప్రదేశ్ సీఎంగా శివరాజ్ సింగ్ చౌహాన్ ఉన్నప్పుడు భోపాల్ లో సమ్మిట్ కు రావాలని కోరితే వెళ్లాను. పరిశ్రమలశాఖ మంత్రి వచ్చి మీ అబ్బాయి హడావుడి చేస్తున్నాడు ఒప్పందాలు చేసుకుం టున్నారని చెప్పారు. మీరు కూడా బాగా చేయండన్నాను. ఆమె వసుంధర రాజే చెల్లెలు. 2, 3 నెలల ముందే మోదీ వచ్చి 14 లక్షల కోట్లు వచ్చాయన్నారు. మీకేం ఇబ్బంది అని అడిగితే అదంతా గ్యాస్, బోగస్ సార్ అని ఆమె చెప్పారు. ఆ ఇన్వెస్టిమెంట్స్ నిజంగా వస్తే పరిశ్రమలు వస్తాయి. రాష్ట్ర జీడీపీ పెరిగి అభివృద్ధి జరుగుతుంది. మొన్న తెలంగాణలో 5.7 లక్షల కోట్లు అని చెప్పి ప్రజలను ఎంతకాలం మోసం చేస్తారు. మేం అధికారంలోకి వచ్చినప్పుడు హైదరాబాద్ నుంచి సాఫ్ట్ వేర్ ఎగుమతులు 57 వేల కోట్లు ఉంటే మేం దాన్ని 2.47 లక్షల కోట్లకు పెంచాం. గాల్లో మాటలు చెప్పలేదు, బిజినెట్ మీట్స్ కూడా పెట్టలేదు. వాస్తవాలు చెబితే నమ్మకంగా వ్యాపారవేత్తలు వచ్చి ఇన్వెస్ట్ చేస్తారు. ఫాక్స్‌కాన్ కంపెనీని హైదరాబాద్‌కు తీసుకొస్తే మా పాలసీ బాగుందని మెచ్చుకున్నారు. మహారాష్ట్ర వాళ్లు వచ్చి 3000 కోట్లు ఎదురిస్తామని చెప్పి వాళ్లు ఫాక్స్ కాన్ తీసుకుపోయారు. రియల్ ఎఫర్ట్ పెడితే కంపెనీలు కొన్నయినా వస్తాయి. హైప్ చేసి ప్రజలను మోసం చేస్తే ఆత్మవంతన తప్ప ఏం ఉండదు. మహిళలకు ఇస్తామన్న రూ.2500 ఇవ్వలేదు. కానీ కోటి మంది మహిళల్ని కోటీశ్వరులు చేస్తారా మీరు. మేం చేసిన అభివృద్ధిలో ఇప్పుడు సగం కూడా లేదు. మేం ఎప్పుడూ రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచలేదు. వాళ్లనే రిటర్న్ పిలిచి మీకు ఏం కావాలని అడిగాను' అని కేసీఆర్ తెలిపారు.



## వీబీ జీ రామ్ జీ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

గతంలో 100 రోజుల పని హామీ కల్పించిన మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) స్థానంలో దీనిని తీసుకొచ్చారు.గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన వారికి ఏడాదిలో 125 రోజుల పాటు పని కల్పించే ఉద్దేశంతో కేంద్రం ఈ బిల్లును తీసుకొచ్చారు. ఈ బిల్లును ఇటీవల జరిగిన శీతాకాల సమావేశాల్లో ప్రవేశ పెట్టారు. ముందు లోక్‌సభలో ప్రవేశపెట్టగా విపక్షాలు నిరసనలు చేపట్టాయి. ఈ ఆందోళనల మధ్యే డిసెంబర్ 18న లోక్‌సభలో వీబీ జీ రామ్ జీ బిల్లుకు ఆమోదం పొందింది. తగినంత సమయం ఇవ్వకుండా హడావుడిగా బిల్లులకు ఆమోదం తెలపడం అప్రజాస్వా మికమంటూ విపక్షాలు ఉభయసభల్లోనూ నిరసన తెలిపాయి. రెండు దశాబ్దాలుగా అమల్లో ఉన్న ఎంజీనరేగా చట్టాన్ని రద్దుచేయడం సరికాదంటూ ఆందోళన చేపట్టాయి. లోక్‌సభలో స్పీకర్ స్థానం వద్దకు వెళ్లి బిల్లు ప్రతుల్ని చించి విసిరేశాయి. ఈ బిల్లుపై దేశవ్యాప్తంగా నిరసనలు కూడా చేపట్టాయి.



రూ.10-11 లక్షల కోట్లను కేవలం కూలీలకిచ్చే వేతనాలపై ఖర్చుపెట్టడం కాకుండా శాశ్వత ఆస్తుల్ని సమకూర్చాలనే ఉద్దేశంతో, ఎంతో లోతుగా చర్చించాకే బిల్లు తయారుచేశామని కేంద్ర మంత్రి చౌహాన్ విపక్షాలకు వివరణ ఇచ్చారు.అదే రోజు అర్ధరాత్రి దాటకా రాజ్యసభలో కూడా బిల్లుకు ఆమోదం లభించింది. అనంతరం ఈ బిల్లును రాష్ట్రపతి వద్దకు పంపగా డిసెంబర్ 21న (ఆదివారం) ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారు. దీంతో రెండు దశాబ్దాలు పాటు ఉన్న ఎంజీనరేగా స్థానంలో వీజీ జీ రామ్ జీ వచ్చింది. పల్లె ప్రాంత నిరుపేదలకు ఉపాధి కల్పించడం కోసం 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం 'ఎన్ఆర్ఈజీఏ' చట్టాన్ని తీసుకొచ్చింది. తర్వాత 2009లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా పేరు మార్చారు. దీని కింద ప్రతి ఆర్థిక సంవత్సరంలో సభ్యులు శారీరక శ్రమ చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చే ప్రతి కుటుంబానికి కనీసం 100 రోజుల హామీతో కూడిన వేతన ఉపాధిని అందించారు. ఇక కొత్తగా తీసుకొచ్చిన జీ రామ్ జీ బిల్లు ప్రకారం, పేరు మార్చడంతో పాటు ఉపాధి హామీ పథకం అమలులో గుణాత్మకమైన మార్పులను కేంద్రం తీసుకురానుంది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికి సంవత్సరంలో కనీసం 125 రోజుల పాటు వేతనంతో కూడిన ఉపాధి కల్పించనున్నారు. అంతేకాకుండా ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని 240కి పెంచింది. దీని ద్వారా సుసంపన్న, సుస్థిర గ్రామీణాభివృద్ధిని సాధించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే పర్యవేక్షణకే కేంద్రానికే పరిమితం కానుంది. నిర్వహణ, జవాబుదారీతనం రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత. రైతులకు కూలీల లభ్యత పెరిగి కూలీరేట్లు నియంత్రణలో ఉండేందుకు వీలుగా వ్యవసాయ సీజన్లో 60 రోజులపాటు ఉపాధి హామీ పనులను నిలిపివేయాలని ప్రతిపాదించారు. ఉపాధి కల్పించడంతోపాటు నాలుగు ప్రాధాన్య రంగాల్లో చిరకాలం మన్నే మౌలికవసతుల కల్పనకు కొత్త చట్టం వీలు కల్పిస్తుంది. ప్రతిపనినీ వ్యూహాత్మక దృష్టితో చేపడతారు. జలభద్రత, మౌలికవసతుల కల్పన, జీవనోపాధి సృష్టి, వాతావరణ మార్పులను తట్టుకొని నిలిచే నిర్మాణ పనులపై దృష్టి సారించి వాటిద్వారా గ్రామీణ ప్రాంతాలకు ఉపయోగపడే ఆస్తులను కల్పిస్తారు. కూలీల డిజిటల్ హాజరు, డిజిటల్ చెల్లింపు లతోపాటు డేటా ఆధారిత ప్రణాళికలకు ప్రాధాన్యమి స్తారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో అందర్నీ ప్రశ్నించండి

మొదటిపేజీ తరువాయి..

డైరెక్షన్స్ ఇచ్చారు. దీంతో పోలీసుల ప్రత్యేక అధికారుల బృందం రంగంలో దిగింది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్.. వైడ్ యాంగిల్ ఎంక్వయిరీ చేపట్టింది. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో 9మంది సిట్ అధికారులతో సమావేశమయ్యారు సీపీ సజ్జనార్ .ఫోన్ ట్యాపింగ్ కేసులో పూర్తి ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని ఆదేశించారు. కేసుతో సంబంధం వున్న అందర్నీ ప్రశ్నించాలన్నారు.ఇక రాజకీయ నేతలు,అధికారులను విచారించనుంది సిట్. ఇప్పటికే ఈ కేసులో ప్రధాన నిందితుడిగా వున్న SIB మాజీ చీఫ్ ప్రభాకర్ రావువి చారణ కొనసాగుతోంది. శనివారం జూబ్లీ హిల్స్ పీఎస్‌లో ఆయన్ని ప్రశ్నించారు సిట్ అధికారులు. ఇప్పటి వరకు ఏసీపీ,డీసీపీ, జాయింట్ సీపీ స్థాయి ఆఫీసర్లు విచారణలో పాల్గొన్నారు. ఐతే సోమవారం సీపీ సజ్జనార్ స్వయంగా ప్రభాకర్‌రావును ప్రశ్నిస్తారని తెలుస్తోంది. ఇకఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు జూబ్లీహిల్స్ పీఎస్‌లోనే ఎంక్వయిరీ జరుగుతుంది.త్వ రలో సిట్‌కు ప్రత్యేక కార్యాలయం కేటాయించనున్నా రని సమాచారం. ఇప్పటివరకు సాగిన దర్యాప్తులో అధికారులు పలుహార్ డిస్కులుతో పాటు ఎలక్ట్రానిక్ డివైస్లను స్వాధీనం చేసుకున్నారు. వీటితోపాటు ప్రభాకర్ రావు కి చెందిన ఫోన్లు ల్యాప్టాప్ లను స్వాధీనం చేసుకున్నారు. వీటిని ఎఫ్ఎస్ఎల్ కు పంపించి డేటాను విశ్లేషిస్తున్నారు. ఎవరి ఆదేశాల మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశారు..? ఎవరి ఫోన్లు ట్యాప్ అయ్యాయి...? రికార్డ్ చేసిన డేటాను ఎక్కడైనా భద్రప రిచారా? లేదంటే ధ్వంసం చేశారా ...? అనే అంశాలపై సిట్ అధికారులు ఫోకస్ పెట్టారు.ఇప్పటివ రకు జరిగిన విచారణ ఒక ఎత్తు అయితే, కొత్త సిట్ జరిపే విచారణ మరో ఎత్తు. కొత్త సిట్ లో ఐపీఎస్ అధికారులు ఉండటం... టెలిఫోన్ టాపింగ్ నిబంధనల గురించి పూర్తిస్థాయిలో అవగాహన ఉండటంతో మెరికల్లాంటి అధికారులను సిట్ లో చేర్చారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరు తొలగింపుపై కాంగ్రెస్ నాయకులు నిరసన, కార్యక్రమం





**– చింతలమానేపల్లి మండలకేంద్రములోని శివాజీ మహారాజచౌక్ వద్ద కాంగ్రెస్ నాయకులఆధ్వర్యంలో నిరసన**
**– మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకానికి తిరిగి గాంధీ పేరు పెట్టేవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదు:కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు...**

**చింతలమానేపల్లి, డిసెంబర్ 21, (ప్రజాజ్యోతి) :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరును కేంద్ర బీజేపీ ప్రభుత్వం తొలగించినందుకు నిరసనగాఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ ఆదేశాల మేరకు మండలం అధ్యక్షులు సులకరి మహేష్ ఆధ్వర్యంలో చింతల మానేపల్లి మండలం లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాట్లాడుతూ, గాంధీ కుటుంబం పేరు పలికితేనే బీజేపీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడతాయని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గాడ్సేను పూజించే మనస్తత్వం కలిగిన వారే ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరు తొలగించారని విమర్శించారు. గాంధీ పేరు పలికితే ప్రజల హృదయాల్లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ప్రతిబింబిస్తారని పేర్కొన్నారు.గాంధీ కుటుంబాన్ని ధైర్యంగా ఎదుర్కొనే సత్తా ప్రధాని మోదీకి, అమిత్ షాకు లేదని అన్నారు. ప్రజలకు కనీసం 100 రోజుల ఉపాధి కల్పించే ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడమే బీజేపీ లక్ష్యమని ఆరోపించారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి నిధుల కోతలు పెడుతూ వస్తోందని తెలిపారు. అలాగే రాజ్యాంగాన్ని మార్చే కుట్రలకు బీజేపీ తెరలేపిందని, మనుస్మృతిని అమలు చేయాలనే ప్రమాదకర పన్నాగాలు పన్నుతోందని ఆరోపించారు. కులాలు, మతాల పేరుతో రాజకీయాలు చేసే వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకానికి తిరిగి గాంధీ పేరు పెట్టేవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ మండల అధ్యక్షులు సులకరి మహేష్, దుబ్బుల నానయ్య, దుబ్బుల వెంకన్న, జాడి డిలీఫ్, డబ్బా సర్పంచ్ సంతోష్, చౌదరి నారాయణ, కొడప బేమ్ రావు సుగుణ, తొంబ్రే శ్రీను, బండి మహేష్, వెంకటేష్, లచ్చన్న, మారుతి, దనరాజ్,శ్యామ్లాల్, హరిలాల్, సత్తయ్య, కొట్రంగి శ్రీను, కొండూ శంకర్, బీమన్న బెస్త, తోకల బీమయ్య, సెలన్న, లక్మాజీ శ్రీమాన్ సాయి, భూపతి, బలరాం నాగపూరి పోశం, దస్తగిరి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతోమంది తమ ప్రాణాలను త్యాగం చేశారు

- తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాలుగవ మహాసభలను విజయవంతం చేయాలి
- తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు జైపాల్ సింగ్



**మంచిర్యాల, 21, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాలలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 ఏళు పూర్తి కాబోతున్నదని రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ ప్రజలు 40, సంవత్సరాలు అవిశ్రాంత పోరాటం నడిపారని, ఈ క్రమంలో ఎంతోమంది తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు జైపాల్ సింగ్ అన్నారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాలుగవ మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు జైపాల్ సింగ్ కోరారు .4వ మహాసభల కనపత్రాలను జిల్లా కేంద్రంలో ఆదివారం ఆవిష్కరించిన అనంతరం తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు జైపాల్ సింగ్ మాట్లాడారు. వ్యక్తులుగా, శక్తులుగా సంస్థలుగా తెలంగాణ సమాజం సంవాదం నడిపిందని, సంభాషించిందని, రగిలిపోయిందన్నారు. మొదటి దశ తెలంగాణ ఉద్యమ పోరాటంలో ఉద్యోగుల విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారని, 360 మంది విద్యార్థులు పోలీసు తూటాలకు బలయ్యారని, తర్వాత కాలంలో ఉద్యోగులు తమ హక్కుల కోసం పోరాడుతూ తెలంగాణ ఆకాంక్షలు సజీవంగా ఉంచారన్నారు. 90వ దశకంలో దేశవ్యాప్తంగా చిన్న రాష్ట్రాల ఏర్పాటు మరోసారి ఎజెండ పైకి వచ్చిందని, ఈ నేపథ్యంలో తెలుగు నేలలో ప్రధాన విప్లవ పార్టీగా ఉన్న పీపుల్స్ వార్ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను బలపరిచే డాక్యుమెంట్‌ను విడుదల చేసిందని, ఆ డాక్యుమెంట్ ప్రజలను, ప్రజాస్వామికవాదులను, మేధావులను, కళాకారులను విశేషంగా ప్రభావితం చేసిందన్నారు. ఈ క్రమంలో భువనగిరి డిక్లరేషన్, సూర్యాపేట డిక్లరేషన్, వరంగల్ డిక్లరేషన్లు తెలంగాణ సమాజంలో పెద్ద కదలికను తీసుకువచ్చాయని మేధావులు ఒకవైపు, కవులు, కళాకారులు మరోవైపు, సాహిత్య కృషి చేశారని తెలిపారు . తెలంగాణ జన సభ, తెలంగాణ ఐక్యవేదిక, తెలంగాణ మహాసభ, తెలంగాణ సంస్కృతి వేదిక, తెలంగాణ స్టడీ ఫోరం వంటి సంస్థలు ఏర్పాడి నిర్మాణాత్మక కృషి చేశాయని, 2001లో కొందరు పార్లమెంటరీ రాజకీయ నాయకుల తెలంగాణ ఉద్యమంలోకి ప్రవేశించి తమ ప్రయోజనాల కోసం ఉద్యమాన్ని ఉపయోగించుకున్నారని, 2004 లో అధికారంలోకి వచ్చిన రాజశేఖర్ రెడ్డి తెలంగాణ ఉద్యమంపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి హత్యలు, దాడులు, బెదిరింపులు, అరెస్టులు కొనసాగించారన్నారు. పార్లమెంటరీ రాజకీయ నాయకులు కూడా అనేక పరిమితులు విధించారని, ఈ కారణాల వల్ల తెలంగాణ ఉద్యమంలో స్తబ్దత ఏర్పడిందని, ఇది గమనించిన ఉద్యమకారులు తెలంగాణ ఐక్య కార్యాచరణ కమిటీగా ఏర్పడి క్షేత్ర స్థాయి ఉద్యమాలకు పూనుకున్నారని అమరుడు గద్దర్ నాయకత్వంలో ఉద్యమకారులందరూ తెలంగాణ వ్యాప్తంగా శాంతియాత్ర చేశారని, ఈ కాలంలోనే రాజశేఖర్ రెడ్డి మరణం, కేసీఆర్ ఆమరణ దీక్ష తెలంగాణ సమాజంలో కదలిక తీసుకువచ్చిందని, కేంద్ర ప్రభుత్వం 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ మొదలు పెడుతున్నట్లు ప్రకటించి వెనువెంటనే వెనక్కి తగ్గిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి జేఏసీ ఏర్పడిందని, రాజకీయ జేఏసీ ఉనికిలోకి వచ్చిందని, మళ్ళీ తెలంగాణ ఉద్యమంలో దోబూచులాట మొదలైందని, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో తెలంగాణ ఉద్యమకారులందరూ ఏకమై 2010 అక్టోబర్ 9న అమరుడు గద్దర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టిపిఎఫ్) ఏర్పడిందని తెలిపారు. పార్లమెంట్లో తెలంగాణ బిల్లులు ప్రవేశపెట్టాలని డిమాండ్‌తో టీపీఎఫ్ పని చేసిందని, తెలంగాణలో ప్రజాస్వామ్యం పునరుద్ధించాలని లక్ష్యంతో తన కార్యకర్తలను రూపొందించుకుందని, అమరులు గద్దర్, ఆకుల భూమయ్య, మద్దిలేటిల నాయకత్వంలో పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో టిపిఎఫ్ క్రియాశీలక పాత్ర పోషించిందని, 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా కొత్త రాష్ట్రంలో ప్రజాస్వామిక హక్కులు, అమలు కోసం అనేక ఉద్యమాలను నిర్వహించిందని తెలిపారు . కేసీఆర్ అమలు చేసిన ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాజిలేకుండా సంస్థ పోరాడిందని, ఈ క్రమంలో కెసిఆర్ ప్రభుత్వం 2018 నుంచి నిర్బంధాన్ని అమలు చేసి టీపీఎఫ్ నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేసి జైలు పాలు చేసిందని అయినా కూడా సంస్థ తిరిగి తన బలాన్ని కూడగట్టుకుని ప్రజల్లో పనిచేస్తూనే ఉందని, ఈ క్రమంలో రాష్ట్ర నాలుగో మహాసభలు జరుపుకోవడానికి సంసిద్ధమయిందన్నారు. అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలను ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థులు, కార్మికులు, రైతులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈనెల 28, 29 తేదీలలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరుగనున్న మహాసభలను విజయవంతం చేయాలని జైపాల్ సింగ్, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి చంద్రయ్య, కార్యదర్శి పోచం, ఉపాధ్యక్షులు ఆనంద్, మల్లయ్య, నంబన్న, సంతోష్, సత్యనారాయణ, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నియోజకవర్గ అబివృద్ధి



**– జిల్లాలో పార్టీ బలోపేతంపై చర్చించ, నాగోబా జాతరకు నిధుల కేటాయించాలని కోరిన డిసిసి అధ్యక్షుడు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**ఖానాపూర్ డిసెంబర్ 21(ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ ఆదివారం స్వయంగా కలిసి ఖానాపూర్ నియోజకవర్గం అభివృద్ధితోపాటు నిర్మల్ జిల్లాలో పార్టీ బలోపేతంపై చర్చించినట్లు తెలిపారు ఈ మేరకు ఇటీవల జరిగిన స్థానిక సంస్థలైన సర్పంచ్ ఎన్నికల్లో జిల్లాల్లో అత్యధిక స్థానాల్లో గెలిపించడం పట్ల ముఖ్యమంత్రి సంతృప్తి చెందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అటవీ సమస్యలు ఖానాపూర్ నియోజకవర్గ ఫలితాలపై హర్షం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనను అభినందించినట్లు "ప్రజాజ్యోతి"తో తెలిపారు. ఇదే ఊపులో నిర్మల్ జిల్లాలోని ముధోల్, నిర్మల్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి డీసీసీ అధ్యక్షుడిగా అందరినీ కలుపుకొని సమిష్టిగా ముందుకు సాగాలని సీఎం సూచించారన్నారు. ఇటీవలి ముధోల్, నిర్మల్ నియోజకవర్గా గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీజేపీకి అధిక మద్దతు లభించిన కారణాలను ఈ రెండు నియోజకవర్గాల్లో బిజెపి ఎమ్మెల్యేల ఉండడం పట్ల విశ్లేషించి, భవిష్యత్‌లో పార్టీ బలోపేతానికి విస్తృత సాయి సమావేశాలు ఏర్పాటు చేసి కృషి చేయాలని ఎమ్మెల్యేను రేవంత్ రెడ్డి ఆదేశించినట్లు తెలిపారు. త్వరలో జరగబోయే కేస్లాపూర్ నాగోబా జాతర ఏర్పాట్లను వివరించిన వెడ్మ బొజ్జు పటేల్ జాతర ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని అదనపు నిధులు కేటాయించాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే బొజ్జో పటేల్ తెలిపారు.

## వందేండ్ల అవ్వకు జన్మదిన వేడుకలు



**సారంగాపూర్, డిసెంబర్ 21,ప్రజా జ్యోతి :** వందేండ్లు పూర్తి చేసుకున్న అవ్వకు కుటుంబ సభ్యులు పుట్టిన రోజు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.

మండలంలోని గోపాల్ పేట్ గ్రామానికి చెందిన కండెల గంగవ్వ 1925లో జన్మించినట్లు తెలుసుకున్న కుటుంబ సభ్యులు వారి 100వ బర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఐదు తరాల వారు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. అనంతరం అందరూ అవ్వ ఆశీర్వాదం పొందారు.

# క్రిస్మస్ పండగ సందర్భంగా చర్చిలలో బట్టల పంపిణీ

**అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పాస్టర్ ప్రశాంత్, రాజబాబు**






**ఖానాపూర్ డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** డిసెంబర్ 25న జరగనున్న క్రిస్మస్ పండగ సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని చర్చిలలో ఆదివారం బట్టల పంపిణీ కార్యక్రమం జరిగింది ఖానాపూర్ పట్టణంలోని సినియర్ జర్నలిస్టు దాస్ రెడ్డిమల్ల చిత్ర మిషన్ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ ఫౌండర్ చైర్మన్ నేత్ర వైద్య సహాయకులు చిత్రలత రెడ్డిమల్లలు చర్చిలలో చీరలు, బట్టలు అందించారు. ఈ సందర్భంగా ఖానాపూర్ కడెం పాస్టర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పాస్టర్ ప్రశాంత్ రాజబాబులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు సేవా హృదయం కలిగి ఉండాలని దింతో బీదరికాన్ని జయించగలమనిఅన్నారు. పరలోకం విడిచి మానవమాత్రుడిగా భువి పై జన్మించిన యేసు క్రీస్తు వలె ప్రేమ తత్వాన్ని కలిగి ఉండాలని, ఈ సందర్భంగా ప్రజలకు క్రిస్మస్ శుభములు కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సుర్జాపూర్ గ్రామ జీసస్ మిరాకిల్ చర్చ్ పాస్టర్ ఏసుదాస్, సత్తెనపల్లి గ్రామ ఎఫ్ ఐ జి సి చర్చ్ పాస్టర్ అహరోన్, గాంధీనగర్ చర్చ్ పాస్టర్ రవి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కిడి పోచమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం



**మంచిర్యాల, 21, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల తోల్లవాగు ఇందిరమ్మ విగ్రహ రోడ్డులో గల ముక్కిడి పోచమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమాన్ని భక్తీ, శ్రద్దలతో ఆదివారం ఘనంగా నిర్వహించారు . మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బోనాలతో, కోలాటాలతో అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి కోర్కెలు కోరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం ముక్కుడి పోచమ్మ తల్లికి అభిషేకం చేసిన అనంతరం బోనాలతో ఊరేగింపుగా రావడం జరిగింది. ముక్కిడి పోచమ్మ తల్లి ఆశీస్సులు మా వార్డు ప్రజలపై, మా కాలనీ ప్రజలపై ఆ తల్లి ఆశీస్సులు ఉండాలని భక్తులు అందరు కోరుకున్నారు. గుడి నిర్మాణదాత సుధమల్ల హరికృష్ణ-గాయత్రి కుమారుల సారాధ్యంలో గుడి నిర్మాణం చేశారు. ఈ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో వార్డు యూత్ సభ్యులు, మహిళలు, అక్కడి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంచిర్యాలలో ఈ నెల 29 నుంచి ప్రజావాణి యధాతధం

**– జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 21, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లాలో ఈ నెల 29 నుంచి ప్రజావాణి యధాతధంగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 లో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు ఈ నెల 22 న ప్రమాణ స్వీకారం చేయనున్నందున అధికార యంత్రాంగం ఆయా పనులలో నిమగ్నమై ఉంటారని, ఈ కారణంగా ఈ నెల 22న సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం వాయిదా వేస్తూ ఈ నెల 29 నుంచి యధాతధంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలు, దరఖాస్తు దారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## నవ సమాజంలో యువతరం" అంశంపై కవుల కవితా గానం



**మంచిర్యాల, 21,డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా సాహితి సంరక్షణ సమితి డిసెంబర్ మాస మొదటి సమావేశం ఆదివారం మంచిర్యాలలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ (ఓవర్ బ్రిడ్జి) వద్ద జిల్లా సాహితి సంరక్షణ సమితి సంస్థ అధ్యక్షుడు దండ నాయకుల వామన్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ సంయుక్త కార్యదర్శి బెల్లాల సుగుణాకర్, ఘనపురం సంతోష్ యువకవులు, విద్యార్థులు హాజరయ్యారు. నేటి ఈ కవి సమ్మేళనంలో "నవ సమాజంలో యువతరం "అనే అంశం పై కవులు తమ కవితా గానం చేశారు. సమితి అధ్యక్షులు మాట్లాడుతు, సాహితీ సంరక్షణ సమితి నిర్వహిస్తున్న కార్యక్రమాలలో యవత పాలుపంచుకొని తెలుగు కవులుగా, తెలుగు సంస్కృతి సంప్రదాయలను కాపాడుతూ చక్కని సమసమాజ నిర్మాణంలో స్వచ్చందంగా బాగస్వాములు కావాలని స్వాగతించారు.

## ఘనంగా అయ్యప్ప ఆరాట్టు ఉత్సవం




**జన్నారం, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** అయ్యప్ప దీక్షలో అయ్యప్ప స్వామి కి అత్యంత పవిత్రమైన పూజ ఆరాట్టు ఉత్సవం శబరిమలలో అయ్యప్ప స్వామికి ఎలాగైతే ఆరాట్టు ఉత్సవం నిర్వహిస్తారో అదేవిధంగా జన్నారం మండల కేంద్రం లోని హరి హర పుత్ర అయ్యప్ప దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆరాట్టు ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప, గణపతి, సుబ్రహ్మణ్య ఉత్సవ విగ్రహాలను మండలంలోని బాదంపెల్లి గోదావరి నదీ తీరంలో వేద పండితులు కాకెరీ రాజనరేంద్ర శర్మ, సంజయ్ త్రిపాఠిల ఆధ్వర్యంలో అభిషేకాలు, అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను గోదావరి నదిలో చక్ర స్నానాలు నిర్వహించారు. అక్కడినుండి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం నుండి అయ్యప్ప దేవాలయం వరకు స్వాములు పేటతుళ్ళి ఆడుతూ,భజనలు చేస్తూ వెళ్లారు.ఈ ఆరాట్టు ఉత్సవంలో ఆలయ అధ్యక్షుడు శీల చంద్ర శేఖర్ గురు స్వామి, కోశాధికారి రమేష్ గౌడ్ గురుస్వామి, ప్రధాన కార్యదర్శి కిషన్ రెడ్డి మరియు గురు,గద, గంట,కత్తి, కన్నె స్వాములు మహిళలు పాల్గొన్నారు.

## కవయిత్రీ సుబ్బాయమ్మకు ఆకసం సాహితీ పురస్కార ప్రధానం




**మంచిర్యాల, 21, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** సాహితీ రంగంలో విశేష సేవలు అందిస్తున్న మంచిర్యాల జిల్లా సాహితీ సంరక్షణ సమితి ఉపాధ్యక్షురాలు కవయిత్రీ సుబ్బాయమ్మకు ఆకసం సాహితీ పురస్కారమును ఆదివారం ప్రధానం చేశారు. ఈ సంవత్సరం ప్రముఖ కథా రచయిత్రి ఐవి.సుబ్బాయమ్మకు ఆకసం సాహితీ పురస్కారం-2025ను ప్రధానం చేయడం జరిగిందని జిల్లా సాహితి సంరక్షణ సమితి సంస్థ అధ్యక్షుడు దండనాయకుల వామన్ రావు తెలిపారు. ఆకసం 14వ, వార్షికోత్సవంలో భాగంగా ప్రతి సంవత్సరం సాహితీ పురష్కార ప్రధానమును ఆనవాయితీ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఆకసం సభ్యులు పాల్గొని కవయిత్రీ సుబ్బాయమ్మను ఘనంగా సత్కరించి పురస్కార ప్రధానం చేసినందులకు శుభాకాంక్షలు తెలియపారు. ఈ కార్యక్రమంలో సాహితీ సంరక్షణ సమితి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతలను పూడ్చిన యువకులు




**బోథ్, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండలంలోని కనుగుట్ట గ్రామానికి చెందిన వివేకానంద యూత్ ఆధ్వర్యంలో, కనుగుట్ట గ్రామ సమీపంలోని పెద్దవాగు వంతెనపై ఉన్న ప్రమాదకరమైన గుంతలను ఆదివారం పూడ్చారు. స్థానిక యువత స్వచ్చందంగా ముందుకు వచ్చి, వాహనదారుల ఇబ్బందులను తొలగించడానికి ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టడంతో ప్రయాణికులకు కొంతవరకు ప్రమాదాల నివారణకు నిండు మనసుతో చేసిన సేవకు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## నేటి నుండి ప్రజావాణి కార్యక్రమం

గద్వాల డిసెంబర్ 22కొరక జ్యోతి (ప్రతినిధి) : సోమవారం నుండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున తాత్కాలికంగా ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపియడం జరిగిందని,ప్రస్తుతం ఎన్నికల కోడ్ ముగిసినందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమము యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరములో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.



## కాంగ్రెస్ నాయకుడు సుదర్శన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి): గుండె సంబంధిత ఇబ్బందితో హైదరాబాద్ అపోలో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న దొడగుంటపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుదర్శన్‌ను వనపర్తి ఎమ్మెల్యే తూడి



మేఘారెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందరరేగా సుదర్శన్ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, అవసరమైన అన్ని వైద్య సహాయ సహకారాలు తాను చూసుకుంటానని, ఎలాంటి ఆందోళన అవసరం లేదని భరోసా ఇచ్చారు. చికిత్స విషయంలో ఎప్పటికప్పుడు వైద్యులతో మాట్లాడుతున్నానని, ఆరోగ్యం కుదుటపడగానే హార్ట్ ఆపరేషన్ నిర్వహిస్తామని వైద్యులు తెలిపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అధైర్యపడకుండా ఉండాలని సూచించిన ఎమ్మెల్యే, సుదర్శన్ కుటుంబ సభ్యులకు కూడా ధైర్యం చెబుతూ, ఈ సమయంలో తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీపై తప్పుడు అభియోగాలను ఖండిస్తూ

**స్థానిక ఎన్నికల్లో ఓటేసి అండగా నిలబడ్డ కోటకొండ గ్రామ ప్రజలందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.**

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి) 2025 డిసెంబర్ 14న జరిగినటువంటి స్థానిక ఎన్నికల్లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ( ప్రజాపంథా ) పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటేసి మద్దతు తెలిపిన కోటకొండ ప్రజలందరికీ సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ కృతజ్ఞతలు తెలియజేస్తుంది.



పార్టీ గెలుపు ఓటములు సహజమైనవిగాను, ప్రజాపంథా పార్టీ ఎప్పుడు సమదృష్టితోటే చూస్తుందని ప్రకటన చేయడం జరుగుతుంది. ఈ రెండు మూడు రోజుల క్రితం గ్రామంలో వ్యాపారస్తులపైన వేధింపులకు మాస్ లైన్ పార్టీ పాల్పడుతుంది అని బిజెపి పార్టీ ఓ అభియోగం మోపడానికి, తప్పుడు ప్రచారం తీసుకోవడానికి ప్రయత్నం చేస్తుంది. ఇది కరెక్ట్ కాదని మాస్ లైన్ పార్టీగా ప్రకటిస్తూ వారి దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నాం. ఈ గ్రామంలో అభివృద్ధిని ఆకాంక్షించి వ్యాపారాల వ్యాప్తిని ఆకాంక్షించే పార్టీ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ అని అట్లాంటిది వ్యాపారాలకు ఆటంకంగా ఉంది అని దాడులు చేయిస్తుంది అని అభియోగం మోపే ప్రయత్నం చేయడం మూరDత్వం అవుతుంది. అని ప్రకటిస్తున్నాము

## కూరగాయల మార్కెట్ లో వ్యాపారిలతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

కొల్లాపూర్ డిసెంబర్ 21 ప్రజా జ్యోతి మునిసిపల్ పట్టణ కేంద్రంలో రాజా గారి బంగ్లా నుండి తాసిల్దార్ కార్యాలయం ఆర్ ఐ డి స్కూల్ ఎస్బిఐ బ్యాంకు రామాలయం వరకు ఆదివారం రోజు ఉదయం కూరగాయల మార్కెట్లో కూరగాయలు కొనుకుంటున్న మంత్రి జూపల్లి.



వ్యాపారస్తులను పలకరిస్తూ వ్యాపారాలు ఎలా కొనసాగుతున్నాయి సెంటర్లో గాంధీ విగ్రహం ముందు ఉన్న మార్కెట్ లో కూరగాయల వ్యాపారులతో మాట్లాడుతున్న మంత్రి. వివిధ ప్రాంతాల నుండి రైతులు కూరగాయలను పండించి మార్కెట్కు ఆదివారం రోజు ఉదయాన ఆరు గంటలకు కూరగాయలను తీసుకువచ్చి ఇక్కడ ఉన్న వ్యాపారులకు కూరగాయలు అమ్ముకుంటారు మళ్లీ వ్యాపారస్తులు కూరగాయలను పబ్లిక్కు మార్కెటింగ్ చేస్తారు. మంత్రి కూరగాయల వ్యాపారుల దగ్గర నుండి ఎగుమతుల దిగుమతుల గురించి అదేవిధంగా వ్యాపారులతో దినచర్యలతో జీవన ఉపాధి మీకు లాభనష్టాల గురించి మాట్లాడుతున్న మంత్రి.

## జర్నలిస్టుల మీద విద్యార్థి సంఘాల నాయకుల మీద కేసులు ఎత్తివేయాలి

**PYL జిల్లా అధ్యక్షులు ప్రతాప్ ,ప్రధాన కార్యదర్శి సిద్దు**

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 21( ప్రజా జ్యోతి) నారాయణపేట జిల్లా కేంద్రంలో విద్యార్థుల బస్సుల కోసం ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకుల మీద, వార్తలు కవరేజ్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టుల మీద, ఆర్టీసీ వారు పెట్టిన అక్రమ కేసుల ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు నారాయణపేట జిల్లా ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దు, విద్యార్థుల బస్సుల కోసం నిరీక్షిస్తున్న విద్యార్థుల తరఫున వారికి బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థుల సంఘం నాయకులు %ాణూఖ ాఖీ× ాదీఎూ% విద్యార్థి సంఘాల నాయకులు వారికి బస్సు సౌకర్యం కల్పించాలని శాంతియుతంగా ధర్నా చేస్తున్నారని కనీసం విద్యార్థుల దగ్గరికి వచ్చి ఆర్టీసీ వారు మాట్లాడాలని డిమాండ్ చేసే కనీసం మర్యాద ఇవ్వకుండా ఇలా అక్రమ కేసులు నమోదు చేయడం సరైన పద్ధతి కాదని ఆర్టీసీ అధికారులు తీరు మార్చుకోవాలని హెచ్చరించారు,ఇప్పటికీ ఆర్టీసీ డిపో అధికారులమీద విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం ఉ ందని అనేక ఆరోపణలు ఉన్నాయి , ఇవి మార్చుకో పోగ మళ్లీ వారి మీద కేసులు పెట్టడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు, అలాగే సమాజంలో జరుగుతున్న




మంచి చెడు విషయాలను విద్యార్థి సమస్యలను ప్రభుత్వ సమస్యలను అన్ని సమస్యలను ప్రజాక్షేత్రంలోకి తీసుకెళ్లి వివరించగలుగుతున్న జర్నలిస్టుల మీద అక్రమంగా కేసులు నమోదు,చేయడం మరి దారుణమని అన్నారు, ఆర్టీసీ నిర్లక్ష్యం స్పష్టంగా కనబడ్డమే కాదు ఇలా జర్నలిస్టుల మీద కేసులు పెట్టడం అంటే వారి హక్కుల్ని కాలరాయడమే అని అన్నారు, ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యం వేడి విద్యార్థులకు బస్సు సౌకర్యాలు కల్పించాలి, వార్తలు కవరేజ్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టుల మీద అక్రమ కేసులు బనాయించడం అంటే వారు చేస్తున్న విధుల పట్ల నిర్లక్ష్యం కప్పిపించుకోవడానికి అని స్పష్టంగా కనబడుతుందని అన్నారు, ఇప్పటికైనా విద్యార్థి సంఘాల నాయకుల మీద జర్నలిస్టుల మీద పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని లేకపోతే ప్రగతిశీల యువజన సంఘం సంఘం ఆధ్వర్యంలో వారికి మద్దతు ఉంటూ పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టడం కాదు ఆర్టీసీ డిపోను కూడా ముట్టడిస్తామని వారు హెచ్చరించారు,

## వేముల ఘటన బాధిత కుటుంబానికి ప్రభుత్వ అండ ు కలెక్టర్ హామీ

**- అత్యాచార ఘటనలో మృతి చెందిన దళిత యువతి కుటుంబాన్ని పరామర్శించిన కలెక్టర్ విజయేందిర బోయి, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**

మహబూబ్‌నగర్ డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి బ్యూరో ) దేవరకద్ర నియోజకవర్గం మూసాపేట మండలం వేముల గ్రామంలో ఈ నెల 17న జరిగిన అత్యాచార ఘటనలో మృతి చెందిన



దళిత యువతి కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డితో కలిసి ఆదివారం పరామర్శించారు. ఈ సందరరేగా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ, వేముల ఘటనపై ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా స్పందిస్తున్నదని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం పరంగా అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి రావలసిన న్యాయసమ్మత పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కుటుంబ సభ్యులు కోరుకుంటే యువతి సోదరుడికి గురుకుల పాఠశాలలో ప్రవేశం కల్పిస్తామని వెల్లడించారు. బాధిత కుటుంబానికి మూడు నెలలకు సరిపడ నిత్యావసర సరుకులను తహశీల్దార్ ద్వారా అందజేశారు.

ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ఘటన విషయం తెలిసిన వెంటనే అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు డిసెంబర్ 18న ఎఫ్ఐఆర్ నమోదు చేసి, అదే రోజున నిందితుడిని అరెస్టు చేసినట్లు చెప్పారు. నిందితుడిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే వ్యక్తిగతంగా రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, ప్రైవేట్ సంస్థలో యువతి తల్లికి ఉద్యోగం, తమ్ముడికి ప్రభుత్వ రెసిడెన్షియల్ హాస్టల్‌లో సీటు కల్పించేందుకు ప్రభుత్వం పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోస్టుమార్టం నివేదిక ఈరోజు అందనుందని, దాని ఆధారంగా తదుపరి చర్యలు పోలీస్ శాఖ తీసుకుంటుందని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి వ్యక్తిగతంగా, ప్రభుత్వ పరంగా ఎల్లవేళలా అండగా ఉంటామని కలెక్టర్, ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఆర్‌డీఓ నవీన్, తహశీల్దార్ రాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల్లో క్రమశిక్షణ తప్పనిసరి జిల్లా ఎస్పీ హెచ్చరిక

**- ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం : జిల్లా ఎస్పీ జానకి**

మహబూబ్‌నగర్ డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి బ్యూరో ) డిసెంబర్ 31, 2025 అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకల సందరరేగా మహబూబ్ నగర్ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. నూతన సంవత్సరాన్ని ఆనందంగా స్వాగతించుకోవడం ప్రతి ఒక్కరి హక్కేనని, అయితే ఆ ఆనందం ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ఉండకూడదని ఆమె స్పష్టం చేశారు. జిల్లాలో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనుమతి లేని వేడుకలు, ర్యాలీలపై నిషేధం నూతన సంవత్సర వేడుకల పేరుతో జిల్లాలోని ప్రధాన కూడళ్లలో కేకులు కట్ చేయడం, బైక్ ర్యాలీలు నిర్వహించడం, అనుమతి లేకుండా పార్టీలను ఏర్పాటు చేయడం, డీజేలు మరియు భారీ సౌండ్ బాక్సులతో శబ్ద కాలుష్యం సృష్టించడం





వంటి చర్యలు చట్టరీత్యా నిషేధించబడినవని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన పోలీస్ చర్యలతో పాటు చట్టపరమైన శిక్షలు విధిస్తామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంట్లోనే కుటుంబంతో వేడుకలు జరుపుకోవాలి. జిల్లా ప్రజలందరూ నూతన సంవత్సరాన్ని తమ ఇండ్లలోనే కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవంగా, శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా పోలీసుల తరఫున విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యువత బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై తగిన పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. ప్రజల క్షేమమే పోలీసుల ప్రధాన ధ్యేయమని, యువత క్షేమమే సమాజ భవిష్యత్తని భావించి ఈ సూచనలు జారీ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ జానకి తెలిపారు. నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, భద్రతతో ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు.

## నా వెంట ఉన్న ప్రతి ఓటర్లకు శతకోటి వందనాలు

**పెంట్లవెల్లి గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం**
**మురిపాకుల చిట్టెమ్మ భర్త సురేందర్ గౌడ్**

కొల్లాపూర్ డిసెంబర్ 21 ప్రజా జ్యోతి



పెంట్లవెల్లి గ్రామ గ్రామ ప్రజలకు నమస్కారములు 14వ తేదీన జరిగిన రెండవ దిశ స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో పెంట్లవెల్లి గ్రామ ప్రజలు టిఆర్ఎస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా మురిపాకుల చిట్టెమ్మ కు అవకాశం కల్పించిన గ్రామ ప్రజలకు గెలుపు కోసం ప్రత్యక్షంగా పరోక్షకంగా పనిచేసిన పార్టీ కార్యకర్తలు శ్రేయోభిలాషులు గ్రామ ప్రజలు అందరికీ ప్రత్యేకమైన శతకోటి అభినందనలు. మన గ్రామంలో ఏ సమస్య ప్రజలకు వచ్చిన నేను ప్రజల ముందుండి సమస్యను పరిష్కరించే విధంగా ముందు ఉంటాను పార్టీ నిబంధనలతో సిద్ధాంతాల దిశతో ముందుకు సాగి నిరంతరము పనిచేస్తానని ప్రజలకు కార్యకర్తలకు అభిమానులకు మాట ఇస్తున్నాను.అన్నంతరం నా ప్రతి ప్రయత్నం ఈ గ్రామం కోసమే మీకోసం నిలబడే మనసు మాత్రం ఎప్పటికీ మారదు మీరే నా బలం మీ తీర్పుకు నాకు 1000 ఏనుగుల బలం.నాకు సపోర్టుగా ఉ న్న శ్రేణులకు,నా గెలుపు కోసం ఆకలి నిద్రలు లెక్క చేయక అహర్నిశలు పనిచేసిన పార్టీ హృదయాలకు శిరసు వంచి నమస్కరిస్తున్న మాన గ్రామ ఓటర్ మహాశయులందరికీ హృదయపూర్వకంగా ధన్యవాదములు. రేపు పెంట్లవెల్లి గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేస్తున్న మా సతీమణి మురిపాకుల చిట్టెమ్మ ఆత్మబంధువులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మేము మీకు శతకోటి వందనాలు సమర్పించుకుంటున్నాం.

## ప్రమాణ శ్రీకారానికి ముస్తాబైన గ్రామపంచాయతీ భవనం

కొల్లాపూర్ డిసెంబర్ 21 ప్రజా జ్యోతి కొల్లాపూర్ మండలం రామాపురం గ్రామంలో ప్రమాణ శ్రీకారానికి ముస్తాబైన గ్రామపంచాయతీ భవనం లోపలి భాగంలో టిఆర్ఎస్ పార్టీ




పింక్ కలర్ తో ముస్తాబు చేశారు. 22 తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు రామాపురం గ్రామ సర్పంచ్ ఎన్నికైన సర్పంచ్ మరియు డిప్యూటీ సర్పంచ్ వార్డు మెంబర్లు అందరిని గ్రామపంచాయతీ ఆవరణలో ప్రమాణ శ్రీకారం చేయిస్తున్న కొత్త సర్పంచ్లకు ముస్తాబైన గ్రామపంచాయతీ.

## లక్ష్మణ్ యాదవ్ మాతృమూర్తికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నివాళులు

**- ముడా చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని భరోసా**

మహబూబ్‌నగర్ డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్ నగర్ నగరంలోని ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ నివాసంలో తీవ్ర విషాదం నెలకొంది. ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మాతృమూర్తి లక్ష్మి నర్సమ్మ అనారోగ్యంతో ఆదివారం పరమపదించగా, ఈ వార్త రాజకీయ, సామాజిక వర్గాల్లో దిగ్రాంతిని కలిగించింది. విషాద వార్త తెలిసిన వెంటనే మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి లక్ష్మణ్ యాదవ్ నివాసానికి చేరుకుని, లక్ష్మి నర్సమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మాట్లాడుతూ, లక్ష్మి నర్సమ్మ మరణం లక్ష్మణ్ యాదవ్ కుటుంబానికి తీరని లోటని, ఈ దుఃఖాన్ని ఏ మాటలతోనూ పూరించలేమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో వ్యక్తిగతంగా, పార్టీ పరంగా ఎల్లప్పుడూ తమ అండ ఉంటుందని భరోసా ఇచ్చారు. దేవుడు కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆనంద్ గౌడ్, రాధా అమర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, అమరేందర్ రాజు, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. మహేందర్, రమేష్ యాదవ్, ఖాజా పాషా, ప్రవీణ్ కుమార్, ప్రశాంత్, యేసు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా అవకాశం కల్పించిన గ్రామ ప్రజలకు వందనాలు

**నేడు గువ్వలోనిపల్లి గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం**

**ప్రమాణ స్వీకారానికి అందరూ ఆహ్వానితులే**

**సర్పంచ్ పానుగంటి శ్రీదేవి నరసింహ**

నాగర్ కర్నూల్ 21 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి నేడు నూతనంగా ఎన్నికైన గువ్వలోని పల్లి గ్రామ సర్పంచ్ పానుగంటి శ్రీదేవి నరసింహ ప్రమాణ స్వీకారానికి గ్రామ ప్రజలతో పాటు శ్రేయోభిలాషులు హాజరుకావాలనివిజ్ఞప్తి చేశారు. ఈ సందరరేగా సర్పంచ్ మాట్లాడుతూ, ఎన్నికల్లో తమను అత్యధిక మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజలకు వందనాలు అని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధికి ఉప సర్పంచ్ తో పాటు వార్డ్ మెంబర్లు సహకారం



ఎంతో అవసరమని, అందరం కలిసి గువ్వలోనిపల్లి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని ఈ సందరరేగా గువ్వలోనిపల్లి సర్పంచ్ పానుగంటి శ్రీదేవి నరసింహ వ్యాఖ్యానించారు. అదేవిధంగా 472 ఓట్ల మెజార్టీతో గెలిపించినందుకు గ్రామ ప్రజలకు పేరుపేరునా ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

కల్వకుర్తి, డిసెంబర్ 21( ప్రజా జ్యోతి): కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన కొత్త్లోల్ల బాలరాం, నకినమోని రాములుఅనారోగ్యం తో చనిపోయారు. గ్రామస్తుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబాలకు పరామర్శించి,5000/- చొప్పున రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కుటుంబ సభ్యులు ఎవరు ధైర్య పడొద్దు అండగా ఉంటామని భరోసనిచ్చారు వారి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ గౌడ్, సర్పంచ్ తలసాని కృషాDరెడ్డి, ఉప సర్పంచ్ నిజాముద్దీన్, వార్డు సభ్యులు కిషోర్, మల్లేష్ జంగమయ్య, విజయ డైరీ చైర్మన్ కంకల శ్రీశైలం, మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు పురం రాంరెడ్డి, దొక్కలింగం, తాంద్ర తిరుపతి, శ్రీనివాసులు, రమేష్, కృషD, పాండు, ఉన్నారు.



## కాంస్యం సాధించిన యశ్వంత్‌కు సన్మానం



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి)** : తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం (టిపియుఎస్) ఆధ్వర్యంలో మహారాష్ట్ర కొల్లాపూర్‌లో నిర్వహించిన షూటింగ్ పోటీల్లో కాంస్య పథకం సాధించిన దాసరి విజయ్ కుమార్-సరస్వతి కుమారుడు దాసరి యశ్వంత్‌కు ఘనంగా సన్మానం చేశారు. జనవరి నెలలో ఉత్తర్ ప్రదేశ్‌లో జరగనున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ నేషనల్ గేమ్స్ షూటింగ్ పోటీల్లో పాల్గొంటున్న సందర్భంగా స్వర్ణ పథకం సాధించాలని తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం స్థానిక హంటర్ రోడ్‌లోని నేత హాస్టల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా టిపియుఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువ క్రీడాకారులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి గౌరవం తీసుకురావడం అభినందనీయమని అన్నారు. యశ్వంత్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కన్వీనర్ బిట్ల వెంకటేశ్వర్లు, పూర్ణచంద్రరావు, రామా రవీందర్, చిమ్మని రాజన్ బాబు, వంగరి కోటేశ్వరరావు, కొండబత్తుల రాజేంద్రన్, కొండబత్తుల రాజమౌళి, ఉద్యోగుల సంఘం నాయకులు గుర్రపు రాజమౌళి, బొద్దు వెంకటేశ్వర్లు, గోరంట్ల అశోక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా..

- బీజేపీ పార్టీ పరకాల నియోజకవర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు



**సంగెం(గీసుగొండ), డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి)** : 15డివిజన్ పోతరాజుపల్లిలో దొమ్మటి కొమురయ్య ఇటీవల మరణించిన విషయం తెలిసిందే..కాగా ఆదివారం రోజున డాక్టర్ కాళిప్రసాద్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో 15డివిజన్ అధ్యక్షులు ల్యాదెళ్ల ప్రభాకర్,జిల్లా కౌన్సిల్ నెంబర్ బిల్లా రమేష్,జిల్లా ఉపాధ్యక్షుడు రాధారపు శివకుమార్,శక్తి కేంద్ర ఇంచార్జ్ పిల్లల రవీందర్ గౌడ్,యూత్ అధ్యక్షులు కందుల రవివర్మ,భూత్ అధ్యక్షులు అన్వేష్,జల్ల నాగరాజు,మంద కుర్నల్,రాజకుమార్,గ్రామ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## దైవత్వాన్ని ఆధ్యాత్మిక తత్వాన్ని ప్రతి ఒక్కరు పెంపొందించుకోవాలి

- జ్ఞాన మార్గ స్థాపన కోసమే త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం
- భగవద్గీతతో మానసిక ప్రశాంతత
- ప్రబోధా సేవా సమితి హుజురాబాద్ శాఖ సభ్యులు








**జమ్మికుంట డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి)** : దైవత్వాన్ని ఆధ్యాత్మిక తత్వాన్ని ప్రతి ఒక్కరు పెంపొందించుకోవాలి త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి కోరారు. ఆదివారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం విలాసాగర్ మరియు తనుగుల గ్రామాలలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల ప్రచార కార్యక్రమాన్ని ఇంటింటా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ, శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారు మూడు మతముల గ్రంథములు తెలుగులో రాసి అందులో సారాంశం ఒకటేనని అందరికీ తెలియజేశారు. త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాల ద్వారా ప్రతి మతంలో ఒకే సిద్ధాంతం ఇమిడి ఉందని అన్ని గ్రంథాలలో చెప్పబడిన ధర్మం ఒకటేనని వారు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ కర్మయోగము విశిష్టత త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలి అనే ముఖ్య ఉద్దేశంతోనే త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేస్తున్నామని కమిటీ అధ్యక్షుడు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి, సభ్యులు శ్రీరామోజు సతీష్ చారి, కుమారస్వామి, గోపికృష్ణ, వంశీకృష్ణ, రామస్వామి, నరేష్, రవీందర్ రెడ్డి, రాహుల్ చారి, అభిరామ్ చారి, సిద్ధార్థ్ చారి, సంతోష్, రమేష్, శ్రీదేవి, జ్యోతి, సరిత, ప్రియాంక, చంద్రమ్మ, రాధిక, సుమలత, పద్మ, దివ్య, సుధా, ఆశ్రిత, అద్వితీయ, నక్షత్ర, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో కాంగ్రెస్ హయాంలోనే స్వర్ణయుగం

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21, (ప్రజా జ్యోతి)** : కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోనే దేశంలో స్వర్ణయుగం కొనసాగిందని, అట్టడుగు వర్గాలకు మెరుగైన పాలన అందించామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నుండి 'మహాత్మా గాంధీ' పేరును తొలగించేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు ఆదివారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జరిగిన నిరసన సభలో ఎమ్మెల్యే నాయిని మాట్లాడారు. ఉపాధి హామీ పథకం కేవలం సంక్షేమ పథకం కాదని, అది గ్రామీణ ప్రజలకు చట్టబద్ధమైన హక్కు అని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వలసలు తగ్గి, స్థానికంగా ఉపాధి కల్పన జరిగిందన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంలో ఉపాధి హామీ కీలక పాత్ర పోషించిందని, దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలకు ఇది రక్షణ కవచంలా నిలిచిందన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టడంలో ఉపాధి హామీ పథకం ప్రధాన ఆధారమైందని, గ్రామాల్లో చెరువులు, కాలువలు, రహదారులు, పచ్చదనం పెంపు వంటి ఆస్తుల సృష్టి జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా గ్రామ పంచాయతీలకు అధికార వికేంద్రీకరణ సాధ్యమైందని తెలిపారు. చట్టాల పేర్లు మార్చడం రాజకీయ ప్రచారం తప్ప ప్రజలకు ఉపయోగం లేదని విమర్శించారు. గత 11 నెలలుగా ఉపాధి హామీ పథకానికి తగిన బడ్జెట్ కేటాయింపులు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, పనిదినాలు తగ్గించి కూలీలకు చెల్లింపులు ఆలస్యం చేయడం ద్వారా పేదల జీవనంపై దెబ్బతీసిందన్నారు. ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు నలిగిపోతున్నా కేంద్రం స్పందించడంలేదని, ప్రజా సంక్షేమానికి సంబంధించిన చట్టాలను రద్దు చేయడం లేదా బలహీనపరచడం బీజేపీ పాలనలో అలవాటుగా మారిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఈ.వి. శ్రీనివాస్‌రావు, టీపీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోక వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హత్యాయత్నం చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

– హనుమకొండ జిల్లా జంగమ సమాజం డిమాండ్



**హనుమకొండ డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి)** : హనుమకొండ జిల్లాలో జరిగిన విలేకరుల సమావేశంలో హనుమకొండ జిల్లా జంగమ సమాజం అధ్యక్షులు గురుమూర్తి గురుదత్తు మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా కోటిపల్లి నూతన సర్పంచ్ బసమ్మ భర్త సంగయ్య స్వామిపై అర్ధరాత్రి సమయంలో జరిగిన హత్యాయత్నం ఘటనకు కారణమైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని హనుమ కొండ జిల్లా జంగమ సమాజం అధ్యక్షులు గురుమూర్తి గురుదత్తు డిమాండ్ చేశారు. అత్యంత వెనుకబడిన జంగమ కులానికి చెందిన వ్యక్తి గ్రామ సర్పంచ్‌గా గెలిచి ప్రమాణస్వీకారం చేయకముందే ఈ విధమైన హత్యాయత్నం జరగడం అత్యంత బాధాకరమని ఆయన పేర్కొన్నారు. గతంలో కూడా సంగయ్యపై భౌతిక దాడులు, బెదిరింపులు చేసిన వ్యక్తులే ఈ దాడికి పాల్పడి ఉండవచ్చని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కోటిపల్లి గ్రామంలో శాంతి భద్రతలు కాపాడాలని పోలీసులను ఆయన కోరారు.తీవ్ర గాయాలతో హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సంగయ్యకు ప్రభుత్వం తక్షణమే సహాయం అందించాలని కూడా జంగమ సమాజం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా జంగమ సమాజం అధ్యక్షులు గురుమూర్తి గురుదత్తు, వర్కింగ్ ప్రెసిడెంట్ కోవెలవాయి మఠం సురేష్, ఉపాధ్యక్షులు కేసరి వీరన్న, ప్రచార కార్యదర్శి సిద్ధాంతి మఠం సదానిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ విద్యార్థులకు సన్మానం





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21, (ప్రజాజ్యోతి)** : హనుమకొండలో ఇటీవల నిర్వహించిన 4వ 'నేషనల్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్' పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సన్మానించారు. హనుమకొండలోని జక్రియా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే పరిమితం కాకుండా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. మార్షల్ ఆర్ట్స్ వంటి క్రీడలు యువతలో ఆత్మరక్షణతో పాటు మానసిక బలాన్ని కూడా పెంచుతాయని పేర్కొన్నారు. క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులను ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, నాయకులు కుమార్ యాదవ్, పల్లపు రమేష్, నిర్వాహకులు, కోచ్‌లు, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొండగట్టు ఆలయ అభివృద్ధికి 35.19 కోట్ల నిధులు మంజూరు

– ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



**నర్సంపేట డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి)** : పవన్ కళ్యాణ్ చొరవతో తెలంగాణ ప్రసిద్ధ కొండగట్టు ఆలయ అభివృద్ధికి టిటిడి నిధులు మంజూరు చేయడం హర్షణీయం. గత ఏడాది కొండగుట్ట పర్యటనలో భక్తులకు ఇచ్చిన మాట నిలుపుకున్న పవన్ కళ్యాణ్ 2 వేల మంది ఆంజనేయ భక్తులు దీక్ష విరమణ చేపట్టేలా మండపం,96 గదులతో సత్రం నిర్మించేందుకు 35.19 కోట్లతో నిధులు మంజూరు.తెలంగాణ ప్రజానీకం తరఫున ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి టిటీడి బోర్డు పాలక మండల సభ్యులకి హృదయపూర్వక ధన్యవాదాలు. జనసేన నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ శివకోటి యాదవ్ గత ఏడాది వారాహి దీక్షలో భాగంగా జనసేన అధినేత,ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తనకు ప్రత్యేక సెంటిమెంట్ గా భావించే కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించిన సమయంలో భక్తుల రద్దీ దృష్ట్యా సరైన వసతులు లేవని,దీక్ష విరమణ మండపం అవసరమని భక్తులు,ఆలయ అర్చకులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకురావడం జరిగింది.అప్పుడు ఆయన భక్తులకి ఇచ్చిన హామీ మేరకు నేడు పవన్ కళ్యాణ్ టిటిడి బోర్డుకి సిఫార్సు చేసి పాలక మండలి సభ్యులతో చర్చించి కొండగట్టు ఆలయ అభివృద్ధికి 35.19 కోట్ల నిధులను మంజూరు చేయడం హర్షణీయమని జనసేన పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ మేరుగు శివకోటి యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ కి టీటీడీ బోర్డు పాలకమండలి సభ్యులకి తెలంగాణ ప్రజానీకం తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు ఓర్సు రాజేందర్, బొబ్బ పృథ్వీరాజ్, షేక్ హుస్సేన్, కొలువుల కార్తీక్, మాదారపు కృష్ణ, పోశాల కార్తీక్, భార్గవ్, రవి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మూగ రోదన

- కబేలాలకు అక్రమంగా మూగజీవాల తరలింపు
- అక్రమ పశువుల రవాణాలో అధికారుల పాత్ర?



**ఏటూర్ నాగారం డిసెంబర్ 21 ప్రజా జ్యోతి** : మూగ జీవుల అక్రమ పశువుల రవాణాలో అధికారుల పాత్ర ? ఉండటంతోనే అక్రమార్కులు అడ్డు అదుపు లేకుండా యదేచ్చగా మూగ జీవులను కబేలాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. గత మూడు సంవత్సరాలుగా ఏటూరునాగారం మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వారంలో నాలుగు రోజులు రోజుకు 7 నుంచి 8 బొలేరో దోస్త్ వాహనాల ద్వారా అర్ధరాత్రి నుంచి తెల్లవారు వరకు వెంకటాపురం ఎటూర్ నాగారం లేదా వెంకటాపురం తుపాకులగూడెం లేదా వెంకటాపురం టూ రామన్నగూడెం టూ కోమటిపల్లి టూ కాటాపురం టూ తాడువాయి మీదుగా అక్రమ పశువుల రవాణా ఇదొచ్చిగా చేస్తున్నప్పటికీ అధికారులకు అన్ని తెలిసిన గోవుల అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తి పైన కఠినమైన చర్యలు తీసుకోకపోవడంతో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. ఆ వ్యక్తి ఆఫ్ ద రికార్డులో ప్రతి పోలీస్ స్టేషన్లో కూడా నేను మాట్లాడుకున్నానని చెప్తున్నాడు? అంటూ బహిర్గతంగా వాపోతున్నట్లు చర్చ జరుగుతుంది. రిపోర్టర్లు లేదా ఇతరులు సమాచారం ఇచ్చి తేనె అధికారులు ఆ వాహనాలను పట్టుకుంటున్నారు పట్టుకున్న తర్వాత కూడా తదితర ఫార్మాలిటీస్ కోసం ఆ వ్యక్తే మధ్యవర్తిత్వం వహిస్తున్నట్లుగా తెలుస్తుంది. అక్రమ పశు రవాణా చేసే వారు కూడా రిపోర్టర్లు లేదా బయట వ్యక్తులు ఇచ్చిన సమాచారంతో అధికారులు పట్టుకోవడంతో భారీగా నష్టపోతున్నామని ఎందుకంటే వారంతా కూడా కంటైనర్ లారీలు లారీలు డీసీఎంల ద్వారా పశు రవాణా చేసేవారు వారు ప్రస్తుతం బంద్ చేయడం జరిగింది ఇదే అదునుగా భావించి రామన్నగూడెంకి చెందిన ఆ వ్యక్తి ప్రతి వారానికి 25 నుంచి 30 బొలేరో లారీలతో, అశోక్ లేలాండ్ దోస్త్ వాహనాలతో అక్రమ రవాణా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు అక్రమ దందా చేస్తున్న తనపై కఠినమైన చర్యలు తీసుకోవాలి ఈ అక్రమ దందాకి ఫుల్ స్టాప్ పెట్టాలి. ఎందుకు ఆ వ్యక్తి పైన కఠినమైన చర్యలు తీసుకోవట్లేదు దీంతో యాదేచ్ఛగా మూడు సంవత్సరాలుగా ఈ అక్రమ వ్యాపారం చేస్తున్నాడు. తప్పు చేస్తున్న వారిపైన చర్యలు ఉండవా అంతా కంట తుడుపు చర్యలేనా అసలు సూత్రధారి సేఫ్ .. ఒకప్పుడు సామాన్య రైతులకు సంబంధించిన వరి మిర్చి బస్తాలు తోలుకునే వ్యక్తి రోజు ప్రతి వారం 30కి పైగా వాహనాల ద్వారా అక్రమ పశు రవాణా చేస్తుంటే ఎందుకు చట్ట ప్రకారం కఠిన చర్యలు తనపై తీసుకోవడం లేదు అనే ప్రశ్నలకు జవాబు లేదు.? అక్రమ రవాణాను సమాచారం తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్న రిపోర్టర్ల పైనే అక్రమ దందా చేసే వాళ్ళు కేసులు పెట్టే స్థాయికి వచ్చింది.?.. అక్రమ దందాను బయటికి తీసుకొచ్చావు రిపోర్టర్ల పైనే అక్రమార్కులు కేసులు నమోదు చేసే అంతవరకు వచ్చిందంటే ఇందులో ఎవరి సహకారం..? ఆ అక్రమ దందా చేసే వారికి వుంది. అంటూ బహిర్గతంగా విమర్శలు వెలువెత్తుతున్నాయి.

## సంగెం మండలంలో "హైద్రాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాదవిలత" సుడిగాలి పర్యటన..

- వరంగల్ జిల్లాలో గెలిచిన బీజేపీ పార్టీ సర్పంచులకు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన మాదవిలత
- ఎల్గూర్ రంగంపేట బ్రిడ్జిని పరిశీలించిన హైద్రాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి కోంపల్లి మాదవిలత





**సంగెం, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి)** : ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ, ప్రభుత్వ పథకాలను అరులైన ప్రతి ఒక్కరికీ అం దేలా చేయడంలో గ్రామ సర్పంచ్ పాత్ర కీలకమని భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి కొంపల్లి మాదవిలత అన్నారు. ఆదివారం రోజున మండలంలోని ఎల్గూర్ రంగంపేట గ్రామంలో వరంగల్ జిల్లాలో నూతనంగా భారతీయ జనతా పార్టీ తరుపున సర్పంచులుగా గెలిచిన అభ్యర్థులను ఘనంగా సన్మానము చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గ్రామ సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కష్టపడే వ్యక్తి గ్రామ సర్పంచ్ అని కొనియాడారు. మౌలిక సదుపాయాల కల్పనలో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు మన గ్రామాన్ని ఆదర్శంగా నిలిపిన కార్యదక్షులని,ప్రతి ఇంటి కష్టాన్ని తన కష్టంగా భావించి,గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉండే నాయకున్ని బీజేపీ పార్టీ అభ్యర్థులను గెలిపించుకున్నందుకు గ్రామ ప్రజలకు యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం ఎల్గూర్ రంగంపేట గ్రామ బీజేపీ పార్టీ సర్పంచ్ బెజ్జంకి శేషాద్రి, పంతిని బీజేపీ సర్పంచ్ కన్నయ్య, పసరగొండ బీజేపీ సర్పంచ్ కొట్టే శ్రీవాణి-రమేష్, కాట్రయాల బీజేపీ సర్పంచ్ ఎరుకల రమ్య,సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దామెరుప్పుల చంద్రమౌళి(సి.యం), రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామా నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలి

- పేదల ఉపాధిని దెబ్బతీయడానికి కేంద్రం కుట్ర..
- భూపాలపల్లి లో గాంధీ విగ్రహం ఎదుట నిరసన
- ధర్నాలో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు






**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి, డిసెంబర్ 21** : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలని, పథకాల నుండి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం సరికాదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం రోజున భూపాలపల్లి జిల్లా కేంద్రం మంజూరునగర్ లోని గాంధీ విగ్రహం ఎదుట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ధర్నాకు, ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. కొద్దిసేపు కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. పేదల ఉపాధిని దెబ్బతీయడానికి కుట్ర జరుగుతోందన్నారు. పేదల కడుపు నింపే లక్ష్యంతో అమల్లోకి తెచ్చిన ఇలాంటి పథకం ప్రపంచంలో ఏ దేశంలో లేదన్నారు. గాంధీ పేరును తొలగించి ఆయన ప్రతిష్ఠను తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలకు ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలు రాబోయే రోజుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేని యెడల పోరాటాన్ని ఉదృతం చేస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ నిరసన ధర్నాలో పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాజీమార్గంలో పయనించి కేసులు పరిష్కారం చేసుకోవాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు





**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, డిసెంబర్ 21** : నైతిక విలువలు పాటించి రాజీమార్గంలో సాగాలని, వివాదాలకు తావులేని జీవితాలను గడపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు తెలిపారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో ఆదివారం జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సోదరా భావంతో కలిసి మెలిసి జీవించినప్పుడు వివాదాలు తలెత్తవని, ప్రశాంతమైన జీవితాన్ని గడపవచ్చని అన్నారు. పంతాలకు పోయి కేసుల్లో ఇరికి పోలీస్ స్టేషన్లు కోర్టుల చుట్టూ తిరిగితే నష్టమే తప్ప లాభం ఉండదని, మనశ్శాంతిని డబ్బుని సమయాన్ని కోల్పోవలసి వస్తుందని అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగే లోక్ అదాలత్ లో కేసుల్లోని ఇరువర్గాల వారి అంగీకారంతో కేసులను కొట్టివేయడం జరుగుతుందని అవకాశాన్ని వినియోగించుకోవాలని జడ్జి గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ ఏ.నాగరాజ్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ ఎస్ఆర్ దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల, గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, డి.ఎస్.పి సంపత్ రావు, అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బల్ల మహేందర్, ప్రధాన కార్యదర్శి వి.శ్రవణ్ రావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ శ్రీనివాస్, సీఐ నరేష్, ఎస్ఐ లు సాంబమూర్తి, సుధాకర్, న్యాయవాదులు, కాక్షిదారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవాలి

తుంగతుర్తి, డిసెంబర్ 21, (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకై ఉపాధ్యాయులు తీసుకోవాలని పూర్వ శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. ఆదివారం టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా కమిటీ విస్తృత సమావేశాలు తుంగతుర్తి మండల శాఖ ఆతిథ్యం తో తుంగతుర్తి మండల కేంద్రంలోని షేక్ సయ్యద్ ప్రాంగణం (బండారు ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో) లోటీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నన్నే బోయిన సోమయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడం ద్వారా మాత్రమే విద్యార్థులలో విద్యాభ్యాసము సరియైన రీతిలో జరుగుతున్నదని ప్రతి తరగతికి కనీస విద్యార్థుల సంఖ్య ఉండేలా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రైవేటీకరణ , సరళీకరణ,ప్రపంచీకరణ కు ప్రభావితం కాబడి ఆర్థిక పరంగా మధ్యతరగతి లో కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యా రంగం పరిరక్షణకు, ఉపాధ్యాయుల సంక్షేమానికి ఉద్యమాలే శరణ్యమని తెలిపారు. 2023 జూలై నుంచి అమలు




కావలసిన పే రివిజన్ కమిషన్ రిపోర్టును వెంటనే ప్రకటించి అమలు చేయాలని , పెండింగ్ లో ఉన్న కరువు భత్యం బకాయిలను,దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల సరెండర్ బిల్లులు, టిఎస్జిఎల్ఐ బిల్లులు ,మెడికల్ బిల్లులు, జిపిఎఫ్ లోన్స్, పార్ట్ ఫైనల్స్, ఫైనల్ పేమెంట్స్ వెంటనే విడుదల చేయాలని కేజీబీవీ ఉద్యోగులకు, సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం బేసిక్ పే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ జిల్లా కమిటీ విస్తృత సమావేశాల్లో భాగంగా ముందుగా జాతీయ జెండా, ఎస్టిఎఫ్ఐ పతాకము, టీఎస్ యుటిఎఫ్ పతాకాలను సీనియర్ నాయకులు భీమిరెడ్డి సోమిరెడ్డి, జోగునూరి దేవరాజు ,ఓరుగంటి అంతయ్య లు ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులకు జోహార్లు అర్పించారు. అంతకుముందు మెయిన్ రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్ ,నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పి వెంకటేశం , కుటుంబ సంక్షేమ నిధి రాష్ట్ర కోశాధికారి ఎడ్ల సైదులు,టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, కే అరుణ, భారతి ,జిల్లా కోశాధికారి వెంకటయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు జె కమల, టాప్రాజిల్లా అధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కేఏ మంగ , పౌరస్పందన వేదిక జిల్లా అధ్యక్షులు ఆర్ ధనమూర్తి, సిఐటియు బాధ్యులు బుర్ర శ్రీనివాస్ కెవిపిఎస్ బాధ్యులు టి యాదగిరి ,జిల్లా కార్యదర్శిలు ఆర్ దామోదర్ ,ఎన్ నాగేశ్వరరావు ,ఎస్ సోమయ్య, వి రమేష్ ,బి ఆదం, సిహెచ్ రమేష్, డి లాలు ,ఎం రవీందర్, కే బాల సైదిరెడ్డి ,కే పాండురంగ చారి, కే జ్యోతి ,ఎన్ సాంబయ్య ,టి.ఏ జనార్దన్ రావు, ఎన్ వెంకటేశ్వర్లు ,డి శ్రీనివాస చారి , ఆర్ శ్రీను,ఆర్ శ్రీనయ్య, పి అభినవ్ , పి ఆనంద్ తుంగతుర్తి మండల ప్రధాన కార్యదర్శి సూర్యప్రకాష్ మండల బాధ్యులు బి నవీన్ కుమార్ బి శ్రీనివాస్ పి ఎల్లయ్య జి ఆంజనేయులు పి ప్రేమయ్య సిహెచ్ కలమ్మ జి సుధాకర్ , స్రవంతి ఎన్ సైదా ఎం యాదయ్య,వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు,సీనియర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## యాదాద్రి దేవాలయంలో పోటెత్తిన భక్తులు...

### స్వామివారి ధర్మ దర్శనానికి రెండు గంటలు ప్రత్యేక దర్శనానికి గంట సమయం...

యాదగిరిగుట్ట డిసెంబర్21(ప్రజా జ్యోతి) యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం కోసం పోటెత్తిన భక్తులు..తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవు





దినం కావడంతో హైదరాబాద్ పట్టణం నుంచి ప్రజలు అధిక సంఖ్యలో యాదగిరిగుట్టకు పైనమయ్యారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, వ్రతాలు చేసి ముక్కలు చెల్లించుకున్నారు. స్వామివారి దేవాలయంలో ధనుర్మాస పూజలు ఆరవ రోజుకు చేరుకున్నాయి.. తిరుప్పావై ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.. ప్రతిరోజు ఉదయం తెల్లవారుజాము 5 5 గంటల నుండి ప్రారంభమై 6:30 వరకు తిరుప్పావై అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు స్వామివారి దర్శించుకునేందుకు స్థానికులు వివిధ రాష్ట్రాల నుండి భక్తులు తరలివచ్చారు.

## మాండ్ర ఉప సర్పంచ్ గా మేడి సునీత( రవి)

నార్కట్ పల్లి, డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి ): ఈనెల 11న జరిగిన స్థానిక ఎన్నికల్లో ఉప సర్పంచ్ గా మేడి సునీత (



రవి), సమీప అభ్యర్థి మేడి సంతోష, పారిజాతలపై 10 ఓట్ల మెజారిటీతో విజయం సాధించి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొని ఉన్న వార్డు మరియు పారిశుధ్యం, వంటి సమస్యలపై పోరాడుతానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## కోహెన్స్ లైఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21(ప్రజాజ్యోతి): ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని





కోహెన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ డీవీ శేషగిరిరావు అన్నారు.ఆదివారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని దాసాయిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో కోహెన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.కోహెన్స్ లైఫ్ సైన్సెస్ వారి సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి అనుభవజ్ఞులైన డాక్టర్లచే వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం మందులను కూడా అందజేస్తున్నట్లు చెప్పారు.ప్రతి నెల తమ కంపెనీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ వైద్య శిబిరంలో భాగంగా జనరల్ మెడిసిన్, గైనిక్, ఆర్థో, కార్డియాలజీ విభాగాలలో వైద్యులు పరీక్షించి అవసరమైన వైద్య పరీక్షలు చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ అండ్ అడ్మిన్ ఏజీఎం పైలా శంకరరావు,సీనియర్ ఈహెచ్ఎస్ మేనేజర్ పి.వెంకటరమణ,అడ్మిన్ మేనేజర్ దుస్సా సైదులు,బి.కృష్ణ,డి.జీవన్,మహేష్,రవి,కిరణ్, పి.సతీష్,ప్రభాకర్,సురేందర్,నాగరాజు,నవీన్,శివ, కంపెనీ ఉద్యోగులు, సిబ్బంది,పరిసర ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గంగాధరి లతా శ్రీనివాస్ కు ఘన సన్మానం

ఆలేరు డిసెంబర్ 21 ప్రజా జ్యోతి: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని



గుండ్లగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో గ్రామ వార్డ్ మెంబర్ గా పోటీ చేసి గెలుపొందిన గంగాధరి లతా శ్రీనివాసు లకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పరమేశ్వర్ మీడియా అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, మండల అసోసియేషన్ అధ్యక్షులు బాలరాజు తదితరులు పాల్గొన్నారు

## రాజీ మార్గమే రాజమార్గం: జడ్జి ఎండి.గౌస్ పాషా

### కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దు

తుంగతుర్తి, డిసెంబర్ 21,(ప్రజా జ్యోతి): రాజీ మార్గమే రాజ మార్గమని జూనియర్ సివిల్ జడ్జి ఎండి.గౌస్ పాషా అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ మెగా అదాలత్ లో పాల్గొని మాట్లాడారు. సుదీర్ఘకాలంగా సివిల్, క్రిమినల్ పెండింగ్ కేసులతో ఇబ్బంది పడుతున్న కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకోవాలన్నారు. క్షణికావేశంలో జరిగే తప్పులను సరిదిద్దుకోవాలన్నారు. కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దని, న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, సివిల్, క్రిమినల్ కేసులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపర్తి జ్ఞానసుందర్, న్యాయవాదులు, సర్కిల్ సీఐలు నరసింహారావు నాగేశ్వరరావు, ఎస్ఐలు క్రాంతి కుమార్, నాగరాజు, వీరన్న, సైదులు,



మహేష్, వెంకట్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు మహాత్మా గాంధీ పేరు తొలగిస్తే ఊరుకునేది లేదు

### మోడీ అమిత్ షా లకు వార్నింగ్ ఇచ్చిన ఎమ్మెల్యేలు, బీర్ల ఐలయ్య కుంభం

భువనగిరి,డిసెంబర్ 21(ప్రజాజ్యోతి): పథకాల్లో గాంధీ జీ పేరును తొలగిస్తారేగాని భారత దేశ



పేదప్రజల గుండెల్లో మహాత్మా గాంధీజి ఎప్పుడు ఉంటారని అన్నారు.కేంద్ర ప్రభుత్వ సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని గాంధీ కుటుంబం పై క్షక్ష సాదిచటంకోసం మోడీ అమిత్ షా చూస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మండిపడ్డారు.ఆదివారం రోజు ఉదయం భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న గాంధీ పార్క్ వద్ద డీసీసీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన గాంధీ చిత్ర పటాలను చేత పట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆ తర్వాత నిరసనలో రాష్ట్ర, జిల్లా మండల స్థాయిలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లు బీర్ల అయిలయ్య ఎమ్మెల్యే కుంభం మాట్లాడు తూ గ్రామీణ ప్రాంత ప్రజలకు జీవోనాపాధికై 2005 లో ఆనాటి యూపీఏ ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని తెచ్చిందన్నారు.మోదీ హయాంలో ఎన్డీయే ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ముఖ్య ఉద్దేశానికి తూట్లు పొడుస్తూ పేద ప్రజల పొట్ట కొట్టేలా విబిజి రాంజీ వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ ఔర్ అజ్విక మిషన్ పథకాన్ని తెచ్చిందన్నారు.గతంలో ఉపాధి హామీ నిధులు 100% కేంద్రమే భరించేది, ఇప్పుడు 60% కేంద్రం 40% రాష్ట్రలు భరించాలని కేంద్రం అటుందన్నారు.మన రాష్ట్రంపై ఏటా 1000 కోట్లు భారం పడుతుందన్నారు.పథకాల్లో గాంధీ జీ పేరును తొలగిస్తారే గాని బారత దేశ పేదప్రజల గుండెల్లో,గాంధీజీ ఎప్పుడు ఉంటారని అన్నారు.కేంద్ర ప్రభుత్వ సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని గాంధీ కుటుంబం పై క్షక్ష సాదిచటంకోసం మోడీ అమిత్ షా చూస్తున్నారని మండి పడ్డారు.
ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంథాలయ పాఠకులకు సన్మానం

మునగాల డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి): మునగాల శాఖా గ్రంథాలయంలో గత కొద్ది నెలలుగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పాఠకులు బేతవోలు గ్రామానికి చెందిన బెల్లంకొండ లక్ష్మీనారాయణ గత మూడు రోజుల క్రితం వెలువడిన గ్రూప్ త్రీ లో సీనియర్ అకౌంటెంట్గా ఆర్థిక శాఖలో అకౌంట్స్ మరియు ట్రెజరీ సెక్షన్లో ఉద్యోగం సాధించిన సందర్భంగా వారిని సన్మానించుకోవడం జరిగింది. అలాగే గత కొంతకాలం క్రితం నారాయణ గూడెం గ్రామానికి చెందిన కాకునూరి గోపాల్ రెడ్డి జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ సాధించి ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్డి అడ్మిషన్ సాధించిన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ శాఖా గ్రంథాలయం మునగాలకు దాతల సహకారంతో పోటీ పరీక్షలు సంబంధించినటువంటి పుస్తకములను అందించటం ద్వారా తాము ఈ విజయాన్ని సాధించినట్లుగా పేర్కొన్నారు ఇలాగే దాతల సహకారం శాఖ గ్రంథాలయం మునగాలకు ఉండి గ్రంథాలయ అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని ఇన్చార్జ్ అనంతుల శ్రీను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రిటైర్డ్ గ్రంథాలయ అధికారి శ్రీమతి లలితాదేవి పాల్గొన్నారు. మరియు గ్రంథాలయ పాఠకులు ఉపేందర్, నాగరాజు, పవన్ ,షరీఫ్, సాయి రెడ్డి ,లింగరాజు ,విజయ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఈనెల 24న ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ నిర్వహించే నిరాహార దీక్షకు పూర్తి మద్దతు

### మాజీ ఎమ్మెల్సీ, నర్సిరెడ్డి

తుంగతుర్తి, డిసెంబర్ 21,(ప్రజా జ్యోతి): తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో పెన్షనర్ల సమస్యలపై కలెక్టర్ కార్యాలయం ముందు ఈనెల 24న నిర్వహించే నిరాహార దీక్షకు టీఎస్ యుటిఎఫ్ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు తమ న్యాయమైన హక్కుల కోసం పోరాటం చేస్తుందని అన్నారు. పెన్షన్ ప్రభుత్వ విచ్చే బిక్ష కాదని



ఉద్యోగి హక్కు అని గతంలో సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు, ఉద్యోగులు రిటైర్డ్ అయిన తర్వాత ఇచ్చే బెనిఫిట్ లు ఇవ్వకపోగా వారు దాచుకున్న డబ్బులు కూడా ఇవ్వడం లేదని అన్నారు. తెలంగాణ ఆల్ పెర్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... పెన్షనర్ల సమస్యలపై ఈనెల 24న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే నిరాహార దీక్షకు ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఆదివారం అర్వపల్లి, తుంగతుర్తి మండలాల్లో నిర్వహించిన సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించామని అన్నారు. 2024 మార్చి నుండి పెండింగ్ బిల్లులను మంజూరు చేయకుండా పెన్షనర్లను రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు.పెన్షనర్లకు డిఏ ఇవ్వకుండా పెండింగ్లో పెట్టడం వల్ల పెన్షనర్లు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు.రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లింపు, పెన్షన్లలో అదనపు అలవెన్స్ మంజూరు, పెన్షన్ వ్యాలిడేషన్ సవరణ రద్దు చేస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రకటించిందని అన్నారు.ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహార దీక్షను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో టి ఏపీ ఆర్ పి ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి బి సోమయ్య, కోశాధికారి మన్నె యాదగిరి, ఆర్ నర్సయ్య, రాములు, రాపోలు సత్యనారాయణ, ఓరుగంటి అంతయ్య, దేవరాజ్, పాలకుర్తి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వార్డుల అభివృద్ధికి సహకరించాలి

– శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి సహకరించాలని వినతి



**ఇందల్వాయి, ప్రజా జ్యోతి న్యూస్ (21) డిసెంబర్** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన లోకని గంగామణి గంగారం,ఉప సర్పంచ్ మోత్కూరి శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు,నాగపురి కన్నయ్య గౌడ్,తుమ్మల గంగ నరసవ్వ నరసయ్య,లను శ్రీ లక్ష్మీనరసింహస్వామి కమిటీ సభ్యులు,సదర్ పెద్దమనిషి దాసరి అంజయ్య,సర్పంచ్ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు,బీఎస్పీ రాష్ట్ర నాయకులు పాశం కుమార్, ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కమిటీ సభ్యులు మాట్లాడుతూ నరసింహ స్వామి గుడి అభివృద్ధికి సహకరించాలని వారు ఈ సందర్భంగా సర్పంచ్ కు విన్నవించారు గత కొన్ని సంవత్సరాలుగా ఆలయ నిర్మాణం చేపట్టినప్పటికీ అభివృద్ధి పనులు ఇంకా కొన్ని మిగిలి ఉన్నాయని వారి దృష్టికి తీసుకెళ్లారు భక్తులు అధిక సంఖ్యలో పెరుగుతుండడంతో ఆలయ మందిరం ఆవరణలో భక్తులకు సదుపాయాలు కల్పించేందుకు నిధులు కేటాయించేలా గుడి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద మనుషులు తొగరి నర్సయ్య, గన్నారం చిన్న నరసయ్య, సభ్యులు దాసరి శంకర్,జెగ్గ రాములు, పాశం చిన్న నరసయ్య,ఎరుకల దేవేందర్,చిన్న గంగారం, కమ్మరి బుదయ్య, ఉండరు పెద్ద గంగారం, కమ్మరి చిన్న కాశీరాం,రూరల్ బిఎస్పీ కన్వీనర్ సున్నం నరేష్ కుమార్, సున్నం చిన్న నరసయ్య,కమ్మరి గంగారం, సూకూరు రాజయ్య, కమ్మరి బాబులు,తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్ష 2026

- దరఖాస్తు చివరి తేదీ జనవరి 21 లోపు
- ప్రవేశ పరీక్ష వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 22న
- డిసిఓ విజయ లలిత వెల్లడి




**ఇందల్వాయి డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్ )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష 2026 ద్వారా 2026-27 విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు నిజామాబాద్ జిల్లా డి సీ ఓ జి విజయ లలిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష ద్వారా తెలంగాణ సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీ సి వెల్ఫేర్, మైనారిటీ రెసిడెన్షియల్ సంస్థల ఆధ్వర్యంలోని గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించబడతాయని తెలిపారు. ప్రవేశ పరీక్ష వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 22న ఆదివారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు దరఖాస్తు చివరి తేదీ వచ్చే సంవత్సరం జనవరి 21 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఉచిత విద్య, వసతి, భోజనం, పుస్తకాలు, యూనిఫాములు, క్రీడా సామాగ్రితో పాటు ఐఐటి, నీట్, సియు, ఈటి వంటి జాతీయస్థాయి పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందించబడుతుందని డిసిఓ విజయ లలిత తెలిపారు,దరఖాస్తులు పూర్తిగా ఆన్లైన్ విధానంలో స్వీకరించబడతాయని అర్హత కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు అధికారిక వెబ్సైట్లో ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు, ప్రవేశాలు మెరిట్, రిజర్వేషన్ నిబంధన ప్రకారము ఇవ్వబడతాయని తెలిపారు, నిజామాబాద్ జిల్లా పరిధిలోని అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా డిసిఓ విజయ లలిత కోరారు..

## ధర్పల్లి ఎస్ఐగా బాధ్యతలు తీసుకున్న సామ శ్రీనివాస్



**ధర్పల్లి డిసెంబర్/ 21 (ప్రజా జ్యోతి)** ఎస్సై కళ్యాణి దీర్ఘకాల సెలవులపైలో వెళ్లడంతో ఎస్ఐగా సామ శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ధర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలందరూ సహకరించాలీ ముఖ్యంగా యువత చెడు మార్గాలు పట్టకుండా వారి భవిష్యత్తు కు బంగారు బాటలు వేసుకోవాలని ఏ చిన్న కేసులైన యువతకు శిక్షనే అవుతుంది ఎందుకంటే ఏ ప్రైవేటు ఉద్యోగానికైనా ప్రభుత్వ ఉద్యోగానికైనా, ఫారిన్ కంట్రీ లు, విదేశాలకు వెళ్లాలంటే పోలీస్ క్లియరెన్స్ అడుగుతారు ఈ క్లియరెన్స్ సర్టిఫికెట్ లేకుంటే ఇక్కడే ఆగిపోతారు కాబట్టి యువత ఎట్టి పరిస్థితులలోను చెడు మార్గాలు పట్టకూడదని అలాగే ఎలాంటి గుడుంబా గాని గంజాయి గానీ మత్తు పదార్థాలు గాని సప్లై చేస్తున్నటువంటి విషయం మీకు తెలిస్తే పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేయండి అలాంటి వాటిని అరి కట్టిస్తాను అని ఆయన అన్నారు. అందరూ హెల్మెట్ ధరించాలి ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలి మందు తాగి డ్రైవింగ్ చేయొద్దు అలా చేస్తే మీ ప్రాణమే కాకుండా ఎదుటి వాళ్ళ ప్రాణాలు కూడా పోవడానికి కారణం అవుతారు. ఇంకా ర్యాలీలు, డీజేలు, పర్మిషన్ తోని మాత్రమే జరుపుకోవాలని పర్మిషన్ లేకపోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు

## జిల్లా కెమిస్ట్రీ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా దయాకర్ రెడ్డి నియామకం




**రెంజల్, డిసెంబర్ 21( ప్రజాజ్యోతి ) :** నిజామాబాద్ జిల్లా కెమిస్ట్రీ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా దయాకర్ రెడ్డి, ఈసీ మెంబర్ గా ఏజాస్ హైమద్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయనను జిల్లా కెమిస్ట్రీ అండ్ డ్రగిస్ట్ అధ్యక్షులు నల్ల మధుసూదన్, ప్రధాన కార్యదర్శి బీర్కూర్ సుధాకర్, ట్రెజరర్ మోర సాయిలు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయనకు పూల మాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో రెంజల్ మండల కెమిస్ట్రీ అండ్ డ్రగిస్ట్ ఉపాధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు పదవ వార్డ్ సభ్యులుగా చెట్టుకూరి ప్రణీత్ ప్రమాణ శ్రీకారం



**కామారెడ్డి రూరల్ డిసెంబర్ 21 ప్రజా జ్యోతి** కామారెడ్డిమండలం. ఇస్రోజీవాడి గ్రామ. 10వ వార్డు. మెంబర్ గా చెట్టుకూరి ప్రణీత్. నేడు పాలక వర్గం సభ్యులు గా ప్రమాణం స్వీకారం చేయనున్నారు. ప్రణీత్ మాట్లాడతూ నన్ను గెలిపించిన ప్రజలకు ఎప్పటికి రుణ పడి ఉంటాను. వారికీ ఆపదలో ఎలాంటి సమస్య ఉన్న ముందు ఉంటాను. నన్ను గెలిపించిన ప్రజలకు. ఎల్లప్పుడూ మీ పాద సేవ లో ఉండి సహాయం చేస్తాను నా వంతు సహాయం చేస్తాను ఎల్లప్పుడూ మీకు సేవకుడు గా పని చేస్తాని భారత రాజ్యాంగం పట్ల నిబత్తతో పని చేస్తాని తెలిపారు.

# ఆర్మూర్ అభివృద్ధికి నిధులు ఇవ్వండి

– మంత్రిని కోరిన వినయ్ రెడ్డి,

– హామీ ఇచ్చిన మంత్రి సీతక్క

ఇక ఆర్మూర్ అభివృద్ధి పై ద్రుష్టి పెడతా



**ఆర్మూర్,డిసెంబర్21(ప్రజాజ్యోతి)** ఆర్మూర్,తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రికి మరో మారు వినతి పత్రం ఇచ్చిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి,విషయంఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పంచయత్ రాజ్ రోడ్లు వంతెన పునర్నిర్మాణం-పనుల మంజూరు కోసం అభ్యర్ధన.ఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని పంచయత్ రాజ్ డిపార్ట్మెంట్ రోడ్లు గ్రామానికి మరో గ్రామానికి రహదారి లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృశ్య మరియు రోడ్లు బాగా లేనందున ప్రజలు ఇబ్బందులవుతు ప్రమాదాలు కావడం మరియు లో లెవల్ వంతెన వలన వర్షాకాలం రహదారులు చెడిపోవడం,మునిగి పోవడం వలన ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది.రోడ్ల విస్తరణఆలూర్ మండలం గుత్ప %డ% కల్లేడి గ్రామాల మధ్యవంతెన నిర్మాణం కోసం 2 కోట్ల 50 లక్షల రూపాయలు నిధుల కోసం.మాక్లూర్ మండలం మెట్టు ,గొట్టిముక్కలను కలుపుతూ లాక్మపూర్ వరకు సుమారు 1.6 కిలోమీటర్ ల రోడ్డు కోసం 1కోట్ల 52 లక్షల రూపాయలు నిధుల కోసం.మాక్లూర్ మండల కేంద్రం,మాక్లూర్ ఎస్సి కాలనీ నుండి ముల్లంగి వరకు సుమారు 1.5 కిలోమీటర్ల రోడ్డు కోసం 1కోట్ల 42 లక్షల 50 వేల రూపాయలు నిధులు కోసం.ఆర్మూర్ మండలం మంథాని గ్రామం నుండి సుమారు రామ్ పూర్ వరకు 4.95 కిలోమీటర్ల రోడ్డుకు 4 కోట్ల 70 లక్షల,25వేల రూపాయలు నిధుల కోసం డొంకేశ్వర్ మండలం మారంపల్లి రోడ్ నుండి డొంకేశ్వర్ రోడ్డువరకు బైపాస్ సుమారు 3.70 కిలోమీటర్ల రోడ్డును 3కోట్ల 51 లక్షల 50 వేల రూపాయలను నిధుల కోసంనందిపేట్ మండలం ఖుద్వంపూర్ గ్రామంలో నందిపేట్ మెయిన్ రోడ్డు నుండి ఎల్లమ్మ మందిరం వరకు ఘాట్ రోడ్డు నిర్మాణం కొరకు సుమారు 1.5 కిలోమీటర్ల కోసం 1కోటి 42 లక్షల 50 రూపాయల నిధులు కోసం పైన పేర్కొన్న రహదారులను, వంతెనలు ఆమోదం తెలిపలని మంత్రి దనసరి సీతక్క ను కోరిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి,

# మన్నించు మహాత్మా మన్నించు: దేవీప్రసాద్

– బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) డిసెంబర్.21** గ్రామీణ ఉపాధిహామీ పథకానికి మహాత్మాగాంధీ పేరు తొలిగించి 'రామ్' అని నామకరణం చేసి బీజేపీ ప్రభుత్వం వ్యవహరించిన తీరు అందరినీ ఆగ్రహానికి గురిచేసింది. 140 కోట్ల భారతీయులకు జాతిపిత అయిన మహాత్మాగాంధీ పేరిట 2005లో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ చట్టాన్ని పార్లమెంట్ ఆమోదించింది. 2006-07లో దేశంలోని 200 వెనుకబడిన జిల్లాల్లో ప్రారంభించిన ఈ పథకాన్ని 2008-09లో అన్ని రాష్ట్రాల్లో అమలు చేశారు. అయితే, ఈ పథకం పేరును మారుస్తూ కేంద్రప్రభుత్వం 197/2025 బిల్లు ప్రవేశపెట్టింది. దీనికి 'జీ-రామ్-జీ' పేరు పెట్టి ఎవరైనా వ్యతిరేకిస్తే రాముడిని వ్యతిరేకించారనే భావన కలిగే విధంగా వ్యవహరిస్తున్నది. పథకం పేరు మార్చినంత మాత్రాన గత విధానాలకు మించి గ్రామీణ పేదలకు ఆర్థిక వెసులుబాటుతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయని అనుకోవడం పొరపాటే. ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే కేంద్రం నూతన చట్టాన్ని తీసుకొచ్చింది. ఇప్పటికే అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు ఈ పథకం మోయలేని భారంగా మారింది. ఈ పరిస్థితుల్లో ఉపాధి పనులకయ్యే ఖర్చులో 40 శాతం రాష్ట్రాలు భరించాలని నిబంధన విధించడం సబబు కాదు. పనుల ప్రాంతాలను, పనుల స్వరూపాన్ని నిర్ణయించే పూర్తి అధికారం కేంద్రానికి మాత్రమే ఉండటం గమనార్హం. రాష్ట్రాల హక్కులను, ఆకాంక్షలను హరించే విధంగా కేంద్రం చట్టంలో మార్పులు చేసింది. ఒకవేళ పని వ్యయం ఎక్కువైతే మిగిలిన పని ఖర్చు పూర్తిగా రాష్ట్రమే భరించాలి. కొత్త చట్టంలో కార్మికులకు ఉపాధి కల్పించే రోజులను 100 నుంచి 125కు పెంచామని చెప్తూనే, వ్యవసాయ పనులు జరిగే సమయంలో రెండు నెలలు ఉపాధిహామీ పనులు నిషేధించడాన్ని ఎట్లా అర్థం చేసుకోవాలి? కార్మికులకు పని దినాలు కల్పించాల్సిన ప్రభుత్వం యంత్రాలను ఉపయోగించే విధంగా ఎందుకు మార్పులు చేసిందో చెప్పాలి? ప్రస్తుతమున్న కేంద్ర పథకాల్లో చాలా క్రియాశీల కార్యక్రమంగా అమలవుతున్న పథకం నరేగా. ఇప్పటివరకు 90 శాతం నిధులు కేంద్రం ఇవ్వడంతో రాష్ట్రాలకు ఆర్థిక భారం తప్పింది. దాని వల్ల రాష్ట్రాలు అనేక పథకాలను రూపకల్పన చేసి గ్రామీణ స్థాయిలో ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు కృషిచేశాయి. కాగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో జాబ్కార్డులు ఉన్న 9 కోట్ల మందిలో 4 కోట్ల మంది మాత్రమే ఉపాధి పొందారు. 2025-26లో ఈ సంఖ్య గణనీయంగా తగ్గింది. బడ్జెట్ కేటాయింపులు కూడా భారీగా తగ్గాయి. 2020-21లో ఈ పథకానికి రూ.1.11 లక్షల కోట్లు కేటాయించగా, 2025-26 నాటికి అవి రూ.80 వేల కోట్లకు పడిపోయాయి. గ్రామీణ ఉపాధిహామీ పథకం గ్రామీణ భారతంలో కోట్ల కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించింది. నిరుపేదలకు భరోసా ఇచ్చింది. వృద్ధులు, మహిళలకు ఆర్థిక భద్రత కల్పించింది. అయితే, మోదీ ప్రభుత్వం తెస్తున్న వికసిత్ భారత్ జీ-రామ్-జీ బిల్లు కార్మికులకు ఉన్న పని హక్కును కాలరాసే విధంగా ఉన్నది. స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మాగాంధీ క్రియాశీల పాత్ర పోషించారు. ఇది స్వాతంత్ర్య సంగ్రామం నుంచి ఆయన చరిత్రను చెరిపివేసే కుటిల ప్రయత్నం తప్ప మరొకటి కాదు. రాజకీయ అవసరాల కోసం కేంద్రం ఈ చట్టాన్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. డబుల్ ఇంజిన్ సర్కార్ ఉన్న రాష్ట్రాలకు మాత్రమే న్యాయం చేస్తామని బెదిరించే విధంగా చట్టంలో అధికారాలన్నీ కేంద్రం చేతుల్లో ఉంచుకోవడం దారుణం. బీజేపీ అధికారంలోకి వచ్చాక అనేక పథకాల పేర్లు మార్చింది.ఫెడరల్ స్ఫూర్తిని విస్మరిస్తూ చట్టాల విధానాలను రూపొందించింది. పేర్ల మార్పే తప్ప పేద ప్రజల జీవితాల్లో మార్పు రాలేదు. చట్టంలో మార్పులు చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదు. 2014 నుంచి ఇప్పటివరకు 32 పథకాల పేర్లను బీజేపీ ప్రభుత్వం మార్చింది. అంతేకాదు, చాలా పథకాల పేర్లు హిందీ భాషకు, ముఖ్యంగా ఉత్తర భారతానికి ప్రాముఖ్యం ఇచ్చే విధంగా ఉన్నాయి. పథకాల పేర్లలో గతంలో ఉన్న నెహ్రూ, గాంధీ పేర్లు తొలగించి దీన్ దయాల్, అటల్ బిహారీ వంటి బీజేపీ సిద్ధాంతకర్తల పేర్లను చేర్చింది. ఈ మార్పులో భాగంగా దేశంలో పేదరికం తగ్గిందని చెప్తూ, గ్రామీణ ఉపాధిలో పేదలకు పని లేకుండా చేసే విధానాలు అమలు చేయడం అమానుషం.ఏడాది చర్చల తర్వాతే పాత చట్టం అమల్లోకి వచ్చింది. కానీ, కొత్త చట్టంపై కనీసం పార్లమెంట్ సభ్యులతో అయినా చర్చించకపోవడం విడ్డూరం. కొత్త పథకంలో సామాజిక స్థితిగతులకు అనుకూలంగా, ఫెడరల్ స్ఫూర్తితో సమూల మార్పులు తీసుకువచ్చే వరకు అన్ని రాజకీయ పార్టీలు కేంద్రంపై ఒత్తిడి తేవాలి.కేసీఆర్ పదేండ్ల పాలనలో పేర్లను కాదు, ప్రజలకు లబ్ధి చేకూరేలా విధానాలను మార్చారు. గతంలో ఉన్న ఎన్నో పథకాలను అదే పేరుతో కొనసాగించారనే విషయాన్ని గుర్తుచేసుకోవాలి. స్వాతంత్ర్య పోరాట యోధుల చరిత్రను కనుమరుగు చేయడానికి స్వాతంత్ర్య ఉద్యమంలో లేని బీజేపీ కుటిల యత్నం చేస్తున్నది. తమ భావజాలాన్ని ప్రభుత్వ వ్యవస్థలపై రుద్దాలని చూస్తున్నది. కేంద్రంలో పేర్ల మార్పును వ్యతిరేకిస్తూనే తాము అధికారంలో ఉన్న రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అదే విధానాన్ని అమలు చేస్తున్నది. తెలంగాణలో రైతుబంధు పేరును రైతు భరోసాగా, ధరణిని భూ భారతిగా, ప్రగతి భవన్ను ప్రజా భవన్గా, టీఎస్ని టీజీగా మార్చింది. తెలంగాణ తల్లి విగ్రహం నుంచి బతుకమ్మను తీసివేసింది. కానీ, పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో విఫలమైంది. తెలంగాణ ఉద్యమంలో లేని రేవంత్రెడ్డి తెలంగాణ ఉద్యమ ఆనవాళ్లను చెరిపివేసే కుటిలయత్నం చేస్తున్నారు. ఈ విషయంలో కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీలు దొందూ దొందే అని చెప్పవచ్చు.కేంద్రంలో పేర్ల మార్పును వ్యతిరేకిస్తూనే తాము అధికారంలో ఉన్న రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అదే విధానాన్ని అమలు చేస్తున్నది. తెలంగాణలో రైతుబంధు పేరును రైతు భరోసాగా, ధరణిని భూ భారతిగా, ప్రగతి భవన్ను ప్రజా భవన్గా, టీఎస్ని టీజీగా మార్చింది. తెలంగాణ తల్లి విగ్రహం నుంచి బతుకమ్మను తీసివేసింది. కానీ, పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో విఫలమైంది.

## ఆలయాల దోపిడీకి పోలీసుల నిర్లక్ష్యమే కారణమా?

**బోధన్ డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం మంగల్పహాడ్ గ్రామశివారులోని మల్లెపహాడ్ హనుమాన్ ఆలయంలో



దొంగలు రెచ్చిపోయారు. పంచలోహాలతో తయారైన సీతారామ సహిత లక్ష్మణ%-%ఆంజనేయ స్వామి ఉత్సవ మూర్తులను గుర్తు తెలియని దుండగులు చోరీ చేశారు. సుమారు నాలపై వేల రూపాయలు విలువైన విగ్రహాలు అపహరణకు గురైనట్లు సమాచారం. ఆలయంలో భద్రతా ఏర్పాట్లు లేకపోవడం, గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగినప్పటికీ పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ దోపిడీకి అవకాశం కలిగిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఆలయ పూజారి నవీన్ తో పాటు గ్రామస్తులు ఫిర్యాదు చేసిన అనంతరం పోలీసులు కేసు నమోదు చేసుకున్నప్పటికీ, ఇప్పటివరకు నిందితుల ఆచూకీ లభించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పల్లె ప్రాంతాల్లోని ఆలయాల భద్రతపై పోలీసు శాఖ పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నదని, రాత్రి గస్తీని పటిష్టంగా నిర్వహించడంలో విఫలమవుతున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. కోట్ల విలువైన దేవాలయ సంపదకు రక్షణ కల్పించడంలో పోలీసులు ఎందుకు విఫలమవుతున్నారనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆలయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, రాత్రి గస్తీని పెంచడం, నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## నిధులు వస్తేనే గ్రామాల్లో అభివృద్ధి పనులు

– కొత్త సర్పంచ్లకు కత్తి మీద సామె

– నేడే భాద్యతల స్వీకరణ

**మోర్తాడ్ డిసెంబర్ 21(ప్రజా జ్యోతి)** ఎన్నో హామీలు ఇచ్చి తాయిలాలు పంచి గెలిచిన కొత్త సర్పంచ్ లకు పదవి కత్తి మీద సామె. ఫలితాలు వచ్చి నాలుగు రోజులు గడుస్తున్నా అధికారికంగా నేడు భాద్యతలు చేపట్టానున్నారు. గ్రామాల్లో అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాలను చేపడుతున్నారు. చాలావరకు అన్ని గ్రామాల్లోనూ ఉదయం పదిగంటల ప్రాంతంలో ప్రమాణస్వీకారం అధికారులు ఏర్పాటు చేశారు.

# బోధన్లో అర్ధరాత్రి దొంగల బీభత్సం

– బంగారు దుకాణాల్లో భారీ చోరీ: లక్షల్లో నష్టం













**బోధన్ డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు మరోసారి రెచ్చిపోయారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఉన్న బంగారు దుకాణాలను లక్ష్యంగా చేసుకున్న దొంగలు, షట్టర్లను పగలగొట్టి భారీ చోరీకి పాల్పడ్డారు.ఈ ఘటనలో సుమారు 34 తులాల బంగారం, 14 తులాల వెండి ఆభరణాలు, 2 కిలోల వెండి బిస్కెట్లు, అలాగే లక్ష రూపాయల నగదు దొంగలు ఎత్తుకెళ్లినట్లు సమాచారం. ఈ దొంగతనంతో లక్షల్లో నష్టం వాటిల్లిందని దుకాణ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలనలు చేపట్టారు. పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీటీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తూ, దొంగల ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. అయితే, పట్టణంలో వరుసగా దొంగతనాలు జరుగుతుండటంతో పోలీసుల నిఘాపై ప్రజల్లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నేరాల నియంత్రణలో పోలీసులు విఫలమవుతున్నారని, రాత్రి గస్తీని మరింత పటిష్టంగా నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనతో బోధన్ పట్టణ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. దొంగలను వెంటనే పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు పోలీసులను కోరుతున్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన కొంగోడు సర్పంచ్

– రాజిరెడ్డి సమక్షంలో కండువా కప్పుకున్న దుబ్బ గల్ల స్వామి





**కొల్చారం (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 21:** నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సమక్షంలో ఇటీవలే పంచాయతీ ఎన్నికలలో గెలిచిన కొంగోడు సర్పంచ్ దుబ్బగల స్వామి వార్డు సభ్యులతో కలిసి పార్టీ కండువా కప్పుకున్నారు. ఆదివారం మండల పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో తరలి వెళ్లగా ఇంచార్జి రాజిరెడ్డి సర్పంచ్ దుబ్బగల్ల స్వామి కి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.రానున్న ఎన్నికలలో మరింత కృషి చేసి అత్యధిక స్థానాలు ఛేజిక్కించుకోవాలని రాజిరెడ్డి పార్టీ శ్రేణులకు సూచించినట్టు తెలిపారు. వార్డ్ సభ్యులు మల్లేష్ ,సురేష్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సామెల్, కుమార్ గౌడ్, దుర్గా గౌడ్, గంపల లక్ష్మయ్య ,సాలే లక్ష్మయ్య, మల్లేశం, గుర్రాల గోపాల్, మహేష్ తరలి రాగా ఈ కార్యక్రమంలో కొల్చారం సర్పంచ్ దేవన్న గారి శేఖర్, పోతిరెడ్డి పల్లి సర్పంచ్ వజ్జెల చంద్ర శేఖర్ రెడ్డి,అంసాని పల్లి మాజీ సర్పంచ్ మన్నే శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ రాము, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# మొఘల్‌లను ఎదిరించిన వీరుడు శివాజీ

– విగ్రహ దాత ప్రవీణ్ కుమార్ – ఎనగండ్లలో ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణానికి భూమిపూజ





**కొల్చారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 21:** గెరిల్లా యుద్ధతంత్రంలో ప్రసిద్ధి చెంది మొఘలులను సమర్థవంతంగా ఎదుర్కొన్న యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని విగ్రహ దాత వడ్ల ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామంలో శివాజీ విగ్రహ నిర్మాణానికి పురోహితులు ప్రసన్న కుమార్ వేదమంత్రముల మధ్య భూమిపూజ జరిగింది. ఈ సందర్భంగా విగ్రహ దాత వడ్ల ప్రవీణ్ కుమార్(అయ్యప్ప ఎంటర్ప్రైజెస్)మాట్లాడుతూఛత్రపతి శివాజీ మహారాజ్ (1630–1680) గొప్ప మరాఠా యోధుడు, వ్యూహకర్త మరియు మరాఠా సామ్రాజ్య స్థాపకుడు, బీజాపూర్ సుల్తానేట్ను ఎదిరించి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించారుబీ ఆయనధైర్యం, సైనిక నైపుణ్యం, లౌకిక పాలన, మత సహనం మరియు బలమైన ప్రభుత్వ వ్యవస్థకు ప్రసిద్ధి చెందారు, 1674లో రాయగఢ్ ఛత్రపతిగా పట్టాభిషేకం చేసుకున్నారు. తల్లిదండ్రులు తల్లి జిజాబాయి, తండ్రి షాజీ భోంస్లే లకు1630 లో ఫిబ్రవరి 19న శివనేరి కోటలో జన్మించారు.విద్యాభ్యాసం: తల్లి జిజాబాయి, సంరక్షకుడు దాదోజీ కొండేయో పర్యవేక్షణలో శిక్షణ పొంది, రామాయణ, మహాభారతాల నుండి స్ఫూర్తి పొందారు, యుద్ధ విద్యలు నేర్చుకున్నారు. బీజాపూర్ సుల్తానేట్ నుండి స్వతంత్ర మరాఠా రాజ్యాన్ని స్థాపించారు. 1674లో రాయగఢ్ కోటలో పట్టాభిషేకం జరిగింది. మత సహనం, మహిళల పట్ల గౌరవం, బలమైన ప్రభుత్వ వ్యవస్థను స్థాపించారు. ఏప్రిల్ 3, 1680న రాయగఢ్ కోటలో తీవ్ర జ్వరంతో మరణించారు. శివాజీ మహారాజ్ ధైర్యం, దార్శనికత, నాయకత్వ లక్షణాలకు నిదర్శనంగా నిలిచారు, మరాఠా సామ్రాజ్యాన్ని విస్తరించారని ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ,కె ప్రజాపతి , కె శ్రీధర్ గౌడ్ ,జి నాగశైలం , కె సంతోష్ కుమార్ , వి మహేష్ యాదవ్ తో పాటు గ్రామ పెద్దలు, యువకులు ,ప్రజలు పాల్గొని భూమిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులు
# హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే పిర్యాదులు స్వీకరణ

– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 21 :** సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారాలు, విపత్తులను ఎదుర్కొనే విషయంలో మాక్ ఎక్సర్ సైజ్ నిర్వహణ ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమై ఉన్నందు వల్ల హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే ఫిర్యాదులు స్వీకరించబడుతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఒక ఆదివారం ప్రకటనలో తెలిపారు.ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

# తుపాన్ స్కూటీ డి కొని వ్యక్తికి గాయాలు



**కొల్చారం (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 21 :** ప్రమాద వశాత్తు టాటా తుపాన్ స్కూటీని డికొని ఒకరికి తీవ్ర గాయలైన సంఘటన మండల కేంద్రం కొల్చారం లో ఆదివారం చోటు చేసుకుంది. వివరాలోకి వెళితే అంసాని పల్లి గ్రామానికి చెందిన కంచర్ల రమేష్ తన భార్య ను స్కూటీ పై తీసుకోని వచ్చి కొల్చారం బస్టాండ్ వద్ద దింపేసి అంసాని పల్లి వైపు వెళ్తున్న క్రమంలో మెదక్ నుండి హైదరాబాద్ వైపు అయ్యప్ప స్వాములతో అతివేగంగా వెళ్తున్న టాటా తుపాన్ స్కూటీ ని బలంగా డికోట్టగా కింద పడిన రమేష్ ఎడమ కాలు విరిగింది. వెంటనే 108 లో మెదక్ ఆసుపత్రి కి తరలించారు. ఈ మెరకు ఎస్సై అహ్మద్ మోహినోద్దీన్, ఎ ఎస్సై లక్ష్మి రెడ్డి లు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


– ఉపాధ్యాయులతో విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం




**రాయపోల్ ,డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):-** రాయపోల్ మండలం రాంసాగర్ ప్రభుత్వ పాఠశాల లోపూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి నిర్వహించిన స్నేహ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ సత్యనారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఆదివారం అత్యంత ఉత్సాహంగా, రంగురంగుల అలంకరణలు, పుష్పమాలలు, బ్యానర్లు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పాత జ్ఞాపకాలను నెమరేసుకుంటూ ఉపాధ్యాయులు,విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోవడం హృదయాన్ని హత్తుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ పలువురు వక్తలు ప్రసంగించారు. విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయుల పాత్ర అనిర్వచనీయమని, వారి మార్గదర్శకత్వమే తమ విజయాలకు పునాది అని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. పాత తరగతి రోజుల జ్ఞాపకాలను గుర్తు చేస్తూ విద్యార్థులు పంచుకున్న అనుభవాలు అందరినీ భావోద్వేగానికి గురి చేశాయి. విద్యాభివృద్ధి, పాఠశాల సౌకర్యాల మెరుగుదలపై చర్చించి భవిష్యత్తులో సహకారం అందించాలని నిర్ణయించారు. ఈ స్నేహ సమ్మేళనం ద్వారా తరతరాల మధ్య అనుబంధం మరింత బలపడిందని నిర్వాహకులు తెలిపారు. చివరగా సమూహ ఫోటోతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, నాగేందర్, సత్యనారాయణ, రాజయ్య, మధుసూదన్ రెడ్డి, లక్ష్మణ్, షహీన్ బేగం పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో బాధ్యతలు
# చేపట్టనున్న సర్పంచులు వార్డు సభ్యులు

– సర్పంచుల ప్రమాణ స్వీకారానికి రంగం సిద్ధం చేసిన అధికారులు





**మనోహరాబాద్, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి)** స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ లు సోమవారం జరిగే ప్రమాణ స్వీకారానికి గ్రామ పంచాయతీల ముందు టెంట్లు వేసి ప్రమాణ స్వీకారానికి విచ్చేస్తున్న అధికారులకు స్వాగతం పలకడానికి అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామని గ్రామాల సర్పంచులు వార్డు సభ్యులు తెలిపారు. అధికారులు సర్పంచులు గెలుపొందిన వారికి ప్రమాణస్వీకారం కోసం కావలసిన విధంగా సర్పంచులకు తెలిపినట్లు. అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామ ప్రజల మధ్య గ్రామపంచాయతీ ముందర నిష్పాశకంగా ప్రమాణ స్వీకారం ఏర్పాట్లు చేస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

# భళా బాల రచయిత

– బాల చెలిమి బహుమతి అందుకున్న విశ్వతేజ



**చిన్నకోడూరు,డిసెంబర్21,(ప్రజా జ్యోతి)** బాలల కథల పోటీలలో భాగంగా బాలచెలిమి హైదరాబాద్ పత్రిక నిర్వహించిన పోటీలలో అనంతసాగర్ పాఠశాల విద్యార్థి విశ్వతేజ జాతీయ స్థాయి బహుమతిని గెలుచుకున్నాడు. హైదరాబాదులోని బాలచెలిమి కార్యాలయంలో నిర్వహించిన బహుమతుల ప్రధాన కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు డాక్టర్ రియాజ్ చేతులమీదుగా నగదు బహుమతి ప్రశంసా పత్రం తో పాటు పుస్తకాలను అందుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి తెలిపారు. బాల రచయితగా అవార్డు పొందిన విశ్వతేజను పలు సాహితీవేత్తలతో పాటు గ్రామస్తుల అభినందించారు. కార్యక్రమంలో బాల చెలిమి సంపాదకులు మణికొండ వేద కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ కార్యదర్శి డాక్టర్ రావి శారద, ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు విభాగం అధ్యక్షులు డాక్టర్ రఘు, బాల సాహితీవేత్తలు బైతి దుర్గయ్య, గరిపెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఉమ్మడి జిల్లా జట్ల ఎంపిక



**మిరుదొడ్డి, డిసెంబర్ 21, ( ప్రజా జ్యోతి ) :** మెదక్ జిల్లా బాల్%–%బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 28 (ఆదివారం) ఉమ్మడి మెదక్ జిల్లా జూనియర్ (అండర్%–%19) బాల్%–%బ్యాడ్మింటన్ జట్ల ఎంపిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొట్టం భైరయ్య, సెక్రటరీ పీవీ. రమణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎంపికకు హాజరయ్యే క్రీడాకారులు తప్పనిసరిగా ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందినవారై ఉండాలని, 02%–01–%2006 తర్వాత జన్మించి ఉండాలని వారు స్పష్టం చేశారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతితో పాటు మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని సాయంత్రం 3 గంటలకు రామచంద్రపురంలోని ఓల్డ్ ఎం.ఐ.జి గ్రౌండ్‌లో రిపోర్ట్ కావాలని సూచించారు. ఎంపికైన జూనియర్ జట్లు జనవరి 10, 11 తేదీలలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి జూనియర్ బాల్%–%బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటాయని తెలిపారు.

# రాజీమార్గంతో కేసుల పరిష్కారం

– జిల్లా జడ్జి సాయి రమాదేవి




**సిద్దిపేట , డిసెంబర్ 21, (ప్రజాజ్యోతి) :** సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, పరిష్కరించదగిన కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని జిల్లా జడ్జి సాయి రమాదేవి తెలిపారు.ఆదివారం సిద్దిపేట జిల్లా కోర్టులో జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ తగాదాలు, చెక్ బౌన్స్, ప్రమాద బీమా, బ్యాంకు రుణాలకు సంబంధించిన కేసులు తదితరాలను రాజీ ద్వారా పరిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా జడ్జి సాయి రమాదేవి, జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, ఇతర జడ్జీలు, న్యాయవాదులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ, ఈ సంవత్సరం నిర్వహించిన చివరి లోక్ అదాలత్ ఇదేనని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రస్తుతం 14,583 కేసులు పెండింగ్‌లో ఉండగా, వాటిలో 1,557 కేసులను లోక్ అదాలత్‌కు అనువైనవిగా గుర్తించి, 828 కేసులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. నష్టపరిహారం త్వరగా పొందేందుకు మరియు కేసులు సులభంగా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ ఉత్తమ వేదిక అని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. అంతకుముందు, దివంగత మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు జయంతిని పురస్కరించుకొని పీవీ నరసింహారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా జడ్జి ప్రారంభించి, రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు.

# స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన దోస్తులు



**సిద్దిపేట రూరల్ ,డిసెంబర్ 21,( ప్రజా జ్యోతి):** నారాయణరావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో1998%–%99 విద్యా సంవత్సరంలో ఎస్ ఎస్ సి చదివిన గీకురి అశోక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం పట్లఅదే బ్యాచ్‌కు చెందిన తోటి విద్యార్థినీ, విద్యార్థులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అశోక్ కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో తోటి విద్యార్థులు తలా కొంత ఆర్థిక సహాయం సేకరించి,అశోక్ ఇద్దరు కుమార్తెల పేరిట పోస్టాఫీసులోఒక్కొక్కరికి 50,500 రూపాయల చొప్పున,మొత్తం ఒక లక్ష ఒక వేల ఐదు వందల యాభై రూపాయలు డిపాజిట్ చేశారు.ఈ డిపాజిట్లకు సంబంధించిన పోస్టాఫీసు బాండ్లను ఆదివారం అశోక్ భార్యకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ సి 1998%–%99 బ్యాచ్‌కు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని అశోక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**మిరుదొడ్డి, డిసెంబర్ 21, (ప్రజా జ్యోతి ) :** గురుకులాల్లో 2026– 27 విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి అంతర్జాలం ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని అల్వాల–పెద్ద చెప్యాల కూడలిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపల్ రఘునందన్ రావు తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ నెల 11 నుంచి 2026 జనవరి 21వ తేదీ వరకు దరఖాస్తులకు గడువు ఉందని తెలిపారు. ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపికైన విద్యార్థులకు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వరకు ఉచిత భోజన వసతితో నాణ్యమైన విద్య అందిస్తామన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ విజేతలకు ఘన అభినందనలు

**బోయిన్‌పల్లి, డిసెంబర్ 21.(ప్రజాజ్యోతి) :** ఈ నెల 5వ తేదీ నుంచి 15వ తేదీ వరకు విశాఖపట్నంలో నిర్వహించిన 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ (7-20 ఏజ్ గ్రూప్) పోటీల్లో కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన 38 మంది విద్యార్థినీ, విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి 19 బంగారు,10 రజత, 9 కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆదివారం జింఖానా గ్రౌండ్‌లో విజేతలను కలిసి ఘనంగా అభినందించారు. విద్యార్థులు కంటోన్మెంట్ నియోజకవర్గానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకువచ్చారని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి నియోజకవర్గానికి, రాష్ట్రానికి మరింత కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే ఈ ఘన విజయానికి నిరంతరం విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ వెన్నంటి నిలిచిన కోచ్ అనూప్ కుమార్ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. స్కేటింగ్ ప్రాక్టీస్‌కు అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం తన వంతు కృషి చేస్తానని, ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే శ్రీగణేష్ హామీ ఇచ్చారు.





# అగ్గనూరు సర్పంచ్ మంజుల భీమప్పకు ఘన సన్మానం





**యాలాల్ డిసెంబర్ 21 ప్రజా జ్యోతి :** యాలాల మండల పరిధి లోని అగ్గనూర్ నూతన సర్పంచిగా ఎన్నికైన ఎన్నికైన మంజుల భీమప్పను ఆదివారం గ్రామానికి చెందిన బ్యాట్మింటల్ టీం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్యాట్మింటల్ టీం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సర్పంచ్‌గా ఎన్నికైన మంజుల భీమప్పను కోరారు. దీంతో స్పందించిన మంజుల భీమప్ప మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలు అన్ని అంచలంచెలుగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ముఖ్యంగా గ్రామంలో మూడు సమస్యలు నెలకొన్నాయని వాటిలో గ్రౌండ్, గ్రంథాలయం, పోస్ట్ ఆఫీస్ లో అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. యువకులు నాపై ఎంతో నమ్మకం ఉంచి గెలిపించినందుకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ బ్యాట్మెంటల్ టీం తదితరులు పాల్గొన్నారు.

# నేడు క్రైస్తవులకు ప్రభుత్వ విందు

## - వెల్లడించిన తాహసిల్దార్ తారా సింగ్

**తాండూరు డిసెంబర్ 21 ప్రజా జ్యోతి :** ఈనెల 25న జరుపుకునే క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం అధికారికంగా క్రైస్తవులకు విందు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తాండూరు తాహసిల్దార్ తారా సింగ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 22 సోమవారం రోజు తాండూరు పట్టణం మెట్రో పంక్షన్ హాల్ నందు తాండూర్ నియోజకవర్గం లోని క్రైస్తవ కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా సామూహిక విందు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరు కానున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ఇట్టి విందు కార్యక్రమానికి తాండూరు పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు చెందిన క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఇన్నోవా హైక్రాస్ సేఫ్టీ స్పాట్‌లైట్ : దాని 5-స్టార్ భారత్ ఎన్ సిఏపి రేటింగ్



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి):** టయోటా ఇన్నోవా హైక్రాస్ భారత్ ఎన్‌సిఏపి ప్రోటోకాల్ కింద 5-స్టార్ సేఫ్టీ రేటింగ్‌ను పొందడం ద్వారా భద్రతలో కొత్త మైలురాయిని నెలకొల్పింది. వయోజన ఆక్యుపెంట్ ప్రొటెక్షన్ చైల్డ్ ఆక్యుపెంట్ ప్రొటెక్షన్‌లో 5-స్టార్ స్కోర్‌ను సాధించిన ఇది భారతీయ కుటుంబాలకు అత్యంత సురక్షితమైన ఎంపివిలలో ఒకటి. భద్రత పట్ల టయోటా యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తూ, హైక్రాస్ టయోటా సేఫ్టీ సెన్స్‌తో ఆధారపడింది, ఇందులో ప్రీ-కొలిషన్ సిస్టమ్, డైనమిక్ రాడార్ క్రూయిజ్ కంట్రోల్, లేన్ ట్రేస్ అసిస్ట్, బ్లైండ్ స్పాట్ మానిటర్, రియర్ క్రాస్ ట్రాఫిక్ అలర్ట్ ఆటో హై బీమ్ వంటి సాంకేతికతలు ఉన్నాయి. కలిసి, అవి డ్రైవర్లు మరియు ప్రయాణీకులు ఇద్దరికీ తెలివైన కవచంగా పనిచేస్తాయి. కుటుంబ చలనశీలతను పునర్నిర్వచించడం. దాని ప్రధాన భాగంలో, టయోటా ఇన్నోవా హైక్రాస్ రక్షించడానికి నిర్మించబడింది. కానీ హైక్రాస్ భద్రతకు మించి ఉంటుంది ఇది ఆధునిక కుటుంబాలకు సౌకర్యం మరియు సౌలభ్యాన్ని పునర్నిర్వచిస్తుంది. లోపల, క్యాబిన్ స్థలం, లగ్జరీ వశ్యతను మిళితం చేస్తుంది, ప్రతి డ్రైవ్‌ను సురక్షితంగా ఉన్నంత ఆనందదాయకంగా ఉండేలా రూపొందించబడింది. హైబ్రిడ్ వ్యవస్థ నిశ్శబ్ద క్యాబిన్‌కు మరింత అనుబంధంగా ఉంటుంది, తద్వారా మొత్తం అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. క్విల్టెడ్ లెదర్ అపోల్స్టరీ, సాఫ్ట్-టచ్ సర్ఫేస్‌లు, మూడ్ లైటింగ్ పనోరమిక్ సన్‌రూఫ్ ప్రీమియం వాతావరణాన్ని సృష్టిస్తాయి. లాంగ్ స్లైడ్ ఫంక్షన్‌తో పవర్డ్ ఒట్టోమన్ సీట్లు, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లుఆ మల్టీ-జోన్ ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ వంటి సెగ్మెంట్-ఫస్ట్ ఫీచర్లు సాటిలేని సౌకర్యాన్ని అందిస్తాయి, అయితే మూడవ వరుసలో ఫ్లాట్-ఫోల్డింగ్ సీట్లు బహుముఖ ప్రయోజనాన్ని జోడిస్తాయి. పనితీరు సమానంగా ఆకట్టుకుంటుంది. 5వ తరం సెల్ఫ్-చార్జింగ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ సిస్టమ్‌తో జతచేయబడిన 2.0-లీటర్ టిఎన్జిఎ పెట్రోల్ ఇంజిన్ శక్తివంతమైన కానీ సమర్థవంతమైన డ్రైవ్‌ను అందిస్తుంది. కలిసి, అవి 183.7 హెచ్‌పి వరకు ఉత్పత్తి చేస్తాయి, అదే సమయంలో 22.16 కేఎంపిఎల్ యొక్క అత్యుత్తమ-తరగతి ఇంధన సామర్థ్యాన్ని అందిస్తాయి. నియంత్రణలో ఉంటాయి. బాహ్య స్టైలింగ్ టయోటా యొక్క గ్లోబల్ ఎస్‌యువిడిఎన్‌ఏని ప్రతిబింబిస్తుంది, బోల్డ్ ట్రాపెజోయిడల్ గ్రిల్, డిఆర్ఎల్ డెల్టా ట్రై-ఐ ఎల్ఈడి హెడ్‌ల్యాంప్‌లు, వైడ్ షోల్డర్ లైన్లు, ఆర్ 18 అల్లాయ్ వీల్స్ మరియు హైక్రాస్‌కు కమాండింగ్ ఇంకా ఆధునిక ఉనికిని అందించే చెక్కబడిన టెయిల్‌గేట్‌తో. మనశ్శాంతి యాజమాన్యానికి కూడా విస్తరించింది. టయోటా యొక్క పురాణ విశ్వసనీయత మద్దతుతో, హైక్రాస్ 3-సంవత్సరాలు/100,000 కిమీ వారంటీ (5 సంవత్సరాలు/220,000 కిమీ వరకు పొడిగించబడుతుంది) హైబ్రిడ్ బ్యాటరీపై 8 సంవత్సరాల/160,000 కి.మీ వారంటీ, 24/7 రోడ్‌సైడ్ అసిస్టెన్స్ భారతదేశం అంతటా టయోటా యొక్క విస్తారమైన సర్వీస్ నెట్‌వర్క్‌తో పాటు. ప్రీమియం సౌకర్యం, అధునాతన కనెక్టివిటీ, అద్భుతమైన డిజైన్ దీర్ఘకాలిక విశ్వసనీయతతో, టయోటా ఇన్నోవా హైక్రాస్ కేవలం కారు కంటే ఎక్కువ. ఇది సురక్షితమైన, స్టైలిష్ స్మార్ట్ మొబిలిటీ భాగస్వామి, ఇది భారతీయ కుటుంబాల విభిన్న ప్రయాణాల కోసం ఖచ్చితంగా రూపొందించబడింది.

# శ్మశానవాటికల అభివృద్ధికి ఎంపీకి వినతి



**బోయిన్‌పల్లి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** చిన్నతోకట్టాలోని జి.ఎం. అంజయ్య స్మారక హిందూ శ్మశానవాటికతో పాటు, ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్‌లో ఉన్న హిందూ శ్మశానవాటిక సంఘం శ్మశానవాటికల అభివృద్ధికి ఎంపీ ఎల్ఏడీఎస్ నిధులు మంజూరు చేయాలని కోరుతూ జి.ఎం. అంజయ్య స్మారక హిందూ శ్మశానవాటిక కమిటీ సభ్యులు, సదా కేశవ రెడ్డితో కలిసి లోక్‌సభ సభ్యులు ఈటల రాజేందర్కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతిపాదనలో శ్మశానవాటికలలో దహన వేదికల నిర్మాణం, వాచ్‌మన్ గది, మహిళల విశ్రాంతి గది, అస్థి గదులు, అంతర్గత సిమెంట్ కాంక్రీట్ (సిసి) రహదారులు, విద్యుత్ వెలుగుల ఏర్పాటు, ల్యాండ్‌స్కేపింగ్ పనులు చేపట్టాలని వివరించారు. పరిసర ప్రాంత ప్రజలకు ఈ శ్మశానవాటికలు అత్యంత అవసరమని, అంత్యక్రియలు గౌరవప్రదంగా, సౌకర్యవంతంగా నిర్వహించేందుకు మౌలిక వసతుల కల్పన అత్యవసరమని కమిటీ సభ్యులు ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. అభివృద్ధి పనుల కోసం అవసరమైన నిధులను త్వరితగతిన మంజూరు చేయాలని కోరగా, పనులు పూర్తయితే స్థానిక ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కమిటీ విశ్వాసం వ్యక్తం చేసింది.

# క్లాట్-26 ఫలితాల్లో లీగల్ ఎడ్జ్ హైదరాబాద్ విద్యార్థుల ప్రతిభ



**హైదరాబాద్, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** క్లాట్-2026 ఫలితాల్లో లీగల్ ఎడ్జ్ హైదరాబాద్ అసాధారణ ప్రతిభను కనబరిచి తన సత్తా చాటిందని లీగల్ ఎడ్జ్ హైదరాబాద్ సెంటర్ డైరెక్టర్ సాక్షి తోమర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ తెలంగాణ స్టేట్ టాపర్ తో పాటు, 20 మందికి పైగా విద్యార్థులు నేషనల్‌లా యూనివర్సిటీలలో అద్భుతమైన ర్యాంకులు, సీట్లు సాధించినట్లు చెప్పారు. ఇక్కడ రెండేళ్ల పాటు శిక్షణ తీసుకున్న అస్మిత జోషి ఆల్ ఇండియా 16వ ర్యాంకుతో తెలంగాణ స్టేట్ టాపర్‌గా నిలిచిందని అన్నారు. అలిండియా లెవెల్ లో మిహికా అగర్వాల్ 61, శివాంగ్ 71 ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు. హైదరాబాద్ సెంటర్ ఏప్రిల్-25లో ప్రారంభమైందని, క్లాట్ 2026 అనేది తమ మొదటి ఆఫ్-లైన్ బ్యాచ్ అని తెలిపారు. ఎలాంటి కష్టతరమైన పరిస్థితులనైనా ఎదుర్కొనేలా విద్యార్థులకు శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు.

# హైదర్షాకోట్‌లోని ఎస్ఎంపి ఇంటర్నేషనల్ స్కూల్‌ల రోబోటిక్స్ ఎక్స్‌పో

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** ఈ ఎక్స్‌పోను పాఠశాల చైర్మన్ ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. చిన్న వయసు నుంచే సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి పెంచుకొని, సమస్యలకు సాంకేతిక పరిష్కారాలు వెతకాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు తమ ప్రాజెక్టులను సందర్శకులకు స్వయంగా వివరించడం ద్వారా తమ ఆత్మవిశ్వాసం పెరుగుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 5వ తరగతి విద్యార్థులు జయసూర్య మరియు నమన్ శర్మ తమ రోబో లైట్ 2.0 మోడల్‌ను ప్రదర్శిస్తూ, రోబోటిక్స్, ఆటోమేషన్ యొక్క ప్రాథమిక అంశాలను ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా వివరించారు. 8వ తరగతి విద్యార్థులు అమతుల్ హసీబ్ మరియు అఫ్షీన్ తమ గెస్ట్ కౌంటర్ ప్రాజెక్టును వివరించారు. ఈ ప్రాజెక్ట్ మాల్స్ మరియు ఇతర ప్రజా ప్రదేశాల్లో సందర్శకుల సంఖ్యను లెక్కించే స్మార్ట్ సిస్టమ్‌గా రూపొందించబడింది అని చెప్పారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ జేసుదాస్‌తో పాటు డైరెక్టర్లు శ్వేత రెడ్డి, దివ్య రెడ్డి, భవ్య రెడ్డి, వంశీ ప్రియ హాజరయ్యారు. వారు విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో కొత్త సాంకేతికతలను మరింతగా అన్వేషించాలని ప్రోత్సహించారు.

# అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్‌పల్లి, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆదివారం నియోజకవర్గం పరిధిలోని బోయిన్‌పల్లి, మడ్‌ఫోర్డ్ ప్రాంతాల్లో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన ప్రార్థించారు. అయ్యప్ప స్వామి భక్తుల సందడితో పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగాయి. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే శ్రీగణేష్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలరాజు యాదవ్, భూపతి స్వప్న, మధు, ఆంజనేయులు, లయన్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# బాలచెలిమి జాతీయ కథల పోటీ-2025

## - వైభవంగా విజేతలకు బహుమతుల ప్రదానం



**హైదరాబాద్, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** సమాజ శ్రేయస్సుకు బాలచెలిమి సంకలనాలు ఎంతగానో తోడ్పడతాయని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ రియాజ్ అన్నారు. బాలచెలిమి జాతీయ బాలల కథల పురస్కారాల-2025 కార్యక్రమం ఆదివారం హిమాయత్‌నగర్ లోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా డా.రియాజ్ హాజరై మాట్లాడుతూ బాలచెలిమి పత్రిక తెలుగుతో పాటుగా వివిధ భాషలలోకి అనువాదం చేసి, విద్యార్థులకు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. దేశ వ్యాప్తంగా బాల సాహిత్యానికి సేవలందిస్తున్న యువ కథాకారులు, రచయితలను ఘనంగా సత్కరించారు. నిపుణులైన జ్యూరీ సభ్యుల బృందం పోటీలో వచ్చిన కథలను సమగ్రంగా పరిశీలించి, మూడు విభాగాల్లోని ఉత్తమ కథల నుంచి మొత్తం 36 మంది విజేతలను ఎంపిక చేశారు. బహుమతుల కార్యక్రమ ప్రారంభోత్సవానికి గరిపల్లి అశోక్ ఆహ్వానించగా, మణికొండ వేదకుమార్ సభకు అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ కార్యదర్శి డా.రావి శారద మాట్లాడుతూ పుస్తకాలు చదవడం అలవాటైతేనే పిల్లలు ఎదుగు తారన్నారు. డా.రఘు మాట్లాడుతూ బాల చెలిమి ద్వారా వేదకుమార్ బాలసాహిత్య విప్లవాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో గజిటెడ్ హెచ్.ఎం.కొమ్మ వరవు కృష్ణమ, తడకపాల్ గ్రంథాలయ నిర్వాహకులు ప్రవీణ్ శర్మ, పైడిమర్రి గిరిజ, కూరెళ్ళ శ్రీనివాస్, ధనుంజయ, మాడభూషి లలితా దేవి, అమ్మిన శ్రీనివాస రాజు, అమరవాది నీరజ, పుప్పాల కృష్ణ మూర్తి, భీంపల్లి శ్రీకాంత్, గిరిజ, వడ్డేపల్లి వెంకటేష్, హస్మతుల్లా, బైతి దుర్గయ్య, రాజమౌళి, బాల చెలిమి కన్వీనర్ గరిపల్లె అశోక్, కో-ఆర్డినేటర్ సయ్యద్ ఖైజర్ పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడల్లో పతకాలు సాధించిన బోయినపల్లి విద్యార్థులను సన్మానిస్తున్న జంపన ప్రతాప్



**బోయినపల్లి, డిసెంబర్ 21.(ప్రజాజ్యోతి) :** హైదరాబాద్ జిల్లా స్థాయి పాఠశాల క్రీడా పోటీలు రెడ్ హిల్స్ క్రీడామైదానంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ క్రీడా పోటీల్లో బోయినపల్లి ప్రాంతానికి చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పతకాలు సాధించి ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు. రెజ్లింగ్ (కుస్తీ) విభాగంలో బోయినపల్లికి చెందిన యెర్రబల్లి చరిత్ మొదటి స్థానం సాధించి బంగారు పతకం కైవసం చేసుకున్నారు. అదే విధంగా స్కిప్పింగ్ విభాగంలో రెండవ స్థానం సాధించి మరోసారి తన ప్రతిభను చాటుకున్నారు. ఇక మరో క్రీడాకారుడు పోడేలా దేనియల్ రెజ్లింగ్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించి రజత పతకం గెలుచుకున్నారు. ఈ సందర్భంగా బోయినపల్లి ప్లే గ్రౌండ్‌లో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి జంపన ప్రతాప్ (కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మెన్) ముఖ్య అతిథిగా హాజరై, ఆదివారం విజేతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడల్లో విద్యార్థులు మరింతగా రాణించాలని, ఇలాంటి విజయాలు భవిష్యత్‌లో రాష్ట్ర, జాతీయ స్థాయికి దారి తీస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి బాబా యాదవ్ (కుస్తీ కోచ్), వాసు గౌడ్, వెంకటేష్ గౌడ్, యాదగిరి, హరి, సతీష్, కరణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి లో పోలీసుల నాకా బంది... 16వాహనాలు సీజ్






**శామీర్ పేట్, డిసెంబర్ 21, (ప్రజాజ్యోతి) :** జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుర్కపల్లిలో శనివారం రాత్రి పోలీసులు భారి బలగాలతో నాకా బంది నిర్వహించారు. రెండు గంటల పాటు నిర్వహించిన నాకా బందిలో తప్పుడు పత్రాలతో తిరుగుతున్న 16 వాహనాలను సీజ్ చేయగా.. రూ. 15,700 పెండింగ్ చలాన్లను వసూలు చేశారు. పేట్ బషీరాబాద్ లా అండ్ ఆర్డర్ ఏసీపీ బాలగంగిరెడ్డి పర్యవేక్షణలో జినోమ్ వ్యాలీ సీఐ గురువయ్య గౌడ్, శామీర్ పేట్ సీఐ శ్రీనాథ్, డీఐ రాజు ఆధ్వర్యంలో నాకాబంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ బాలగంగిరెడ్డి మాట్లాడుతూ... నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనలకు అతిక్రమించకుండా ఉండేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నాకాబంది నిర్వహించినట్లు తెలిపారు. నాకాబందిలో మొత్తం 304 వాహనాలను తనిఖీ చేసినట్టు సీఐ గురువయ్య గౌడ్ తెలిపారు. అదే విదంగా వాహనదారులకు డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించగా 3కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

# 38వ బుక్ ఫెయిర్‌ను సందర్శించిన పబ్లికేషన్స్ డివిజన్ ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్

## - పుస్తకాల ఆవశ్యకతపై ఉద్ఘాటన





**శేరిలింగంపల్లి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన పబ్లికేషన్స్ డివిజన్ (పబ్లికేషన్ డివిజన్) ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్ (పిడిజి) భూపేంద్ర కైంతోలా ఈరోజు ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న 38వ నేషనల్ హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా కైంతోలా పబ్లికేషన్స్ డివిజన్ ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలించారు. ఇతర స్టార్స్ వివిధ పుస్తకాలను ఆయన ఆసక్తిగా తిలకించారు. అనంతరం పుస్తక ప్రియులు, విద్యార్థులు, ఇతర స్టాల్ నిర్వాహకులతో ముచ్చటించి, ఈ ఏడాది పుస్తక ప్రదర్శనపై వారి స్పందనను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కైంతోలా మాట్లాడుతూ...పుస్తక ప్రదర్శనకు వచ్చిన సందర్శకుల ఉత్సాహాన్ని చూసి హర్షం వ్యక్తం చేశారు. ముద్రిత పుస్తకాలకు ఉన్న ఆదరణ ఏమాత్రం తగ్గలేదనడానికి ఇదే నిదర్శనమని ఆయన అన్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న ఈ 38వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ డిసెంబర్ 29, 2025 వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుంది. పుస్తక ప్రియులందరూ పబ్లికేషన్స్ డివిజన్ స్టాల్‌ను సందర్శించి తమకు నచ్చిన పుస్తకాలను కొనుగోలు చేయవచ్చు.

# గంగపుత్ర సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**బోయిన్ పల్లి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆదివారం పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మారేడ్‌పల్లి గంగపుత్ర సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే, సంఘ అభ్యున్నతికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గాంధీనగర్ డబుల్ బెడ్‌రూం సము దాయ నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపిన ఆయన, డబుల్ బెడ్‌రూం సముదాయాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం సభ్యులు అశోక్, కనకయ్యతో పాటు డబుల్ బెడ్‌రూం సముదాయ కమిటీ సభ్యులు ప్రవీణ్, పవన్, శేఖర్, రమేష్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్





**బోయిన్‌పల్లి, డిసెంబర్ 21.(ప్రజా జ్యోతి) :** ఓల్డ్ బోయిన్ పల్లి 119వ డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆదివారం ఆలయ కమిటీ సభ్యుల పిలుపు మేరకు అస్మత్‌పేట్ శివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ఆలయంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని సంబంధిత కమిటీ సభ్యులకు సూచించారు. భక్తులకు సౌకర్యాలు కల్పించే దిశగా పనులు నాణ్యతతో పూర్తిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సూరి, మధు, రాకేష్, నాగరాజు, మహిళా సభ్యురాలు పద్మ తో పాటు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి నూతన డీసీపీకి ఘన సన్మానం

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ప్రజా జ్యోతి, డిసెంబర్ 21: పెద్దపల్లి జిల్లాకు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) ని స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి తిరుపతి, కీర్తి రాజేష్, బుర్ర తిరుపతి గౌడ్, ఈదునూరి మల్లేష్‌లు డీసీపీ ని శాలువాతో సత్కరించి శు



భాకాంక్షలు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజలకు భద్రతా భావం కలిగేలా సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలని వారు ఆకాంక్షించారు. ముఖ్యంగా సామాన్య ప్రజల సమస్యలపై సానుకూల దృక్పథంతో స్పందిస్తూ న్యాయసమ్మతంగా విధులు నిర్వర్తించాలని కోరారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, ప్రజల సహకారంతోనే శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయగలమని పేర్కొన్నారు. నేర నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, మహిళలు%--%పిల్లల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ జిల్లాను ప్రశాంతంగా ఉంచేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అభిమాని వర్గాలు పాల్గొన్నారు.

## గడువులోపు సమర్పించకపోతే వేటే : ఎంపీడీఓ

జమ్మికుంట, డిసెంబర్21 ( ప్రజాజ్యోతి ): పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు ఖర్చు లెక్కలను అప్పచెప్పకుంటే అనర్హత వేటు తప్పదని ఇల్లందకుంట



ఎంపీడీఓ రాజేశ్వరరావు తెలిపారు. ఎన్నికల నిబంధన ప్రకారం సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేసిన అభ్యర్థులు... వారికి గుర్తులు కేటాయించిన రోజునుంచి ఫలితాలు వెలువడే వరకు ఖర్చు చేసిన లెక్కలు 45 రోజుల్లోగా సమర్పించాలన్నారు. పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 23 ప్రకారం వేటు పడుతుందన్నారు.

## రాచర్ల గొల్లపల్లి సర్పంచ్ ఉపసర్పంచ్ పద్మశాలి సంగం ఘన సన్మానం

ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 21( ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్ల పెల్లికి చెందిన పద్మ శాలి సంఘం నూతనంగా ఎన్నికైన సర్పంచి కొండ



రమేష్ గౌడ్, కు మరియు ఉప సర్పంచ్ మణమ్మకు ఘన సన్మానాన్ని నిర్వహించి అభినందన తెలియజేశారు .మార్కండేయ దేవాలయంలో నిర్వహించిన సంఘ పెద్దలు బేతి ఎల్లయ్య ,డాక్టర్ మల్లేశం, రవి ,భాస్కర్, మనోహర్ ,గంగాధర్ ,మోహన్ ,పాశం దేవా రెడ్డి, డాక్టర్ ఆంజనేయులు, జబ్బార్, అందే బాలయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీమార్గం ద్వారానే సత్వరన్యాయం


వేములవాడ డిసెంబర్, 21: ప్రజాజ్యోతి. వేములవాడ పట్టణం లో ఈరోజు వేములవాడ బాల్ నగర్ సివిల్ కోర్ట్ లో లోక్ దాలత్ జరిగింది. సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ రాజీమార్గము ద్వారానే సత్వర న్యాయం లభిస్తుంది అన్నారు. ఇ సందర్భంగా అయన




మాట్లాడుతు రాజీ పడేవిలున్న కేసులును లోక్ ఆదాలత్ లో పరిష్కరించూ కోవాలి చూసించారు ఇట్టి కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి, నాయవాదులు, కక్షిదారులు పాలుగోన్నారు.

## లోక్ అదాలత్ లో 711కేసులు పరిష్కారం.

వేములవాడ, డిసెంబర్, 21:ప్రజాజ్యోతి వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో లోక్ అదాలత్ కార్యక్రమం లో 711కేసులు పరిష్కారం అయినాయి సెప్టెంబర్ 15నుండి డిసెంబర్ 21వరకు నిర్వహించిన లోక్ అదాలత్ నందు 707క్రిమినల్


COURT OF THE JUNIOR CIVIL JUDGE-CUM-JU
MAGISTRATE OF F.C. AT VEMULAWADA

LOK ADALATH FROM: 15.09.2025 TO 21.12.2025

CRIMINAL SIDE

| Nature of Case | No. of cases | Am |
|---|---|---|
| L.A. | 78 | |
| Admission | 115 | 6,4 |
| DRUNK & DRIVE | 513 | 11,0 |
| L.A. | 1 | |
| TOTAL: | 707 | 17,4 |

CIVIL SIDE

| Nature of Case | No. of cases | Am |
|---|---|---|
| TITLE | 1 | |
| L.A. | 3 | 5,6 |
| TOTAL: | 04 | 5,6 |

కేసులునుపరిష్కరించారు. 17.43లక్షలు రూపాయలుజరిమానా విందించారు. 4సివిల్ కేసులు 5.56 లక్షలు రూపాయలు జరిమానా విధించినట్లు కోర్టు వర్గాలు తెలిపాయి,513డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో నిందితులకు 11లక్షలు జరిమానావిధించారు.

# ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**- పల్లిమక్త లో అంబేద్కర్ భవనాన్ని ప్రారంభించిన విప్**

కోనరావుపేట: డిసెంబర్.21(ప్రజా జ్యోతి) ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..ఆదివారం కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో అంబేద్కర్ భవనాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ భావన ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు..అంబేద్కర్ ఆలోచన విధానం ముందుకు తీసుకోపోవాలని విప్ సూచించారు..బోధించు సమీకరించు పోరాడు అంటూ అంబేద్కర్ సమాజంలో జరుగుతున్న వాటి పై ప్రజలకు అవగాహన కల్పించారని తెలిపారు..భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రజల కోసం రాజ్యాంగం రాసారని పేర్కొన్నారు..వేములవాడ నియోజకవర్గాన్ని,కోనరావుపేట మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు.. అలాగే మల్కాపేట రిజర్వాయరు మెయిన్ కెనాల్ ద్వారా ఎల్లారెడ్డిపేట నియోజకవర్గంలో సాగు నీరు అందించడం జరిగిందని తెలిపారు..ఎడమ కాల్వ ద్వారా మారుపాక వరకు సాగునీరు పంపిణీ





చేయడం జరిగిందని,రానున్న వేసవి కాలం దృష్ట్యా ప్రాజెక్టు లో నీటిని నిల్వ చేసుకోవడం జరిగిందన్నారు..కోనరావుపేట మండల పరిధిలో నాగారం,మంగళపల్లి గ్రామాలకు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు..నూతన బ్రిడ్జిల నిర్మాణం చేపడుతామని తెలిపారు. %ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సంక్షేమం ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు..గ్రామాల్లో పేద ప్రజలకు పక్క ఇల్లు ఉండాలని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిన్న అనుష అనిల్ కుమార్ ఉప సర్పంచ్ వాసం పెల్లి శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కె జగన్ రెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ ప్రభాకర్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి లు గొట్టె రుక్మిణి బండ నరసయ్య వార్డు సభ్యులు బాలరాజు కిరణ్ గౌడ్ నరేష్ ఆనందం సమత పద్మ లక్ష్మీ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మోకనపల్లి శ్రీధర్ ఉపాధ్యక్షులు మోకనపెల్లి దేవనర్సు ప్రధాన కార్యదర్శి మోకనపెల్లి దుర్గయ్య సహాయ కార్యదర్శి మోకాపెల్లి దేవరాజు సభ్యులు పాల్గొన్నారు

## ఇందిరమ్మఇళ్లు ప్రజల గృహకల సాకారం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల కలలు సాకారం అవుతున్న రోజులు**

వేములవాడ, డిసెంబర్, 20:ప్రజాజ్యోతి, వేములవాడ పట్టణంలోని బాలనగర్లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు



శుభాకాంక్షలు తెలిపారు కొత్త ఇళ్లలో అడుగుపెడుతున్న కుటుంబాలకు నూతన వస్త్రాలు అందజేస్తూ, ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల ప్రజల జీవితాల్లో వెలుగులు పూస్తున్నాయని,ప్రతి కుటుంబం సంతోషంగా, సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం ప్రభుత్వవిప్. ఆది.

వేములవాడ, డిసెంబర్ 21: ప్రజాజ్యోతి. ఈరోజు వేములవాడ లోని రెడ్డి కాలనీ లో శాంతినగర్ ప్యారీస్ క్రికెట్ లీగ్ పోటీలను ఆదివారం ఎంమ్మెల్యే ఆది శ్రీనివాస్



ప్రారంభిమించారు, క్రీడలు ఆరోగ్యంతోపాటు మానసిక ఉల్లాసం కల్గడం వల్ల శారీరక దృఢత్వం పెరుగుతుంది అన్నారు. క్రీడలకు ప్రభుత్వం ఎల్లవేళలా ప్రోత్సహం అందిస్తుంది అని తెలిపారు. యువత క్రీడాల పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు.

# రాష్ట్రస్థాయి కుంగ్ ఫు, కరాటే పోటీలలో మెడల్స్ సాధించిన సిరిసిల్ల జిల్లా విద్యార్థులు...

సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 21(ప్రజాజ్యోతి): రాష్ట్రస్థాయి కుంగ్ ఫు, కరాటే పోటీలు వరంగల్ జిల్లా కక్షత్రీయ ఫంక్షన్ హాల్లో




బి.ఎం.ఆర్ అకాడమీ మాస్టర్ సంతోష్ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్రస్థాయి కుంగ్ ఫు, కరాటే పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి స్పార్క్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ వోడ్నాల అన్నపూరD ఆధ్వర్యంలో 10 మంది కుంగ్ ఫు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని 6 గురు విద్యార్థిని విద్యార్థులు 7 మెడల్స్ సాధించారని వోడ్నాల అన్నపూరD తెలిపారు. మెడల్స్ సాధించిన బ్లాక్ బెల్ట్ చిల్డ్రన్ వెపన్ కటా విభాగంలో కంచర్ల శ్రీనిక బంగారు పథకం, జూనియర్ బ్లాక్ బెల్ట్ కటా విభాగంలో లింగం శ్లోక బంగారు పథకం, వెపన్ కటా విభాగంలో గజ్జెల శ్వేదిక బంగారు పథకం, బ్రౌన్ బెల్ట్ ఫైట్ విభాగంలోఎల్లే ప్రణవి బంగారు పథకం, సబ్ జూనియర్ బ్రౌన్ బెల్ట్ కటా విభాగంలో కోడం చైతన్య బంగారు పథకం, కలర్ బెల్ట్ చిల్డ్రన్ కటా విభాగంలో మసరకంటి శాన్విక ద్వితీయ వెండి పథకం, ఎల్లే ప్రణవి వెండి పథకాలు సాధించారని అన్నారు. పథకాలు సాధించిన కుంగ్ ఫు విద్యార్థిని, విద్యార్థులను స్పార్క్ కుంగ్ ఫు అకాడమీ సిరిసిల్ల కోచ్ వోడ్నాల అన్నపూరD లను గ్రాండ్ మాస్టర్ ఎం.ఏ హమీద్, మాస్టర్ సయ్యద్ యాకుబ్, మాస్టర్ కోటేశ్వర్, మాస్టర్ వోడ్నాల శ్రీనివాస్ అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన మాజీ సర్పంచ్ రోడ్డ గోపాల్ పృధ్విరాజ్

మానకొండూర్ డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి) మానకొండూర్ గ్రామ మాజీ సర్పంచ్ టిఆర్ఎస్ పార్టీ నాయకుడు రొడ్డ ప్రృథ్వీరాజ్ కాంగ్రెస్ పార్టీ విధి విధానాలు నచ్చి పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితుడై ఆదివారం మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ సమక్షంలో తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ మాజీ సర్పంచి రోడ్డు ప్రృథ్వి రాజును సాదరంగా ఆహ్వానించి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రృథ్వీరాజ్ మాట్లాడుతూ గ్రామ



ప్రజల అభివృద్ధి ధ్యేయంగా, మానకొండూర్ గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజల శ్రేయస్సే నాకు ముఖ్యమని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.

## జమ్మికుంట లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు

జమ్మికుంట,డిసెంబర్21 ( ప్రజాజ్యోతి ): జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న నాయకుడు పాడి కౌశిక్ రెడ్డి అని ప్రశంసించారు. ముఖ్యంగా యువతకు ఆదర్శంగా నిలుస్తూ, సేవా కార్యక్రమాల్లో ముందుండి నడిపిస్తున్నారని పేర్కొన్నారు. సామాన్య ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరిస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, ఉన్నత



పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజ్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్ , మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారాయణ రావు, మాజీ కౌన్సిలర్లు,వార్డ్ అధ్యక్షులు,బీ ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు...



## ధర్మారంలో ఘనంగా అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం

ధర్మారం డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్): ధర్మారం మండల కేంద్రంలోని గుంత భాస్కర్ పిరమిడ్ ప్రాంగణంలో ఆదివారం రోజున అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం డిసెంబర్ 21ని పురస్కరించుకొని పిరమిడ్ స్పిరిచువాల్ సొసైటీస్ మూవ్మెంట్ (పి ఎస్ ఎస్ ఎం) మాస్టర్ గాగిరెడ్డి డిలేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సామూహిక ధ్యానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ వ్యవస్థాపకులు గుంత భాస్కర్,అభ్యాసకులు ఎలగందుల అశోక్,మామిడిశెట్టి శ్రీనివాస్, తాళ్లపల్లి సురేందర్ గౌడ్, ఉమాశంకర్,దేవి రాయలింగు, గౌడ శేఖర్, ఈగం ప్రసాద్, బీరెల్లి రాము, అమరపల్లి మల్లేశం, చిన్నబోయిన ప్రసాద్, తాళ్ల పెల్లి ముఖేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో పాత్రికేయునికి తీవ్ర గాయాలు.

**- మెడికవర్ ఆసుపత్రికి తరలింపు**

రామగిరి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి) : కమాన్‌పూర్ సీనియర్ రిపోర్టర్ బండ సాయిశంకర్ రోడ్డుప్రమాదానికి గురయ్యారు. కమన్ పూర్ మండలంలోని జూలపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు బైకులు ఢీకొన్నట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో సాయిశంకర్‌కు తీవ్ర గాయాలు కాగా స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. రోడ్డు ప్రమాదంలో సాయి శంకర్ కాలు, చెయ్యి కి తీవ్ర గాయాలుకాగ అత్యవసర చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై స్పష్టత రావాల్సి ఉండగా, ఘటనపై పోలీసులు విచారణ ప్రారంభించారు.

## రైతుల ఆర్థిక ప్రగతే లక్ష్యంగా “కిసాన్ గ్రామీణ మేళా”

కరీంనగర్ టౌన్, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి) రైతులు, మహిళా సంఘాలు గ్రామీణ ప్రజల ఆర్థిక ప్రగతిని కాంక్షిస్తూ, ‘కిసాన్ జాగరణ్’ ఆధ్వర్యంలో కరీంనగర్ వేదికగాఈ నెల 24,25,26 మూడు రోజుల పాటు నగరంలోని అంబేద్కర్



స్టేడియంలో మరోసారి భారీ ఎత్తున”కిసాన్ గ్రామీణ మేళా”ను నిర్వహిస్తున్నట్లు కిసాన్ జాగరణ్ అధ్యక్షులు పి. సుగుణాకర్ రావు తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రే య ప్రారంభిస్తారని ఆయన వెల్లడించారు. గత 2022, 2023 సంవత్సరాల్లో నిర్వహించిన ప్రదర్శనలకు తెలంగాణలోనే అత్యధిక సంఖ్యలో రైతులు హాజరైన రికార్డు ఉందని, ఈసారి అంతకు మించి వినూత్న కార్యక్రమాలతో మేళాను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని హైటెక్స్ లేదా ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగే ప్రదర్శనలకు దూరప్రాంత రైతులు వెళ్లలేకపోతున్నారని, అందుకే రైతు చెంతకే సాంకేతికతను తీసుకురావాలనే ఉద్దేశంతో కరీంనగర్‌ను వేదికగా ఎంచుకున్నట్లు తెలిపారు.. రైతులు, మహిళా సంఘాల సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలోగాంధీ చౌక్ వద్ద భారీ నిరసన

కరీంనగర్ టౌన్, డిసెంబర్ 21( ప్రజాజ్యోతి) జాతీయ ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించి, ఆ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బీజేపీ




ప్రభుత్వం కుట్ర చేస్తోందని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు కరీంనగర్‌లోని కారాDనా గడ్డ గాంధీ చౌక్ వద్ద శనివారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలిపారు.

## నేడు కొలువుదీరనున్న గ్రామ పాలకులు

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఎన్నికల హడావుడితో గ్రామాలలోని నాయకులు నిద్రలేని రాత్రులు గడుపుతూ ఓటర్లను ఆకర్షించడానికి విశ్వప్రయత్నాలు చేశారు. అభ్యర్థులు ఒకరిని మించి మరొకరు పోటీపడుతూ ప్రచార పర్వాన్నీ ముగించుకొని మూడు విడతలుగా ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. 12,702 గ్రామ పంచాయతీలకు ప్రథమపౌరుడి నియామకాలు జరిగిపోయాయి. రేపు అధికారికంగా ప్రమాణ స్వీకారాలు చేసి గ్రామపాలకులుగా కొలువుదీరనున్నారు. పోటీలో ఎంతమంది అభ్యర్థులున్నప్పటికీ చివరికి గెలుపొందేది మాత్రం ఒక్కరే. కొలువుతీరాక కక్షగట్టే ధోరణితో, స్వార్థపూరిత ఆలోచనలతో, ఖర్చుపెట్టిన డబ్బును ఎలా రాబట్టుకోవాలోనని, తమకు మద్దతివ్వనివారిపై ఏవిధంగా కక్షపూరిత చర్యలు చేపట్టాలనో గాకుండా ఆదర్శవంతమైన పాలన అందించాలి. అవినీతికి పాల్పడకుండా దాదాపు ఐదు సంవత్సరాలపాటు గ్రామాభివృద్ధికి గ్రామంలోని పలువురితో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలి. ప్రతి కార్యక్రమంలో గ్రామప్రజలను భాగస్వాములుగా చేస్తూ ఎలాంటి కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరినీ సమానంగా చూడాలి.

**పథకాలపై అవగాహన పెంచుకోవాలి**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే ప్రతి పథకంపట్ల అవగాహన పెంచుకోవాలి. ఆ పథకాలను తమగ్రామంలోని పేదలకు, ఎవరు ఏ పథకానికి అర్హులో వారికి ఆ ఫలాలను అందించేందుకు కృషి చేయాలి. గ్రామ పాలకులు గ్రామాభివృద్ధి దిశగా పయనించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. కానీ, చాలా గ్రామాలలో గెలుపొందిన అభ్యర్థులు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఫలాలు వచ్చినా ముందుగా వారి పార్టీ కార్యకర్తలకు ఎలాంటి షరతులు పెట్టకుండా అధిక ప్రాధాన్యతనిస్తూ ఇప్పించడం జరుగుతున్నది. మరీ ముఖ్యంగా గ్రామాలలో ఉచిత పథకాల విషయంలో తమవర్గానికి మద్దతు ప్రకటిస్తూ వర్గపూరిత రాజకీయాలకు తెరలేపుతుంటారు. ఇది మంచి పరిణామం కాదు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే యావత్తు దేశం అభివృద్ధి చెందుతుంది. గ్రామంలోని ప్రతి ఒక్కరు వృద్ధిలోకి వస్తేనే గ్రామంసైతం అభివృద్ధి చెందుతుంది. గ్రామాభివృద్ధి అనేది గ్రామ ప్రథమ పౌరుడిపై ఆధారపడి ఉంటుంది. కావున, గ్రామ ప్రజలందరితో నిస్వార్థంతో, నిజాయితీతో వ్యవహరించాలి. ఎలాంటి పక్షపాత ధోరణి అవలంబించకుండా అర్హులందరికీ ఆసరాగా ఉంటూ అభివృద్ధికి పాటు పడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

**పాలకుల ముందున్న ప్రజాసమస్యలు**

గత కొన్ని సంవత్సరాల నుంచి కొన్ని గ్రామాలలో నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ, ట్యాంకర్లతో నీటిని అందించడం జరిగింది. సర్పంచ్ లు సైతం ముందు జాగ్రత్తతో ప్రణాళికాయుతంగా వేసవికాలంలో మంచినీటి సమస్య లేకుండా చూసుకోవాలి. వితంతువులు, వృద్ధులు, అంగవైకల్యం కలిగినవారికి ప్రతి నెల పింఛను వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలి. ఏమైనా సాంకేతిక సమస్యలతో పేర్లు తొలగించితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించాల్సిన అవసరం ఉన్నది. రేషన్ సరుకులు సక్రమంగా అందుతున్నాయా? ప్రతి నిరుపేదకు ఉపాధిహామీ పథకంలో చోటు ఉన్నదా? రైతు బీమా, రైతుబంధు వస్తుందా? గృహాల కల్పనలో నిరుపేదలకు స్థానమున్నదా? పాఠశాలలు సక్రమంగా నడుస్తున్నాయా? ప్రభుత్వం చేపట్టే పోలియో చుక్కల నిర్వహణ, వాక్సిన్కు తోడ్పాటు అందిస్తున్నారా? ప్రతి ఒక్కరి ఇంటికి మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు ఉన్నాయా? వీటన్నింటినీ చూసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉన్నది. రైతులకు ప్రాధాన్యమిచ్చి ప్రతి రైతుకు పంట లోన్లు, పంట నష్టపరిహారం అందేలా చూసుకోవాలి. వంద శాతం అక్షరాస్యత, పచ్చదనం, – పరిశుభ్రతకు సహకరించాలి. దేశానికి ప్రధాని ఎంతో గ్రామానికి సర్పంచ్ కూడా అంతే. కాబట్టి గ్రామాభివృద్ధి సర్పంచ్ నిజాయితీ, చిత్త శుద్ధిపై ఆధారపడి ఉంటుందని మర్చిపోకూడదు!

## నేడు మాక్ డ్రిల్‌ను ప్రయోగాత్మకంగా పకడ్బందీగా నిర్వహించాలి

– అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
– మాక్ డ్రిల్‌లో ఖమ్మం అర్బన్ మండలంలోని బొక్కల గడ్డ గ్రామ ప్రజల, ఖమ్మం ఆసుపత్రి గ్రౌండ్ ఫ్లోర్ రోగుల తరలింపు
– వరదలు, పరిశ్రమ ప్రమాదాల మాక్ డ్రిల్ నిర్వహణపై సమీక్షించిన అదనపు కలెక్టర్






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై నేడు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జిల్లా కేంద్రంలో ప్రయోగాత్మక రీతిలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.వరదలు, పరిశ్రమ ప్రమాదాల మాక్ డ్రిల్ నిర్వహణపై ఆదివారం అదనపు కలెక్టర్,సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ విపత్తులు సంభవించిన సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం నివారించేందుకు చేపట్టాల్సిన తక్షణ చర్యలపై సన్నద్ధతను పెంచేందుకు వీలుగా జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆదేశాలనుసారం మాక్ ఎక్సర్సైజ్ నిర్వహిస్తున్నామని అన్నారు.ఖమ్మం జిల్లాలోని 2 ప్రదేశాలలో మాక్ డ్రిల్ నిర్వహించడం జరుగుతుందని,ఖమ్మం బొక్కలగడ్డ ప్రాంత ప్రజలను రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించడం, ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గ్రౌండ్ ఫ్లోర్ పేషెంట్లను టాప్ ఫ్లోర్ కు తరలించడం మాక్ ఎక్సర్సైజ్ గా చేపట్టనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.మాక్ ఎక్సర్ సైజ్ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో లైవ్ స్ట్రీమింగ్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మాక్ డ్రిల్ లో భాగంగా వరదల కారణంగా బొక్కల గడ్డ మునిగిపోతుందని ఉదయం 9 గంటలకు సమాచారం జిల్లా కంట్రోల్ రూమ్ కు అందుతుందని, ఆ సమాచారం రాగానే ఏ శాఖలను అలర్ట్ చేయాలి, క్షేత్రస్థాయిలో ఫీల్డ్ లెవెల్ సహాయం వెంటనే ఎలా అందించాలి, ప్రజలను ఎలా త్వరగా ఖాళీ చేయించాలి వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు.మాక్ ఎక్సర్ సైజ్ లో భాగంగా విపత్తులు సంభవించినప్పుడు అందుబాటులో ఉన్న వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయడం, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలింపు, పునరావాస కేంద్రాల ఏర్పాటు, లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల గుండా రాకపోకల నిషేధం, అంబులెన్స్, లైఫ్ బోట్లు, లైఫ్ జాకెట్లు, అందుబాటులో ఉండటం, రెస్క్యూ టీం, మెడికల్ టీం ఏర్పాటు చేయాలని అన్నారు.మైక్ సెట్ లతో వరదపై అనౌన్స్ మెంట్ చేయడం, డ్రోన్స్ ద్వారా పరిశీలన, సహాయక చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టేవిధంగా మాక్ డ్రిల్ ఉండాలని అన్నారు.విపత్తుల సమయంలో స్విమ్మర్స్ వినియోగం, వృద్దులను, దివ్యాంగులను వాలంటీర్ల సహాయంతో తరలిస్తున్నట్లు ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.మాక్ ఎక్సర్ సైజ్ లో భాగంగా 40 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, కొంత మంది ఎత్తైన బిల్డింగ్ లకు తరలింపు, మరికొంత మందిని పునరావాస కేంద్రం రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసి, అక్కడ ప్రజలకు ఆహారం, త్రాగునీరు, లాకర్స్, టాయిలెట్స్ వంటి ఏర్పాట్లు చేయాలని అన్నారు. పశువుల తరలింపు గల అవకాశాలు పరిశీలించాలని అన్నారు.విపత్తుల సందర్భంగా కమ్యూనికేషన్, సెల్ ఫోన్ సిగ్నల్ కట్ అవుతుందని, ప్రత్యామ్నాయ వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు మాక్ ఎక్సర్ సైజ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు.మాకు ఎక్సర్సైజ్ నిర్వహించడం వల్ల విపత్తులను ఎదుర్కొనే విషయంలో ఏ మేరకు సన్నద్ధత కలిగి ఉన్నామని విషయం వెల్లడి అవుతుందని, ఎక్కడైనా లోటు పాట్లు ఉంటే వాటిని సరి చేసుకునేందుకు అవకాశం కలుగుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత శాఖ అధికారులు అందరూ సమర్థవంతంగా పనిచేసి మాక్ ఎక్సర్సైజ్ ను పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, జిల్లా అగ్నిమాపక అధికారి అజయ్ కుమార్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. డి.రామారావు, జిల్లా నీటిపారుదల అధికారి వెంకట్రాం, పోలీసు, వైద్య, ఆరోగ్య, పశు సంవర్ధక శాఖ,విద్యుత్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్,డి.సి.ఎస్.ఓ,పి.డబ్ల్యు.డి., రవాణా, ఎస్డిఆర్ఎఫ్., రెవెన్యూ, డి.ఆర్.డి.ఓ., మునిసిపల్ శాఖలకు సంబంధించిన అధికారులు,మునిసిపల్ కమీషనర్,తహసీల్దార్లు,తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు



**మధిర ప్రజా జ్యోతి** మధిర పట్టణంలోని మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మరియు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పరిశీలించారు ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తుందని సన్నబియానికి 500 రూపాయలు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాలు జమ చేస్తుందని అన్నారు .. సన్నబియానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి ధన్యవాదాలు తెలియజేశారు... రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రాష్ట్ర ప్రభుత్వం రైతులు వద్ద నుంచి చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తుందని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, బానవత్ వెంకటరమణ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, ఆవుల కిరణ్, అల్లాడి గోపాలరావు మొదలగు వారు పాల్గొన్నారు.

## రాజకీయ సైద్ధాంతిక శిక్షణ అవసరం

– జనసేవా దళ్ శిక్షణను ప్రారంభిన ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** స్థానిక యువతలో శారీరక ధృడత్వంతో పాటు మానసిక పరివర్తన, సమాజం పట్ల అవగాహన అవసరమని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్,ముఖ్య అతిథిగా హాజరైన ఇన్ స్పెక్టర్ పంజాల రమేష్ జనసేవాదళ్ రాష్ట్ర కన్వీనర్, బాగం హేమంతరావు సిపిఐ జాతీయ సమితి సభ్యులు, ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర ఇన్చార్జి తెలిపారు. సమకాలిన పరిస్థితులకు అనుగుణంగా రాజకీయ సైద్ధాంతిక శిక్షణ పొందాలని ఆయన సూచించారు.ఖమ్మం ఖమ్మం రూరల్ ఏదులాపూరం మున్సిపల్ పరిధిలో జనసేవా దళ్ శిక్షణా శిబిరం ఆదివారం ప్రారంభమైంది. శిక్షణను బాగం హేమంతరావు ప్రారంభించారు. ముందుగా ఏఐవైఎఫ్ జెండాను ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ననాబాల రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దండి సురేష్, బాగం హేమంతరావు మాట్లాడుతూ జనాభాలో సగానికి పైగా కలిగిన యువత పాలక వర్గాల తీరుతో నైరాశ్యానికి గురవుతుందన్నారు.ఉపాధి, ఉద్యోగాల కల్పనలో పాలకులు విఫలం కావడంతో యువశక్తి నిర్వీర్యమవుతుందన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో యువత చైతన్యవంతమైన ఆలోచనలతో రాజకీయాల్లోకి రావాలని వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులకు మద్దతుగా నిలవాల్సి ఉందన్నారు.నిరుద్యోగం పెరిగిన –నేపథ్యంలో పాలకులు కర్మ సిద్ధాంతాన్ని బోధిస్తూ పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు. సుదీర్ఘ కాలం పోరాటాలతో అనేక హక్కులను,సంక్షేమ పథకాలను సాధించిన భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవ ముగింపు ఉత్సవాలను జనవరి 18న ఖమ్మంలో జరుపుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఐదువేల మంది యువకులకు జన సేవాదళ్ శిక్షణ ఇస్తుమన్నారు. శారీరకంగా ధృడత్వం కలిగి ఉన్నప్పుడే మానసిక పరిపక్వత లభిస్తుందని శారీరక ధృడత్వం కలిగి సమాజ ఉన్నతికి కృషి చేయాలని ఆయన యువతను కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రను నేటి తరానికి తెలియజేస్తూ సమస్యలపై జరిగే పోరాటాలకు సంబంధించి కార్యోన్ముఖులను చేయడమే లక్ష్యంగా శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నామని బాగం హేమంతరావు, దండి సురేష్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు గణపారపు ఉపేందర్, మామిడాల కిరణ్ ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట రెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, సిపిఐ ఖమ్మం జిల్లా సమితి సభ్యులు వెంపటి సురేందర్, సిపిఐ రూరల్ మండల కన్వీనర్ దండి రంగరావు, సిపిఐ ఖమ్మం రూరల్ మండలం నాయకులు వెన్నం భాస్కర్ మిడకంటి పెద్ద వెంకట్ రెడ్డి, రైతు సంఘం నాయకులు మామిడి శంకర్ రెడ్డి, 31వ డివిజన్ కార్యదర్శి దొంతగని వెంకన్న, మండల నాయకులు గణపరపు వీరన్న, రైతు సంఘం సీనియర్ నాయకులు మామిండ్ల నిరంజన్ రెడ్డి,మండల నాయకులు పొన్నెకంటి రామకృష్ణ సిపిఐ సీనియర్ ఏఐవైఎఫ్ నాయకులు దొంతగాని ఉపేందర్, మండల ఏఐవైఎఫ్ సహాయ కార్యదర్శి, రెడ్డబోయిన వెంకటేష్,దండి రమేష్ ఏఐవైఎఫ్ మండల నాయకులు, మెల్లెచెరువు రవి,ఎఐటియుసి జిల్లా నాయకులు మెల్లెచెరువు గురవయ్య,మేళ్ళచెరువు సాయి ఏఐవైఎఫ్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగించే ప్రయత్నం చేస్తోందని అన్నపురెడ్డిపల్లిలో కాంగ్రెస్ నిరసన







**అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 21, ప్రజాజ్యోతి:** కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నం చేస్తోందని ఆరోపిస్తూ అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ పిలుపుమేరకు, రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో, అశ్వరావుపేట శాసనసభ సభ్యులు జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు మండల కేంద్రం అన్నపురెడ్డిపల్లి గ్రామంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నిరసన తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ ప్రజాస్వామ్య విరుద్ధ విధానాలతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ పేరును ఉపాధి హామీ పథకం నుంచి తొలగించాలనే ప్రయత్నం చేయడం సరికాదని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం గాంధీ ఆశయాల ప్రతీక అని, ఆ పథకం ద్వారా కోట్లాది గ్రామీణ పేదలకు ఉపాధి లభిస్తోందని తెలిపారు. గాంధీ పేరును తొలగించవద్దని, పథకానికి కేటాయించే నిధులను తగ్గించవద్దని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలు కొనసాగితే ప్రజలు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వేముల రమణ, పర్సా వెంకట్, అన్నపురెడ్డిపల్లి మండల యువజన నాయకుడు వేముల నరేష్, దుబ్బాకుల రాము, అన్నపురెడ్డిపల్లి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు చల్ల వెంకట్రావు, మాయార క్రిష్ణయ్య, ఎల్లయ్య, కటం రాజు, లక్ష్మారెడ్డి, మర్రిగూడెం సర్పంచ్ కట్ట శివ నరసింహారావు, చిత్తం నరసింహ, శివాలయం చైర్మన్ మల్లెల నరసింహారావు, వైస్ చైర్మన్ పూర్ణచంద్రరావు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ముఖ్య నాయకులు మరియు అన్నపురెడ్డిపల్లి మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీది గాడ్సే వారసత్వం


– గాంధీ పేరు అంటే అంత అయిష్టమా
– దేశం నుండి బీజేపిని బహిష్కరించాలి
– డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక బీజేపీది గాంధీని చంపిన గాడ్సే వారసత్వమని నేడు బిజెపి ప్రభుత్వం విధానాలతో తేటతెల్లం అవుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నిరసనగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు టిపిసిసి ఆదేశానుసారం ఖమ్మం నగరంలో గాంధీ చౌక్ నందు గాంధీ విగ్రహం దగ్గర నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మరియు శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ , నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు మాట్లాడుతూ ఈ దేశంలో బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం 11 ఏళ్ల పరిపాలల్లో ఎన్నో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ. పేదరికాన్ని నిర్మూలించాల్సిన ప్రభుత్వమే, పేదరికాన్ని పెంచి పోషిస్తుంది. ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ దేశంలో ప్రతి ఒక్కరికి,ప్రతి పేదవాడికి ఉపాధి కల్పించి తద్వారా వారి జీవన శైలిని మార్చే విధంగా ఆకలి మరణాలు ఉండకూడదని ఓ బృహత్కర కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు ఉపాధిని కల్పించే ఒక చట్టాన్ని తీసుకొచ్చి ఆ పథకం పేరు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గా రూపొందించి ప్రజలకు అందిస్తే ఈనాడు ఆ చట్టాన్ని రద్దు చేసి రాక్షస ఆనందాన్ని పొందుతున్న ఈ బీజేపీ ప్రభుత్వం పనితీరును ఖచ్చితంగా ఎండగడతాం ప్రజల పక్షాన ప్రజా సంక్షేమ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని ఇలాంటి ద్వంద వైఖరిని మానుకోకపోతే తగిన గుణపాఠం చెప్తావని ఈ సందర్భంగా గాంధీ విగ్రహం దగ్గర బిజెపి కేంద్ర ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వద్దేబోయిన నరసింహారావు,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు లు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు మార్పు పై మోదీపై మండిపడ్డారు,ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య,జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వరరావు,మలీదు వెంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, గజ్జల లక్ష్మీ వెంకన్న,పల్లెబోయిన భారతి చంద్రం,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తల్లాడ రమేష్,జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,నగర ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్,షేక్ రజి భాయ్, నున్నా మాధవరావు, బెడద సత్యనారాయణ, కిలారి అనిల్ కుమార్, నాళం సతీష్,షేక్ రషీద్,ఏలూరి రవికుమార్, వసీం, మహమూద్, బెజ్జం గంగాధర్, విప్లవ కుమార్,రాకేష్ , ఫజల్,వెంకట్రావు, ఫరీద్ ఖాద్రి, సందీప్, షఫీ,కే నారాయణ, బొమ్మ ఉదయ్,పండు,భూక్యా సురేష్ నాయక్,జాని,ఊరుకొండ చంద్రిక,మంగ,అన్నపూర్ణ, సుకన్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**పాల్వంచ (టౌన్), డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):** పాల్వంచ మండలం పాండురంగాపురం గ్రామంలో నల్ల సురేష్‌రెడ్డి ఆదేశాల మేరకు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సోమ వెంకటరెడ్డి, సురసాని కిరణ్‌రెడ్డి సమక్షంలో పార్టీలకు అతీతంగా, మతాలు%–%కులాలకు అతీతంగా ఐక్యతా వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 150 బైక్‌లతో భారీ ర్యాలీ చేపట్టగా, అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. జన్మదిన వేడుకల్లో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పూసల విశ్వనాథం, సిపిఐ సెక్రటరీ గుండాల నాగరాజు, అజ్మీర జగదీష్, తేజవతి కిషోర్ పాల్గొన్నారు. అలాగే ఉపసర్పంచులు మార్గం అంకయ్య, ఇట్టబోయిన రాజశేఖర్, భువన సుందర్‌రెడ్డి, దయాకర్, వెంకట్రామయ్య, గార్ల శ్రీను, జక్కుల సురేష్, జక్కుల శ్రీశైలం, గుండాల వెంకటనారాయణ, ఎర్రగడ్డ ప్రభాకర్, కూరాకుల వెంకన్న, ఇట్టబోయిన రాము, రవీందర్ తదితరులు హాజరయ్యారు. అదేవిధంగా పాల్వంచ నుంచి శివారెడ్డి, అరుణ్‌రెడ్డి, కొత్త వెంకటరెడ్డి, సామ సంపత్‌రెడ్డి, టేకుల సంతోష్‌రెడ్డి, పాతూరి రామ్మోహన్‌రెడ్డి, పాతూరు రవీందర్‌రెడ్డి తదితరులు కూడా పాల్గొని వేడుకలకు మరింత ఉత్సాహాన్ని అందించారు. కార్యక్రమం ప్రజల ఐక్యతను చాటేలా విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు.

## తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వర రావు (చిన్నబ్బాయి)ని సన్మానించిన కొలిపాక రామచంద్రరావు



**తల్లాడ, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ కొత్తగూడెం రోడ్ లో గల రెండవ దశ తెలంగాణ ఉద్యమ కారుడు (టీఆర్ఎస్ పార్టీ) బి ఆర్ యస్ పార్టీ వ్యవస్థాపక క్రియాశీలక సభ్యుడు కొలిపాక రామచంద్రరావు గృహం లో తల్లాడ నూతనంగా ఎన్నిక ఐన సర్పంచ్ పెరిక. నాగేశ్వర రావు (చిన్నబ్బాయి) ని, ఉపసర్పంచ్ కర్నాటి. లక్ష్మారెడ్డి ని,3 వ వార్డు మెంబర్ సరికొండ. శ్రీనివాసరాజు ని కొలిపాక కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. వీరితో పాటు ముఖ్య అతిథులు గా హాజరైన బి ఆర్ యస్ మండల అధ్యక్షుడు రెడ్డెం. వీర మోహన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకట లాల్, టిడిపి మండల నాయకులు ధూపాటి భద్రరాజు ని కూడా ఘనంగా కొలిపాక కుటుంబ సభ్యులు రామచంద్ర రావు, వెంకట కృష్ణారావు, సుబ్బారావు, వీరిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ పెరిక.నాగేశ్వర రావు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో తల్లాడ సర్పంచిగా గెలిపించిన మీ అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, కో మ్మినేని సత్యనారాయణ, సరికొండ.కస్తూరి రాజు, కటికి.నరసింహా రావు,నాగేశ్వర రావు, శ్రీనివాస రెడ్డి, కాలేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ & బిఎల్ఎస్ అవగాహన ప్రతి ఒక్కరికి ఉండాలి: స్వాతి లక్రా ఐపీఎస్

శేరిలింగంపల్లి, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి): తెలంగాణ ఆనంపల్లి లో టీజీ ఎస్ పీఎఫ్ స్వాతి లక్రా ఐపీఎస్ డైరెక్టర్ జనరల్ టీ జీఎస్ పిఎఫ్ వారి ఆధ్వర్యంలో వారి పిలుపు మేరకు సిపిఆర్, బి ఎల్ ఎస్ పై ప్రతి ఒక్క సిబ్బంది కి వాటిపై అవగాహన అవసరం అని ఆమె తెలియజేశారు. తెలంగాణ







రాష్ట్రంలో పనిచేయుచున్న ప్రతి పీజీ ఎస్ పి ఎల్ సిబ్బందికి సిపిఆర్, బి ఎల్ ఎస్ అవగాహన శిబిరాలను ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. వారి ఆదేశాల ప్రకారం తెలంగాణ అసెంబ్లీ యందు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ అమీర్ పేట్ వారితో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సదస్సును ఉద్దేశించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని రక్షించాలంటే సిపిఆర్, బి ఎల్ ఎస్ ప్రతి ఒక్కరికి అవగాహన ముఖ్యం అని అంతేగాక ప్రాణాపాయ అత్యవసర పరిస్థితులలో ఉపయోగపడుతుందని సి. జంగయ్య కమాండెంట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ తిరుపతి, ఇన్స్పెక్టర్ సత్తయ్య, మౌలాలి, ఎస్సై లు, ఐఏఎస్ లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంసారంలోని కీచులాటలు క్రూరత్వం కాదు

## భర్త డబ్బుకు భర్త లెక్కలడగడం తప్పుకాదు
## భారత అత్యున్నత న్యాస్థానం కీలక నిర్ణయం

భార్యకు డబ్బులిచ్చి, ఆపై ఆ డబ్బుకు లెక్కలు అడగడం క్రూరత్వం కిందకు రాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఓ ఎన్నారై సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, అతడి కుటుంబ సభ్యులపై భార్య పెట్టిన గృహ హింస కేసును కొట్టివేస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. సంసారంలో జరిగే సాధారణ గొడవలను, కీచులాటలను



ఐపీసీ సెక్షన్ 498A కింద నేరంగా పరిగణించలేమని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం తేల్చి చెప్పింది. అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పనిచేస్తున్న దంపతులకు 2016లో వివాహమైంది. వీరికి ఒక బాబు కూడా ఉన్నాడు. 2019లో ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో భార్య తన కొడుకుతో కలిసి హైదరాబాద్‌లోని పుట్టింటికి తిరిగి వచ్చారు. దాంపత్య హక్కుల పునరుద్ధరణ కోసం భర్త 2022లో నోటీసులు పంపగా, ఆ వెంటనే భార్య హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ పోలీసు స్టేషన్‌లో భర్త, అతడి కుటుంబంపై గృహ హింస, వరకట్న వేధింపుల కింద ఫిర్యాదు చేశారు. కుటుంబ ఖర్చుల కోసం డబ్బిచ్చిన ప్రతీసారీ భర్త లెక్కలు అడుగుతు న్నారని, తనను, బిడ్డను ఆర్థికంగా పట్టించుకోకుండా ఇండియాలోని తన తల్లిదండ్రులకు మాత్రం లక్షల్లో డబ్బు పంపుతున్నారని ఆమె తన ఫిర్యాదులో ఆరోపించారు. గర్భవతిగా ఉన్నప్పుడు సరిగా చూసుకోలేదని, ప్రసవం తర్వాత బరువు తగ్గాలని వేధించారని కూడా ఆమె పేర్కొన్నారు. ఈ ఆరోపణ లను పరిశీలించిన ధర్మాసనం ఇవి సంసారంలో జరిగే సాధారణ వివాదాలు మాత్రమేనని అభిప్రాయపడింది. భర్త తన తల్లిదండ్రులకు డబ్బు పంపడాన్ని తప్పుబట్టలేమని, ఖర్చులకు లెక్కలడగడాన్ని క్రూరత్వంగా పరిగణించలేమని స్పష్టం చేసింది. బరువు తగ్గమని చెప్పడం వంటివి వ్యక్తిగత గుణాన్ని సూచిస్తాయి తప్ప, సెక్షన్ 498A కింద నేరం కాదని పేర్కొంది. ఈ కేసులో తొలుత తెలంగాణ హైకోర్టు భర్త పిటిషన్‌ను తిరస్కరించడంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. భార్య చేసిన ఆరోపణలు నిరాధారంగా ఉన్నాయని పేర్కొంటూ సర్వోన్నత న్యాయస్థానం ఎఫ్ఐఆర్‌ను రద్దు చేసింది.

# ఈనెల 26నుండి పెరగనున్న రైల్వే ఛార్జీలు

మొదటిపేజీ తరువాయి..

చేస్తారు. అయితే, 215 కిలోమీటర్లలోపు ప్రయాణించే ఆర్డినరీ క్లాస్ ప్రయాణికుల టికెట్ ఛార్జీలలో ఎటువంటి మార్పు ఉండదు. నాన్-ఏసీ మరియు ఏసీ క్లాసుల్లో, కిలోమీటర్‌కు రెండు పైసల చొప్పున టికెట్ ధర పెరుగుతుంది. నాన్-ఏసీ రైళ్లలో 500 కిలోమీటర్లు దాటిన ప్రయాణాలకు అదనంగా 10 రూపాయల భారం పడనుంది. రైల్వే ఛార్జీల పెంపుపై శాఖ కీలక ప్రకటన చేసింది. ఛార్జీల పెంపు 215 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ప్రయాణాలకు మాత్రమే వర్తిస్తుంది. సాధారణ కేటగిరీలో ఇప్పుడు ప్రతి కిలోమీటరుకు 1 పైసా అదనంగా చెల్లించాలి. అయితే, మెయిల్, ఎక్స్‌ప్రెస్, ఏసీ కేటగిరీలలో ఈ పెంపు కిలోమీటరుకు 2 పైసలు ఉంటుంది. ఉదాహరణకు 1000 కిలోమీటర్ల ప్రయాణం విషయానికి వస్తే.. ఆ మార్గంలో నాన్-ఏసీ రైలులో ప్రయాణించే ప్రయాణికులు సుమారు 10 రూపాయలు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. సంపూర్ణ క్రాంతి ఎక్స్‌ప్రెస్, వందే భారత్ ఎక్స్‌ప్రెస్, రాజధాని ఎక్స్ ప్రెస్ వంటి ప్రీమియం రైళ్లలో ప్రయాణించడానికి సుమారు 20 రూపాయలు ఎక్కువగా చెల్లించాలి. మొత్తంగా చూస్తే, ప్రయాణికుల జేబులపై పెద్దగా భారం మోపలేదు. కానీ గతంలో కంటే టికెట్ కోసం కొంచె ఎక్కువ మొత్తం చెల్లించాల్సి వస్తుంది. కానీ స్వల్ప పెరుగుదల కూడా సామాన్యులపై కొంచెం ప్రభావం చూపుతుంది. రైల్వే ఛార్జీల పెంపుతో పాటు ప్రయాణికులకు ఉపశమనం కూడా ఇచ్చింది. కొత్త నిబంధనల ప్రకారం, సాధారణ కేటగిరీలో 215 కిలోమీటర్ల వరకు ప్రయాణించే వారికి ఎటువంటి అదనపు ఛార్జీలు వసూలు చేయరని స్పష్టం చేసింది. ఇది రోజువారీ రైలు ప్రయాణికులకు, చిన్న దూర ప్రయాణికులపై ప్రభావం చూపదు. ఆఫీసు, చదువు కోసం లేదా చిన్న పట్టణాల మధ్య రాకపోకలు చేసేవారిపై టికెట్ ఛార్జీల పెంపు ప్రభావం ఉండదు. గడిచిన పదేళ్లలో రైల్వే తన నెట్‌వర్క్‌ను, మౌలిక సదుపా యాలను భారీగా విస్తరించింది. మెరుగైన సేవలు అందించడానికి సిబ్బంది సంఖ్యను పెంచాల్సిన దృష్టిలో ఉంచుకుని రైల్వే 12,000 కంటే ఎక్కువ ప్రత్యేక రైళ్లను నడిపినట్లు గుర్తు చేసింది. 2025లో రైల్వేశాఖ ఛార్జీలను పెంచడం ఇది రెండోసారి. అంతకుముందు జూన్ నెలలో ధరల పెంపు నిర్ణయం తీసుకోగా, జూలై 1, 2025 నుండి అమలులోకి వచ్చాయి. ఆ నిర్ణయం జరిగిన 5 నెలల వ్యవధిలోనే రైల్వే మరోసారి ప్రయాణ ఛార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ



అవసరం ఏర్పడింది. సిబ్బంది సంఖ్య పెరగడం వల్ల ఖర్చులు 1,15,000 కోట్ల రూపాయల మేర పెరిగాయి. పెన్షన్ల కోసం చేసే ఖర్చు కూడా 60 వేల కోట్లకు చేరింది. మొత్తంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో రైల్వే నిర్వహణ వ్యయం 2,63,000 కోట్లకు చేరుకుంది. ఇటీవల దీపావళి, ఇతర పండుగల సందర్భంగా ప్రయాణికుల రద్దీని ఛార్జీల పెంపు ద్వారా ఈ ఏడాది రైల్వేకు అదనంగా 600 కోట్ల ఆదాయం సమకూరనుంది. కొత్త నిబంధనల ప్రకారం, 500 కిలోమీటర్ల లోపు ప్రయాణించే నాన్-ఏసీ కోచ్ ప్రయాణికులు ఇప్పుడు అదనంగా 10 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది.

# జనవరి 2 నుంచి అసెంబ్లీ సమావేశాలు

మొదటిపేజీ తరువాయి..

జనవరి 2 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో గత సమావేశాల నుంచి ఈ సమావేశాల మధ్య కన్నుమూసిన మాజీ మంత్రులు, శాసన సభ్యులకు నివాళులు అర్పించనున్నారు. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై శాసనసభ బీఏసీ సమావేశంలో స్పీకర్ తో పాటు శాసనసభ వ్యవహాల మంత్రి నిర్ణయం తీసుకున్నారు. ఈ శీతాకాల సమావేశాల్లో అలాగే జిల్లా



పరిషత్ ఎన్నికలకు ఎప్పుడు వెళ్లాలన్న అంశంతోపాటు, బీసీ రిజర్వేషన్ల అంశంపై మరోసారి చర్చించనున్నట్లు సమాచారం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఎలా అమలు చేయాలన్న దానిపై అసెంబ్లీలో మరోసారి చర్చించి.. అన్ని పార్టీల అభిప్రాయాలను తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. 42 శాతం రిజర్వేషన్ల అంశం ఇప్పటికే న్యాయస్థానం పరిధిలో ఉన్నందున, తీర్పు వచ్చేవరకు వేచి ఉండట మా..? లేక రాజకీయ పార్టీల నిర్ణయం తీసుకుని జెడ్పీ ఎన్నికల్లో ముందుకు వెళ్లడమా అనే విషయంపై చర్చించనున్నారని సమాచారం.

# ఎనిమిది లక్షల కోట్లు అప్పు చేశాడు



మొదటిపేజీ తరువాయి..

అంటే నేను నీటి తొట్టితో సమాధానం చెబుతాను" అంటూ రేవంత్ రెడ్డి తనదైన శైలిలో హెచ్చరించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, సాగునీటి రంగంలో జరిగిన అన్యాయాలపై ముఖ్యమంత్రి తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్‌ను ఒక "ఆర్థిక ఉగ్రవాది"గా అభివర్ణిస్తూ, 8 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని సంతకం చేసి రాష్ట్రానికి కేసీఆర్ మరణశాసనం రాశారని మండిపడ్డారు. 811 టీఎంసీలలో 512 టీఎంసీలను ఏపీకి కట్టబెట్టి, జలదోపిడీకి సహకరించారని ఆరోపించారు. కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసం లిఫ్టులు కట్టారని, పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు డీపీఆర్‌ను కూడా సరిగా సమర్పించలేదని పేర్కొన్నారు.బీఆ ర్ఎస్ పార్టీలోని అంతర్గత విభేదాలపై కూడా రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

కేసీఆర్ కుటుంబంలో అధికారం కోసం పోరాటం జరుగుతోందని, కొడుకు కేటీఆర్, అల్లుడు హరీష్ రావు మధ్య గొడవల వల్లే కేసీఆర్ ఇప్పుడు బయటకు వచ్చారని ఎద్దేవా చేశారు. సీఎం పదవి కోసం కేటీఆర్ ఇప్పటికే కొత్త బట్టలు కుట్టించుకున్నారని, మరోవైపు హరీష్ రావు రూ. 5,300 కోట్ల పార్టీ ఆస్తులను హస్తగతం చేసుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ ఆరోగ్యంగా ఉండి అసెంబ్లీకి రావాలని తాను కోరుకుంటుంటే, ఆయన వారసులే ఆయన రాజకీయ ఉనికిని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులపై చర్చించడానికి జనవరి 2 నుంచి అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేస్తామని సీఎం ప్రకటించారు. కేసీఆర్ అబద్ధాలు చెప్పడం మానేసి, ధైర్యముంటే అసెంబ్లీకి వచ్చి ముఖాముఖి చర్చల్లో పాల్గొనాలని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కాళేశ్వరం అవినీతి, ఇతర పాలనాపరమైన విచారణలపై కూడా తాము చిత్తశుద్ధితో ఉన్నామని, దీనిపై కేంద్రం నుంచి రావాల్సిన అనుమతుల గురించి ప్రశ్నిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.కేసీఆర్ కుటుంబంలో వారసత్వ పోరు తారాస్థాయికి చేరిందని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేసీఆర్ రాజకీయాల నుండి తప్పుకున్నాక లేదా ఆయన లేని పక్షంలో తన దారి తాను చూసుకుంటానని హరీష్ రావు ఇప్పటికే చెప్పకనే చెప్పారని రేవంత్ పేర్కొన్నారు. పార్టీలో కేటీఆర్ నాయకత్వం విఫలమైందని, ఆయన ఒక 'ఐరన్ లెగ్' అని తేలిపోయిందని ఎద్దేవా చేశారు. ఈ క్రమంలో పార్టీ పగ్గాలను హరీష్ రావుకు అప్పగించాలనే డిమాండ్ బీఆర్ఎస్ శ్రేణుల్లో బలంగా వినిపిస్తోంద న్నారు. కేటీఆర్ తన తండ్రి కుర్చీని కోరుకుంటుంటే, హరీష్ రావు మాత్రం ఆయన రాజకీయ పతనాన్ని లేదా అంతాన్ని కోరుకుంటున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# గాదె ఇన్నయ్య అరెస్టు

మొదటిపేజీ తరువాయి..

. నిషేధిత సంస్థల భావజాలాన్ని ప్రచారం చేయడం, చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడటం ద్వారా దేశ భద్రతకు ముప్పు కలిగిస్తున్నారనే ఆరోపణలపై ఎన్ఐఏ ఆయనతో పాటు ఇతరులపై ఉపా చట్టం కింద కేసులు నమోదు చేసింది. ఈ క్రమంలో జనగామ జిల్లాలో ఎన్ఐఏ గాదె ఇన్నయ్యను అదుపులోకి తీసుకుంది. మావోయిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు రామచంద్రారెడ్డి (వికల్ప్) అంత్యక్రియల సందర్భంగా జరిగిన ఒక సభ గాదె ఇన్నయ్య



అరెస్టుకు ప్రధాన కారణమైంది. సీపీఐ (మావోయిస్ట్) అనుబంధ సంస్థ అయిన 'అమరుల బంధు మిత్రుల సంఘం' ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో 'భారత్ బచావో' వ్యవస్థాపకుడిగా గాదె ఇన్నయ్య ప్రసంగించారు. తన ప్రసంగంలో భాగంగా భారత ప్రభుత్వ భద్రతా బలగాలు రామచంద్రారెడ్డిని బూటకపు ఎన్‌కౌంటర్‌లో చిత్రహింసలు పెట్టి హత్య చేశాయని ఇన్నయ్య ఆరోపించారు. సుమారు 150 నుండి 200 మంది ప్రజలు పాల్గొన్న ఆ అంత్యక్రియల సభలో గాదె ఇన్నయ్య చేసిన ప్రసంగానికి సంబంధించి తమ వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయని ఎన్ఐఏ స్పష్టం చేసింది. ముఖ్యంగా యూట్యూబ్‌లో అప్‌లోడ్ అయిన వీడియో సాక్ష్యాలను ఎన్ఐఏ సేకరించి నట్లు సమాచారం. ఈ ప్రసంగం ద్వారా గాదె ఇన్నయ్య ప్రజలను రెచ్చగొట్టి, దేశానికి వ్యతిరేకంగా సాయుధ తిరుగుబాటు లేదా విధ్వంసక కార్యకలా పాలకు పురికొల్పే ప్రయత్నం చేశారని దర్యాప్తు సంస్థ పేర్కొంది.

# చంపేస్తున్న చలిపులి..

ఉష్ణోగ్రతల్లో సరికొత్త రికార్డ్ నమోదు


తెలుగు రాష్ట్రాల్లో చలిపులి ప్రజలను గజగజ వణికిస్తోంది. ఉష్ణోగ్రతలు భారీ స్థాయిలో పడిపోవడంతో చలికి జనం వణికిపోతు న్నారు. రాత్రి, ఉదయం టెంపరేచర్ ఊహించని రీతిలో తగ్గిపోతుంది. దీంతో చలి దెబ్బకు ఈ సమయాల్లో జనం బయటకు రావాలంటే భయపడుతున్నారు. అవసరమైతే తప్ప చలి నుంచి తప్పించుకునేందుకు ఎవరూ బయటకు రావడం లేదు. దీంతో ఉదయం వేళల్లో రోడ్లు నిర్మానుష్యంగా కనిపి స్తున్నాయి. ఏపీలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోగా.. తెలంగా ణలోనూ అదే తరహా పరిస్థితి నెలకున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో చరిత్రలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు దిగజారాయి. దీంతో ప్రజలు చలికి వణికిపోతున్నారు.సంగారెడ్డి జిల్లాలోని కోహిర్‌లో రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రత 4.5 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. గత పదేళ్లల్లో



ఇదే అతిపెద్ద రికార్డుగా చెబుతున్నారు. ఇక కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్‌లో 4.8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఇక రాబోయే రెండు రోజుల పాటు కూడా అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ప్రజలు చలి ప్రభావానికి గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించింది. ఇక హైదరాబాద్‌లో చలితీవ్రత ఎక్కువగా ఉండటంతో నగరవాసులు వణికి పోతున్నారు. కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల స్థాయికి తగ్గిపోతున్నాయి. శనివారం శేరలిం గంపల్లిలో 7.8 డిగ్రీల సెల్సియస్ నమోదవ్వగా.. మల్కాజ్‌గిరిలో 8.3 డిగ్రీలుగా రికార్డ్ అయింది. ఇక రాజేంద్రనగర్‌లో 9.1 డిగ్రీల సెల్సియస్ నమోదైనట్ల వాతావరణశాఖ గణాంకాలు విడుదల చేసింది. నగరంలోని చాలా ప్రాంతాల్లో 10 డిగ్రీల కంటే తక్కువ కనిష్ట ఉష్ణోగ్రత నమోదవుతోంది. ఇక రాత్రి, ఉదయం వేళల్లోనే కాకుండా మధ్యాహ్నం వేళల్లో కూడా చలి వదిలిపెట్టడం లేదు. మధ్యాహ్నం సమయంలో కూడా చలితో నగరవాసులు జంకుతున్నారు. రాబోయే కొన్ని రోజుల్లో చలి మరింత పెరిగే అవకాశ ముందని ప్రజలను వాతావరణశాఖ అలర్ట్ చేసింది.

# బంగ్లా అక్రమార్కులకు కాంగ్రెస్ సాయం

దేశవ్యతిరేక కార్యకలాపాలతో పాటు అక్రమంగా బంగ్లా దేశీయులు భారత్‌లోకి స్థిరపడేందుకు సాయం చేస్తున్నారంటూ కాంగ్రెస్‌పై విరుచుకుప డ్డారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. కాంగ్రెస్ హయాంలో రైతుల కష్టాలను వినే నాథుడే లేకుండాపోయాడని ఆరోపించారు. తాము అధికా రంలోకి వచ్చిన తర్వాతే రైతు సమస్యలను పరిష్క రిస్తున్నట్లు చెప్పారు. అసోంలో రెండో రోజూ పర్యటించిన ప్రధాని మోదీ, డిబ్రూగడ్‌లో రూ. 10 వేల 601 కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన బ్రౌన్ ఫీల్డ్ యూరియా ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 'ది అస్సాం వ్యాలీ ఫెర్టిలైజర్ కంపెనీ లిమిటెడ్' 2030 నాటికి ఏటా 12.7లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఈ యూరియా ప్లాంట్‌ను నిర్మించనుంది. కాంగ్రెస్ పాలనలో సాంకేతికత పాతద్దైపోయి ఎరువుల ప్లాంట్‌లు మూతపడినప్పటికీ పట్టించుకోలేదని ప్రధాని దుయ్యబట్టారు. 2014లో దేశంలో యూరియా ఉత్పత్తి 225 లక్షల మెట్రిక్ టన్నులు ఉండగా పది, 11 ఏళ్లు కష్టపడిన తర్వాత అది 306 లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందని మోదీ వివరించారు. అసోం మాదిరిగానే దేశంలోని ఇతర రాష్ట్రాల్లోనూ ( కాంగ్రెస్ పాలనలో) అనేక యూరియా పరిశ్రమలు మూతపడ్డాయి. అప్పుడు రైతులు పడిన కష్టాలు గుర్తుకు తెచ్చుకోండి. యూరియా కోసం రైతులు బార్లు తీరేవారు. యూరియా దుకాణాల్లో పోలీసులను మోహరించే



వారు. రైతులపై లాఠీఛార్జ్ చేసేవారు. కాంగ్రెస్ చెడగొట్టిన ఈ వ్యవస్థలను సరిచే సేందుకు మా ప్రభుత్వం మొత్తం శక్తినంతా ఉపయోగి స్తోంది. ఎంతచేసినా సరే 11 ఏళ్ల తర్వాత కూడా ఇంకా మేము చేయాల్సింది చాలా ఉండిపోయింది. కాంగ్రెస్ పాలనలో యూరియా పరిశ్రమలు మూతపడ్డాయి. మా ప్రభుత్వం గోరఖ్‌పూర్, సింద్రీ, బరౌనీ, రామగుండం వంటి అనేక ప్లాంట్లను తిరిగి ప్రారంభించింది. ఈ చర్యల వల్ల యూరియా రంగంలో స్వయం స్వావలంబన సాధించే దిశగా బలమైన అడుగులు పడుతున్నాయని అన్నారు. 'ఏదైనా మంచి చేద్దాం అనుకుంటే కాంగ్రెస్ దానికి అడ్డుపడుతుంది' "కాంగ్రెస్ పార్టీ దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో మునిగిపోయింది. అసోంలోకి బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులు రావడం వారికి కావాలి. ప్రతిపక్ష పార్టీకి అసోం ప్రజల అస్తిత్వం, గౌరవంపై ఆందోళన లేదు. అధికారంలోకి రావడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది. అందుకోసమే ఓటర్ జాబితా సవరణను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది. నేను ఏదైనా మంచి చేద్దాం అనుకుంటే కాంగ్రెస్ దానికి అడ్డుపడుతుంది. అసోం ప్రజల ఆత్మగౌరవానికి, గుర్తింపును, భూమిని కాపాడేందుకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుంది. అసోంను శక్తిమంతమైన రాష్ట్రంగా చేయడమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యం. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అసోం యువత కలలు నిజం చేసేందుకు కృషి చేస్తోంది." అని నరేంద్ర మోదీ అన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967